ప్రభాతనవ
SINGIDI
తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
శనివారం 27 జూన్ 2026 సంపుటి: 1 సంచిక: 10 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

అయోధ్య విరాళాలు దుర్వినియోగంలో
## 8 మంది అరెస్ట్

**న్యూఢిల్లీ, జూన్26 (సింగిడి):** యోధ్యలోని రామమందిరానికి వచ్చిన విరాళాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యుడు క ష్ణ మోహన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గురువారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఎఫ్ఐఆర్‌లో పేర్లున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు.



2



ఆన్‌లైన్‌లోనూ
## 'సర్'
కీలక ప్రకటన

2

## హైదరాబాద్‌లో తొలి 'డేటా సెంటర్ సిటీ'



దేశంలోనే సరికొత్త అధ్యాయానికి నాంది
- 1,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ నగరం
- వికారాబాద్ జిల్లా చేవెళ్ల త్వరలో ఏర్పాటు
- సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

2

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్‌ల బదిలీ



**హైదరాబాద్, జూన్ 26 (సింగిడి)** తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. చేనేత హస్తకళల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌కు బాధ్యతలు అప్పగించింది. అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించిన ప్రభుత్వం.. దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శిగా ఆమెకు అదనపు బాధ్యతలు ఇచ్చింది. జీఏడీ (పొలిటికల్) ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్‌ను నియమించింది. మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించంది.

2



నూతన సీఎస్‌గా
## సంజయ్ జాజు
ఉత్తర్వులు జారీ



## 235కు చేరిన భూకంప మృతుల సంఖ్య
ఇంకా దొరకని 40వేల మంది ఆచూకీ

భవన శిథిలాల కింద అనేక మంది!
వెనెజువెల వ్యాప్తంగా తీవ్ర విధ్వంసం
సహాయం కోసం ముందుకొచ్చిన దేశాలు

2

**కారకాస్, జూన్26 (సింగిడి):** దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాను భారీ భూకంపాలు వణికించాయి. సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు శక్తిమంతమైన భూప్రకంపనలతో దేశవ్యాప్తంగా తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఈ ప్రక తి విపత్తులో మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 235 మంది మృతి చెందినట్లు వెనెజువెలా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4,300 మంది గాయపడినట్లు తెలిపింది. అనేక మంది భవన శిథిలాల కింద చిక్కుకుపోవడంతో సహాయక బృందాలు వారిని వెలికి తీసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాయి.

## ఆపరేషన్ అమిస్టాడ్
వెనెజువెలాకు భారత్ ఆపన్నహస్తం
రెండు విమానాల్లో సహాయ సామగ్రి

2

డ్రగ్స్ రహిత తెలంగాణ
# మా లక్ష్యం
డ్రగ్స్‌పై పోరాటంలో
ఈగిల్ ఫోర్స్ కృషి అసామాన్యం

డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్త పడాలి
ఈగిల్ ఫోర్స్ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భట్టి



*విలువైన జీవితాన్ని డ్రగ్స్ బారిన పడి నాశనం చేసుకోవద్దని విద్యార్థులు, యువతకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ మహమ్మారి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, అందరం కలిసికట్టుగా పోరాడినప్పుడే డ్రగ్స్ లేని సమాజాన్ని సాధించగలమని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రత్యేకంగా పనిచేస్తున్న ఈగల్ ఫోర్స్‌కు ఆర్థికంగా ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం అన్ని విధాలా పూర్తి సహకారాన్ని అందిస్తుందని భరోసా ఇచ్చారు. తమ పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరుకునే తల్లిదండ్రుల ఆశ, రాష్ట్ర ప్రభుత్వ కల ఒక్కటేనని.. అది యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండటమేనని ఉద్ఘాటించారు.*

*– హైదరాబాద్,జూన్26 (సింగిడి)*

2



డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ
## భాగస్వాములే
ఈ మహమ్మారిని తరిమి కొట్టడంలో కలిసి రండి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

2

**హైదరాబాద్,జూన్26 (సింగిడి):** సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను పెంపొందించడం ఎంతో ....మిగతా 2లో



2

పల్నాడు జిల్లాలో
## ఘోర రోడ్డు ప్రమాదం
ఆగివున్న లారీని ఢీకొట్టిన తుపాను వాహనం
ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే దుర్మరణం

కొత్త హంగులతో
## భోగాపురం విమానాశ్రయం
జులై 5న ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం!





8 నుంచి విమానాల రాకపోకలు ప్రారంభం!!
ప్రారంభించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, నవ్యాంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. జూలై 5న భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది.

2

**భోగాపురం, జూన్26 (సింగిడి)**



## తిరుపతికి 2 బుల్లెట్ ట్రైన్స్!
హైదరాబాద్-చెన్నై మార్గం వయా తిరుపతి

ప్రత్యేక బుల్లెట్ రైలు లింక్ కారిడార్ ప్రతిపాదన
ప్రతిపాదనకు లభించిన ప్రాథమిక అంగీకారం
త్వరలోనే కార్యరూపం దాల్చనున్న ప్రాజెక్టు

**తిరుపతి, జూన్26 (సింగిడి):** దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుల మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీలక కేంద్రంగా మారనుంది. హైదరాబాద్–అమరావతి–చెన్నై హైస్పీడ్ కారిడార్‌ను రాజధాని అమరావతి మీదుగా నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్హెచ్ఎస్ ఆర్సీఎల్) సానుకూలంగా స్పందించింది.



## సమిష్టిగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దాం
భారత్-యూఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ, జూన్26 (సింగిడి):** భారత్, అమెరికా సంబంధాలలో కీలక పరిణామం జరిగింది. ఇరు దేశాల వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే ప్రయత్నంలో భాగంగా భారత్, అమెరికాలు ఒక రహస్య రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించాయి. ఈ మీటింగ్‌లో ఇరు దేశాల సీనియర్ ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక నాయకులు పాల్గొని ఏఐ, సెమీకండక్టర్ సరఫరా గొలుసులు, కీలక ఖనిజాల రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సమావేశంలో కలిసికట్టుగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దామని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఈ మీటింగ్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ అమెరికాలోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. '

2

## 'మావో'ల ఆయుధాలెక్కడ?



బలగాల అన్వేషణ..
దండకారణ్యంలో నక్సల్స్ డంప్‌లు
వేటలో భద్రతా బలగాలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (సింగిడి):** దండకారణ్యంలో బూట్ల చప్పుళ్లు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి... భద్రతా బలగాల సెర్చింగ్ ఆపరేషన్‌లు కొనసాగుతూనే ఉన్నాయి. మొన్నటి వరకు మావోయిస్టు పార్టీ అగ్రనేతల కోసం అడవులను జల్లెడ పట్టిన భద్రతా బలగాలు నేడు మావోయిస్టులు దాచిపెట్టిన ....మిగతా 2లో

## ప్రయాణికుల వ్యానును ఢీకొన్న లారీ
ఏడుగురు అక్కడికక్కడే మృతి.. ఝార్ఖండ్‌లో ఘటన

**రామ్‌గఢ్, జూన్26 (సింగిడి):** ఝార్ఖండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గుతో వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న ప్రయాణికుల వ్యాను ను ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడగా మెరుగైన చికిత్స కోసం రాంచీకి తరలించారు. ఈ ప్రమాదంతో ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది.



2

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
27 జూన్ 2026

# 'మావో'ల ఆయుధాలెక్కడ?

**మొదటి పేజీ తరువాయి**

డంప్‌ల కోసం అన్వేషన్ కొనసాగిస్తున్నారు. ఓ వైపున మావోయిస్టు పార్టీ ఆనవాళ్లు లేకుండా చేస్తున్న బలగాలు మరోవైపు ఆయుధాలను కూడా గుర్తించే పనిలో నిమగ్నం అయ్యాయి. ఇటీవలి కాలంలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. అలాగే మరికొంత మంది అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌లలో మృతి చెందారు. అయితే దండకారణ్యంలో మావోయిస్టు అగ్రనేతలు ఆయుధాలు, డబ్బులతో పాటు మందుగుండు సామగ్రి లాంటివి డంప్‌ల్లో దాచిపెట్టిన విశ్వసనీయ సమాచారంతో వాటిని గుర్తించేందుకు దండకారణంలో సెర్చింగ్ ఆపరేషన్‌లు కొనసాగిస్తున్నారు. అయితే భద్రతా బలగాల అన్వేషణలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. గత కొద్ది రోజుల క్రితం ఆయుధాలు తయారీ కేంద్రాన్ని గుర్తించగా తాజాగా చత్తీస్ గడ్ లోని నారాయణ పూర్ జిల్లాలోని కీకారణ్యాల్లో వేర్వేరు చోట్ల భూమిలో పాతిపెట్టిన మావోయిస్టు డంప్‌లను గుర్తించినట్లు తెలిసింది. జిల్లాలోని ఓర్చా పోలీస్ స్టేషన్ పరిధిలోని టెక్లా అటవీ ప్రాంతంలో నక్సల్స్ దాచిపెట్టిన ఆయుధాలు, సామాగ్రిని స్వాధీనం చేసుకోగా, ఛోటేడోంగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోయమేట అడవుల్లో రూ.24 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నాయి. ఓర్చా పోలీస్ స్టేషన్ పరిధిలోని టెక్లా అటవీ ప్రాంతంలో లభ్యమైన ఆయుధాల డంపులో రైఫిళ్లు, ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, మ్యాగ్జిన్లు, 303 రైఫిళ్లు, 303 రౌండ్ల తూటాలను బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఏదిఏమైనా మావోయిస్టు పార్టీని లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భద్రతా బలగాలు మావోలు దాచిన డంప్‌లను స్వాధీనం చేసుకుంటుండటంతో దండకారణ్యంలో అలికిడి మాత్రం తగ్గడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు.

# తిరుపతికి 2 బుల్లెట్ ట్రైన్స్!

అదే సమయంలో చెన్నై-బెంగళూరు కారిడార్‌లోని చిత్తూరును, హైదరాబాద్-చెన్నై మార్గంలోని తిరుపతితో అనుసంధానించే ప్రత్యేక బుల్లెట్ రైలు లింక కారిడార్ ప్రతిపాదనకు సైతం ప్రాథమిక అంగీకారం లభించింది. ఈ కీలక నిర్ణయంతో దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాలన్నీ ఒకే నెట్‌వర్క్‌తో అనుసంధానమయ్యే అద్భుత అవకాశం ఏర్పడింది. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ కారిడార్ మొత్తం 760.09 కిలోమీటర్ల మేర 3 రాష్ట్రాల మీదుగా విస్తరించనుంది. ఇందులో తెలంగాణలో 180.32 కిలోమీటర్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా 518.54 కిలోమీటర్ల మేర మార్గం ఉండనుంది. తమిళనాడులో 61.23 కిలోమీటర్ల మేర ఈ మార్గం సాగుతుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 18 స్టేషన్లను ప్రతిపాదించారు. తెలంగాణలో హైదరాబాద్, శంషాబాద్ సహా ఆరు స్టేషన్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి వంటి ప్రధాన నగరాలతో కలిపి తొమ్మిది స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు చిత్తూరు-తిరుపతి మధ్య సుమారు 65 కిలోమీటర్ల పొడవున ప్రత్యేక హైస్పీడ్ లింక కారిడార్ ఏర్పాటును ఎన్హెచ్ఎస్ఆర్ సీఎల క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. దీనికోసం తుది స్థల నిర్ధారణ సర్వే, వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీకి సంస్థ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నివేదిక సిద్ధమైన వెంటనే కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు పంపి తుది ఆమోదం తీసుకోనున్నారు. ఈ లింక కారిడార్ అందుబాటులోకి వస్తే, బెంగళూరు నుంచి చిత్తూరు, తిరుపతి మీదుగా అమరావతి వరకు నేరుగా బుల్లెట్ రైలులో ప్రయాణించే వెసులుబాటు కలుగుతుంది.మరోవైపు 306 కిలోమీటర్ల పొడవైన చెన్నై-బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌లో చిత్తూరు ప్రధాన స్టేషన్‌గా నిలవనుంది. ఇందులో తమిళనాడులో 133 కిలోమీటర్లు, కర్ణాటకలో 101 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 72 కిలోమీటర్ల మార్గం ఉండనుంది. మూడు రాష్ట్రాల్లో కలిపి మొత్తం ఏడు స్టేషన్లను ప్రతిపాదించారు. ఈ నెట్‌వర్క్ పూర్తయితే పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలకు ఊహించని రీతిలో భారీ ఊతం లభిస్తుంది. ముఖ్యంగా తిరుమల పుణ్యక్షేత్రానికి వచ్చే లక్షలాది భక్తులకు అత్యంత వేగవంతమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది

# తెలంగాణ నూతన సీఎస్‌గా సంజయ్ జాజు.. ఉత్తర్వులు జారీ

తెలంగాణ ప్రభుత్వం నూతన ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న రామకృష్ణారావు ఈనెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో సంజయ్ జాజును ప్రభుత్వం నియమించింది. కేంద్ర సర్వీసులో ఈశాన్య ప్రాంత అభివృద్ధి కార్యదర్శిగా పని చేస్తున్న సంజయ్ జాజును తెలంగాణ రాష్ట్రానికి పంపుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయం తీసుకొంది. కొత్త ప్రధాన కార్యదర్శి పోస్టుకు సంజయ్ జాజుతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్‌రంజన్ పేరును కూడా సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. చివరికి సంజయ్ జాజు వైపే ఆయన మొగ్గు చూపారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సంజయ్.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ సబ్‌కలెక్టర్‌గా, పశ్చిమగోదావరి కలెక్టర్‌గా, హైదరాబాద్ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా, కమిషనర్‌గా, పౌరసరఫరాల సంస్థ కమిషనర్‌గా పని చేశారు. 2014 నుంచి కేంద్ర సర్వీసులో ఉన్నారు. సంజయ్‌జాజు 2029 ఫిబ్రవరి వరకు సర్వీసులో ఉండనున్నారు.

# తెలంగాణలో 13 మంది ఐఏఎస్‌ల బదిలీ

సీఎం ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్ నియమితులయ్యారు. రాష్ట్ర అటవీ ప్రధాన సంరక్షణ అధికారిగా వినయ్ కుమార్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చింది.

**సీఎంవోలోనూ కీలక మార్పులు**

మరోవైపు సీఎంవోలోనూ కీలక మార్పులు జరిగాయి. ఈనెల 30న పదవీ విరమణ చేయనున్న సీఎస్ రామకృష్ణారావును సీఎం సలహాదారుగా ప్రభుత్వం నియమించింది. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డిని ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవోగా బదిలీ చేసింది. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్‌ను నియమించింది.

# సమిష్టిగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దాం

'చిప్స్, కీలక ఖనిజాలు, ఏఐ రంగాలలో పనిచేస్తున్న భారతీయ, అమెరికన్ కంపెనీల బృందాన్ని ఉద్దేశించి అమెరికాలో భారత రాయబారి వినరు క్వాత్రా, ఐటీ కార్యదర్శి ఎస్. క ష్ణన్, వాణిజ్య శాఖ డిప్యూటీ అండర్ సెక్రటరీ బిల్ గైడెరా ప్రసంగించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని యూఎస్‌లోని ఇండియన్ ఎంబసీ యూఎస్ఐఎస్‌పీఎఫ్, సిల్వరాడో పాలసీ యాక్సిలరేటర్ (పరిశోధనా సంస్థ)తో కలిసి నిర్వహించింది. ఈ మీటింగ్‌లో జరిగిన చర్చలలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నాగరాజ్ నాయుడు, యూఎస్ఐఎస్‌పీఎఫ్ అధ్యక్షుడు ముకేశ్ అఘి, ఇంధన శాఖ డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ క్రిస్టోఫర్ సల్దానా కూడా పాల్గొన్నారు. పెట్టుబడి వాతావరణాన్ని బలోపేతం చేయడం, ఏఐ రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించడంపై ఈ రౌండ్ టేబుల్ సమావేశం దృష్టి సారించింది'' అని అమెరికాలోని ఇండియన్ ఎంబసీ ఎక్స పోస్టులో పేర్కొంది. కొద్ది రోజుల క్రితం అమెరికాలోని భారత రాయబారి వినరు మోహన్ క్వాత్రా పెట్టుబడి విస్తరణ, సరఫరా గొలుసు, అభివ ద్ధి చెందుతున్న సాంకేతికతల గురించి చర్చించడానికి అగ్రశ్రేణి కార్పొరేట్, టెక్నాలజీ నాయకులతో పలు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. అమెరికాతో దిల్లీకి పెరుగుతున్న ఆర్థిక, సాంకేతిక భాగస్వామ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. భారత మార్కెట్లో తమ ఉనికిని మరింత విస్తరించుకోవడంపై చర్చించడానికి రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ ప్రెసిడెంట్, సీఈఓ క్రిస్ నికోలస్‌తో సమావేశమయ్యారు. ''దేశంలో వాల్‌మార్ట్ పెట్టుబడులు, దీర్ఘకాలిక వ ద్ధి ప్రణాళికలు, పటిష్టమైన సరఫరా గొలుసులను నిర్మించాలనే నిబద్ధతపై ఆ కంపెనీ ప్రెసిడెంట్, సీఈఓ క్రిస్ నికోలస్‌తో ఫలప్రదమైన చర్చలు జరిపా '' అని వినరు క్వాత్రా పేర్కొన్నారు. సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక హెర్మిని ఆహ్వానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశంలో జూన్ 27-29 వరకు పర్యటించనున్నారు. జూన్ 29న జరిగే సీషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొననున్నారు. అలాగే సెషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ప్రవాస భారతీయులతో కూడా సమావేశమవుతారు. అయితే మోదీ పర్యటన నేపథ్యంలో విక్టోరియా-మహే ప్రాంతమంతటా ప్రవాస భారతీయులు ఆయనకు స్వాగతం పలుకుతూ పోస్టర్లను ఏర్పాటు చేశారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ మా లక్ష్యం

శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, సినీనటులు రామ్ పోతినేని, మీనాక్షి చౌదరి పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తారు. ఈ ప్రభుత్వం కూడా వారిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నారు. తమ జీవితాలను రిస్క్‌లో పెట్టి డ్రగ్స్ ముఠాలను పట్టుకుంటున్నారు. డ్రగ్స్ కేసుల్లో దొరికితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని భట్టి హెచ్చరించారు. ఈగల్ ఫోర్స్ సంపూర్ణంగా పనిచేసేలా అన్ని వసతులు కల్పించాం. డ్రగ్స్ కట్టడికి ఎలాంటి కఠిన నిర్ణయమైనా తీసుకుంటాం. తెలంగాణలో పుట్టిపెరగడం ఓ భరోసాగా భావించే పరిస్థితులు కల్పిస్తున్నాం. సమాజంలో పరివర్తన రాకుంటే ఎన్ని చట్టాలు చేసినా ప్రయోజనం శూన్యం. సినీ నటులు ఇచ్చే సందేశం సమాజంలోకి బలంగా వెళ్తుందని భట్టి విక్రమార్క అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రాణాలకు తెగించి, నిరంతరం రిస్క్‌లో పనిచేస్తున్న పోలీస్ అధికారుల, సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగానే అలాంటి ఉద్యోగులకు ప్రత్యేక ఇన్సెంటివ్స్ అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని నమ్ముతూ, డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక అవేర్‌నెస్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా విద్యావ్యవస్థ బలోపేతం, రాష్ట్ర రక్షణ విషయాలలో ప్రభుత్వం ఎంతో కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ రవాణా లేదా వినియోగంలో ఎంతటి పెద్దవారు, ఎంతటి ప్రభావశీలురు ఉన్నా సరే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని భట్టి విక్రమార్క తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చలనచిత్ర రంగానికి చెందిన హీరోలు, హీరోయిన్లు, ఇతర కళాకారులు డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని శిల్పకళా వేదిక నుంచి ఆయన విజ్ఞప్తి చేశారు. సినీ పరిశ్రమలో ఉన్నవారు కూడా సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం తరఫున కఠినమైన చట్టాలు చేస్తున్నప్పటికీ, ప్రజల్లో మార్పు రానంతవరకు ఆశించిన ఫలితాలు రావని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. దేశంలో వరకట్న నిషేధ చట్టం ఉన్నప్పటికీ, అది ఆశించిన స్థాయిలో అమలు కాకపోవడానికి సామాజిక మార్పు లోపించడమే కారణమని ఉదాహరించారు. డ్రగ్స్ నిర్మూలన వంటి కఠినమైన చట్టాలు వంద శాతం విజయవంతం కావాలంటే, చట్టాలతో పాటు సమాజంలో, ప్రజల ఆలోచనా విధానంలో స్పష్టమైన పరివర్తన రావాలని ఆయన ఆకాంక్షించారు.

# హైదరాబాద్‌లో తొలి 'డేటా సెంటర్ సిటీ'

**హైదరాబాద్, జూన్26 (సింగిడి):** సాంకేతిక రంగంలో ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హైదరాబాద్ మహానగరం, ఇప్పుడు మరో సంచలన ప్రాజెక్టుకు వేదిక కాబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేందుకు భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా, కేవలం డేటా సెంటర్ల కోసమే ఒక పూర్తి 'డేటా సెంటర్ నగరాన్ని' అభివ ద్ధి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో ఈ ప్రాజెక్ట దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. హైదరాబాద్‌కు సుమారు 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో దాదాపు 1,500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఈ అత్యాధునిక డేటా సెంటర్ నగరాన్ని నిర్మించనున్నారు. డేటా సెంటర్లు అంటే కేవలం కంప్యూటర్లు ఉండే భవనాలు మాత్రమే కాదు. వాటిలో వేలాది హై-ఎండ్ సర్వర్లు ఉంటాయి. వాటిని నిరంతరం రన్ చేయడానికి, సురక్షితంగా ఉంచడానికి విస్త తమైన శీతలీకరణ వ్యవస్థలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, భారీ ట్రాన్స్‌ఫార్మర్లు, నెట్‌వర్క్ పరికరాలు, భవిష్యత్ విస్తరణకు భారీ స్థలం అవసరం. అందుకే ఈ ప్రాజెక్ట కోసం 1,500 ఎకరాల భూమిని కేటాయించారు. డేటా సెంటర్ సిటీలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలకు ప్రత్యేక మౌలిక వసతులు కల్పించనున్నారు. హైసెక్యూరిటీ జోన్లు, అత్యాధునిక ఫైబర్ కనెక్టివిటీ, విశ్వసనీయ విద్యుత్ సరఫరా, డిజిటల్ నెట్‌వర్క్ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రాజెక్టు రూపకల్పన జరుగుతోంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నీరు, విద్యుత్, రవాణా, డిజిటల్ కనెక్టివిటీపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు సమాచారం. భూమి గుర్తింపు ప్రక్రియ కూడా పూర్తయినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఈ ప్రాజెక్టుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.ఇది ఒక సాధారణ ఐటీ పార్క్ లేదా పారిశ్రామిక ప్రాంతం లాంటిది కాదు. డేటా సెంటర్ కంపెనీల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ప్లగ్-అండ్-ప్లే పద్ధతిలో మౌలిక సదుపాయాలను ఇక్కడ ముందే సిద్ధం చేస్తోంది ప్రభుత్వం. ఒకే ప్రాంగణంలో పవర్ సబ్‌స్టేషన్లు, హై-స్పీడ్ ఫైబర్ నెట్‌వర్క్‌లు, కూలింగ్ సిస్టమ్‌లు, బ్యాకప్ పవర్, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల వివిధ కంపెనీలు తమ వ్యాపారాల కోసం వేర్వేరు ప్రాంతాల్లో విద్యుత్, నీరు లేదా ఇంటర్నెట్ కనెక్షన్ల కోసం తిరగాల్సిన అవసరం ఉండదు. అతి తక్కువ సమయంలోనే తమ సర్వర్లను ఇక్కడ ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు ప్రారంభించవచ్చు.ఈ ప్రాజెక్ట అత్యంత ప్రాధాన్యత కలిగిన, ప్రత్యేకమైన అంశం నీటి పునర్వినియోగం. డేటా సెంటర్లు రోజుకు 24 గంటలు పని చేస్తాయి. కాబట్టి సర్వర్లు వేడెక్కకుండా చూడటానికి భారీగా నీరు అవసరమవుతుంది. తాగునీటిపై ఒత్తిడి పడకుండా ఉండేందుకు, ఇక్కడ మంచినీటికి బదులుగా శుద్ధి చేసిన మురుగునీటిని ఉపయోగించనున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ కి చెందిన 41 మురుగునీటి శుద్ధి కర్మాగారాల నుండి సుమారు 530 శుద్ధి చేసిన నీటిని రెండు వేర్వేరు పైప్‌లైన్‌ల ద్వారా ఈ డేటా సెంటర్ నగరానికి, పారిశ్రామిక ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు డేటా సెంటర్లను కేవలం వెబ్‌సైట్‌లు, సాధారణ క్లౌడ్ స్టోరేజ్ కోసం వాడేవారు. కానీ నేడు జెనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్ వాడకం విపరీతంగా పెరిగింది. గతంలో ఒకే సర్వర్ ర్యాక 5 నుండి 15 కిలోవాట్ల విద్యుత్‌ను వినియోగించుకోగా, ప్రస్తుత జీపీజఆధారిత ఏఐ సిస్టమ్‌లకు 30 నుండి 120 కిలోవాట్ల విద్యుత్ అవసరం అవుతోంది. ఈ భారీ విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడానికి ఈ ప్రాజెక్టలో కంపెనీలకు నిరంతరాయంగా 'ఓపెన్ యాక్సెస్ పవర్' అందించనున్నారు. హైదరాబాద్ ఇప్పటికే అమెజాన్, మైక్రోసాఫ్ట్, కంట్రోల్‌ఎస్, క్యాపిటాల్యాండ్, ఎన్టిటి గ్లోబల్, ఎన్టిటి డేటా వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్లకు నిలయంగా మారింది. ప్రస్తుతం ఇక్కడ 150 నుండి 200 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు పనిచేస్తుండగా, సుమారు 5 గిగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అంతేకాకుండా, తెలంగాణలో మరో 11 గిగావాట్లకు పైగా సామర్థ్యం గల ప్రతిపాదిత ప్రాజెక్టుల కోసం అవగాహన ఒప్పందాలు కుదిరాయి. విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని డేటా సెంటర్ సంస్థలకు ఓపెన్ యాక్సెస్ విధానంలో ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి నేరుగా విద్యుత్ కొనుగోలు చేసే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. చందనవెల్లి, భారత్ ఫ్యూచర్ సిటీ, ఫ్యాబ్ సిటీ ప్రాంతాలు కూడా డేటా సెంటర్ క్లస్టర్లుగా అభివ ద్ధి చెందుతున్నాయి.

# కొత్త హంగులతో భోగాపురం విమానాశ్రయం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని, రికార్డు సమయంలో పనులను పూర్తి చేయించారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తుది అధికారిక షెడ్యూల్ ఆమోదం కోసం రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రస్తుతం వేచి చూస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న విమానాశ్రయం ఐఎన్ఎస్ డేగా నేవీ రక్షణ పరిధిలో ఉండటం వల్ల అంతర్జాతీయ సర్వీసులకు, రాత్రి వేళల్లో విమానాల రాకపోకలకు అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా జీఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. అత్యాధునిక రన్‌వే, అంతర్జాతీయ కార్గో టెర్మినల్, ఏకకాలంలో పదుల సంఖ్యలో విమానాలు పార్క్ చేసే ఏప్రాన్ సౌకర్యాలతో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ రూపుదిద్దుకుంది. ఇది అందుబాటులోకి వస్తే ప్రపంచ దేశాల నుండి నేరుగా విశాఖకు విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి.భోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణికుల రాకపోకలకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ఆర్థిక వ ద్ధికి ఒక ప్రధాన చోదక శక్తిగా మారబోతోంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న ఫార్మా హబ్‌లు, ఐటీ కారిడార్లు, అక్వా రంగానికి ఈ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ కార్గో సేవలు విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి. ఇక్కడి ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు వీలవుతుంది. దీనివల్ల వందలాది గ్లోబల్ కంపెనీలు ఉత్తరాంధ్ర వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని, తద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సిక్స లేన్ బీచ్ కారిడార్ రోడ్డు పనులను కూడా వేగవంతం చేసింది. ఈ కనెక్టివిటీ వల్ల భోగాపురం పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. అలాగే రుషికొండ, భీమిలి, తొట్లకొండ తీరప్రాంతాలు గ్లోబల్ టూరిజం స్పాట్స్‌గా మారబోతున్నాయి. అంతర్జాతీయ పర్యాటకులు నేరుగా ఇక్కడికి చేరుకునే వీలుండటంతో హోటల్, హాస్పిటాలిటీ రంగాలు ఊపందుకోనున్నాయి.గతంలోనే ఈ ప్రాజెక్టుకు బీజం వేసిన చంద్రబాబు నాయుడు, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం పనులపై ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించారు. నిధుల కొరత లేకుండా చూస్తూ, నిర్మాణ సంస్థ జీఎంఆర్‌పై ఒత్తిడి తెచ్చి పనులను పరుగులు పెట్టించారు. పౌర విమానయాన శాఖ నుంచి అవసరమైన అన్ని రకాల అనుమతులు, ట్రయల్ రన్స్‌ను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేశారు. జూలై 5న ఈ మెగా ప్రాజెక్టను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించి, తమ ప్రభుత్వ డెవలప్‌మెంట్ విజన్‌ను దేశవ్యాప్తంగా చాటాలని కూటమి భావిస్తోంది. ఎయిర్‌పోర్ట్ రన్‌వే, టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ టవర్ పనులు వంద శాతం పూర్తవడంతో పీఎమ్ఓ నుంచి క్లియరెన్స్ రాగానే అధికారికంగా ప్రారంభోత్సవ తేదీని ప్రకటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన ఖరారైతే.. అదే రోజు ఉత్తరాంధ్రలో మరికొన్ని కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం అనేది నవ్యాంధ్రప్రదేశ్ జెట్ స్పీడ్‌తో అభివ ద్ధి పథంలో దూసుకుపోవడానికి ఒక మైలురాయి కాబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదని సామాన్య ప్రజల భావన.

# 235కు చేరిన భూకంప మృతుల సంఖ్య

అధికారుల సమాచారం ప్రకారం, ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40 వేల మంది ఆచూకీ తెలియడం లేదు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు విస్త తంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. రాజధాని కారకాస్‌తో పాటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో భూప్రకంపనలు సంభవించినప్పటికీ, తీర ప్రాంత నగరమైన లా గువేరాలో అత్యధిక నష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి అక్కడి పరిస్థితి దయనీయంగా మారింది. ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల వివరాల ప్రకారం, లా గువేరాలో 100కు పైగా భవనాలు పూర్తిగా కూలిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించడం, వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం అత్యంత క్లిష్టంగా మారిందని వారు తెలిపారు. భారీ కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు ప్రత్యేక యంత్రాలను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సుమారు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా నేలమట్టమైనట్లు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విపత్తు సమయంలో తమ దేశానికి అండగా నిలిచిన ప్రపంచ దేశాలకు డెల్సీ రోడ్రిగ్స్ క తజ్ఞతలు తెలిపారు. మానవతా దృక్పథంతో సహాయక చర్యల్లో భాగస్వాములవుతున్న అన్ని దేశాలకు వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ప్రపంచ దేశాలు చూపుతున్న సంఘీభావం తమకు ఎంతో ధైర్యాన్ని ఇస్తోందని ఆమె అన్నారు.భూకంపం అనంతరం సమాచార మార్పిడిని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. అత్యవసర సమాచారాన్ని ప్రజలకు త్వరగా చేరవేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు.

# అయోధ్య విరాళాలు దుర్వినియోగంలో 8 మంది అరెస్ట్

**న్యూఢిల్లీ,జూన్26 (సింగిడి):** యోధ్యలోని రామమందిరానికి వచ్చిన విరాళాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యుడు క ష్ణ మోహన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గురువారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఎఫ్ఐఆర్‌లో పేర్లున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి వివరాలను రాబట్టేందుకు విచారణ చేపడుతున్నారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. మరోవైపు, రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో సిట్ దర్యాప్తు అంత సంత ప్తిగా లేదని అయోధ్య ఆలయ పూజారులు అసహనం వ్యక్తం చేశారు.అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగంపై ఏర్పాటైన సిట్ రెండు రోజుల క్రితం తమ ప్రాథమిక నివేదికను ఉత్తర్‌ప్రదేశ్ సర్కారుకు సమర్పించింది. నిందితులపై కఠినమైన చర్యలకు సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో ఎనిమిది మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని అరెస్ట్ చేశారు. ఈ అరెస్టైన వ్యక్తుల్లో శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్‌రారు డ్రైవర్ కూడా ఉన్నాడు. ''అవినాశ్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాశ్ శ్రీవాస్తవ, రామశంకర్ యాదవ్‌లపై ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. వీరంతా ఆలయానికి వచ్చిన విరాళాలు, విలువైన వస్తువులను లెక్కించే ప్రక్రియలో పాలుపంచుకున్నారు. గురువారం రాత్రి ఈ ఎనిమిది మందిని అరెస్టు చేశాం. తదుపరి విచారణ కొనసాగుతోంది. నిందితులందర్నీ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచేందుకు

# ప్రయాణికుల వ్యానును ఢీకొన్న లారీ

మృతులంతా బ్యాండ్, తాషా బృందానికి చెందిన కళాకారులేనని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం గురువారం అర్ధరాత్రి సమయంలో రామ్‌గఢ్ జిల్లాలోని రజరప్ప పోలీస్‌స్టేషన్ పరిధిలో లారి-బర్లాంగ్ సమీపంలోని రామ్‌గఢ్-బొకారో జాతీయ రహదారి (ఎన్‌హెచ్-23)పై జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా దెబ్బతిన్న వ్యానులో చిక్కుకున్న వారిని బయటకు తీసి రామ్‌గఢ్ సదర్ ఆస్పత్రికి తరలించారు. అయితే వారిలో ఏడుగురు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో రాంచీలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బల్సగరా ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, మారంగ్‌మర్చా గ్రామానికి చెందిన బ్యాండ్-తాషా బృంద సభ్యులు ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వ్యానులో వెళ్లారు. కార్యక్రమం ముగిసిన తర్వాత మొత్తం అంతా ఒకే వాహనంలో తిరిగి బల్సగరా వైపు బయలుదేరారు. ఇదే సమయంలో రామ్‌గఢ్ వైపు నుంచి వేగంగా వస్తున్న బొగ్గు లారీ ఓవర్‌టేక చేసే ప్రయత్నంలో ఎదురుగా వచ్చిన వ్యానును ఢకొట్టింది. లారీ ఢీకొట్టిన వేగానికి వ్యాను పూర్తిగా ధ్వంసమైంది. వాహనం ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో అందులో ప్రయాణిస్తున్న వారంతా తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల్లో ఆరుగురు మారంగ్‌మర్చా గ్రామానికి, ఇద్దరు బల్సగరా ప్రాంతానికి చెందిన వారిగా భావిస్తున్నప్పటికీ అధికారికంగా ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది సహాయంతో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. రామ్‌గఢ్ సదర్ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, మొత్తం ఎనిమిది మందిని ఆస్పత్రికి తీసుకువచ్చారని, వారిలో ఏడుగురు అప్పటికే మృతి చెందారని చెప్పారు.

# డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**పల్నాడు, జూన్26 (సింగిడి):** పల్నాడు జిల్లాలో.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. నలుగురు మృతి చెందారు. జిల్లాలోని.. మాచర్ల నగరవనం దగ్గర ఆగివున్న లారీని తుఫాను వాహనం ఢకొట్టింది. దీంతో వాహనంలోని నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. మరికొందరు గాయాలపాలయ్యారు. వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలిసింది. బంధువులు మృతి చెందడంతో తుఫాను వాహనంలో పామూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదం కలిగించింది. విషయం తెలుసుకున్న స్థానికులు.. అయ్యో అంటున్నారు. చనిపోయిన వారి బంధువులను ఓదార్చేందుకు వెళ్తూ.. చనిపోవడం అనేది వారిని కలచివేసింది. తుఫాను వాహనం అతివేగంతో రావడం వల్ల ఈ ప్రమాదం జరిగివుంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఐతే.. మన ఏపీ, తెలంగాణలో రోడ్లపై తరచూ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కొన్ని చోట్ల స్ట్రీట్ లైట్లు ఉండట్లేదు. మరికొన్ని చోట్ల రోడ్లపై గతుకులు బాగా ఉంటున్నాయి. అతివేగం చాలా ప్రాణాలు తీస్తోంది. వాహనం వేగంగా వెళ్లేదైనా.. నెమ్మదిగా వెళ్లడం మేలు. ఇలాంటి ప్రమాదాల్లో చాలా ప్రాణాలు కోల్పోతుంటే.. వారి కుటుంబ సభ్యులు అనేక రకాలుగా కష్టాల్లో పడుతున్నారు.

# ఆపరేషన్ అమిస్టాడ్

**న్యూఢిల్లీ,జూన్26 (సింగిడి):** భూకంపాలతో అతలాకుతలమైన వెనుజువెలాకు భారత్ ఆపన్నహస్తం అందించింది. ఆపరేషన్ అమిస్టాడ్ పేరుతో ఆ దేశానికి భారీ సహాయక కార్యక్రమాన్ని చేపట్టింది. రెండు వాయుసేన విమానాల్లో సహాయక సామాగ్రి, వైద్యబృందాన్ని పంపింది. కు వెనుజువెలాకు సహాయం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ మిషన్‌కు 'ఆపరేషన్ అమిస్టాడ్' అని నామకరణం చేసినట్లు విదేశాంగ మంత్రి జైశంకర్ ఎక్స వేదికగా పేర్కొన్నారు.వెనుజువెలాకు అత్యవసర సాయాన్ని అందించేందుకు, భారత వైమానిక దళానికి చెందిన రెండు జ-17 విమానాలు ఈ రోజు ఆ దేశానికి బయలుదేరాయి. ఈ సహాయక సామగ్రిలో భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్, 35 టన్నులకు పైగా సహాయక సామాగ్రి, మందులు, వైద్య పరికరాలు ఉన్నాయి. ఈ క్లిష్ట సమయంలో వెనిజులా ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలవడానికి భారతదేశం కట్టుబడి ఉంది'' అని జైశంకర్ ఎక్స పోస్టులో పేర్కొన్నారు.

# ఆన్‌లైన్‌లోనూ 'సర్'

**న్యూఢిల్లీ,జూన్26 (సింగిడి):** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. జులై 24వ తేదీ వరకు దీనిని నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఈ ప్రక్రియల భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందిస్తున్నారు. ఓటర్లు వీటికి పూర్తి చేసిన తర్వాత బీఎల్‌వోలకు అందించాల్సి ఉంటుంది. ఎన్యూమరేషన్ ఫారంలు అందించిన రెండు, మూడు రోజుల తర్వాత బీఎల్‌వోలు మళ్లీ ఇంటింటికి వెళ్లి ఈ ఫారాలను స్వీకరిస్తారు. తెలుగులో కూడా ఈ పత్రాలు ఉంటాయి. దీంతో నిర్లక్ష్యరాస్యులు కూడా సులువుగా అర్థం చేసుకుని ఫారం నింపవచ్చు. ప్రతీ రోజు 50 ఇళ్లకు వెళ్లి బీఎల్‌వోలు ఈ దరఖాస్తులను అందించాల్సి ఉంటుంది. గడువు తేదీలోపు ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్‌వోలకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు చూస్తున్నారు. ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెలంగాణలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. వీరందరికి బీఎల్‌వోలు అందించాలి. అనతరం ఓటర్లు వాటిని పూర్తి చేసి తిరిగి అందించాలి. బీఎల్‌వోలు తీసుకోకపోతే ఈసీ టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. జులై 24వ తేదీలోపు వీటిని ఓటర్లందరూ అందించాల్సి ఉంటుంది. అయితే ఆఫ్‌లైన్‌లోనే కాకుండా ఆన్‌లైన్‌లో కూడా ఎన్యూమరేషన్ ఫారం నింపవచ్చు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగుా ఓ నిజం
Singidi
శనివారం 27-6-2026

## జీలకుంటలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**ఓదెల,జూన్ 26(సింగిడి న్యూస్):** ఓదెల మండలం జీలకుంట గ్రామంలో రూ. 15.28 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ప్రారంభించారు. అనంతరం బీజేపీకి చెందిన గ్రామ సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, అనుచరులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. కేజీబీవీ పాఠశాలలో రూ. 20 లక్షలతో నిర్మించిన అదనపు డార్మిటరీ, టాయిలెట్లను ప్రారంభించిన ఆయన, అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని, గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామని తెలిపారు.

## పోలియో నిర్మూలనే లక్ష్యం..

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జూన్ 26: (సింగిడి న్యూస్):** జిల్లాలో పోలియో నిర్మూలనే లక్ష్యంగా ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పనిచేసి, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.. జూన్ 28న బూత్ డే, 29--30 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 62,902 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు 381 బూత్‌లు, 25 మొబైల్ బృందాలు, 24 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వలస కుటుంబాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ కార్మికుల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి, ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఓటు హక్కు కాపాడుకుందాం

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్



**గోదావరిఖని, జూన్ 26: (సింగిడి న్యూస్):** ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాదని, అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ సూచించారు. శుక్రవారం రామగుండం పట్టణంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సూచనల మేరకు హరిప్రసాద్ ఆధ్వర్యంలో 28, 29వ డివిజన్లలోని 24, 25, 27, 34 బూత్‌ల పరిధిలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. నాయకులు ఇంటింటికి వెళ్లి ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరించారు. అర్హుల పేర్లు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ఆధార్‌తో పాటు అవసరమైన పత్రాలను పరిశీలించి దరఖాస్తుల పూరణలో సహకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ పటేల్, సాదుల శివతో పాటు బీఎల్‌వోలు కూకట్ల రమాదేవి, ఆరుముళ్ల సునీత, పల్లికొండ రేవతి, మాచర్ల నీరజ పాల్గొన్నారు.

# ఔను.. వాళ్ళిద్దరూ ఒకటయ్యారు...

### శరత్ కుమార్ కు మద్దతు ప్రకటించిన చంద్రశేఖర్

### రసవత్తరంగా మారనున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

**ఔను.....వాళ్ళిద్దరు ఒకటయ్యారు**

ప్రముఖ పోటీ ఉంటుందనుకుంటున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో శుక్రవారం జరిగిన పరిణామంతో చంద్రశేఖర్ శరత్ ఒకటి కావడంతో పోటీ రావి కంటి మధుబాబు శరత్ కుమార్ ల మధ్య ఉంటుందని ఆర్యవైశ్య నాయకులు అంటున్నారు. ప్రధానంగా వీరిద్దరి మధ్యలో గట్టి పోటీ ఉంటుందని అధ్యక్ష పదవి ఎవరికి వస్తుందో ఆదివారం వరకు వేచి చూడాల్సిందే.

**సేవ చేసే వ్యక్తికే పట్టం కడతాం**

ఆర్యవైశ్య సంఘం జమ్మికుంట పట్టణ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలబడ్డ అభ్యర్థుల గెలుపు విషయంలో పట్టణ ఆర్యవైశ్యులు ఒక నిర్ణయానికి వచ్చారు. నిస్వార్థంగా సేవలు చేసే వ్యక్తికే పట్టం కడతామని ప్రచార ఆర్భాటాలు చూసి ఓట్లు వేయమని నిజాయితీగా సేవ చేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిని గెలిపిస్తామని వారు అంటున్నారు. సంఘం అభివృద్ధి కోసం శ్రమించే వ్యక్తి ఎవరైనా సరే వారికి మా మద్దతు ఉంటుందని వారు బహిరంగంగానే తెలుపుతున్నారు.



**జమ్మికుంట, జూన్ 26 (సింగిడి) :** జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. లెంకలపల్లి శరత్ రావి కంటి మధుబాబు క్యాంసాని చంద్రశేఖర్ రావి దామోదర్ నలుగురు అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధానంగా త్రిముఖ పోటీ ఉంటుందని అందరూ అంచనా వేశారు. శుక్రవారం అనూహ్యంగా లెంకలపల్లి శరత్ కుమార్ కు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానని ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి తోపాటు సంఘం భవన నిర్మాణం కోసం శరత్ కుమార్ తో కలిసి పని చేయడానికి తన సిద్ధంగా ఉన్నానని బరిలో ఉన్న చంద్రశేఖర్ తెలిపారు. దీనితో ప్రధాన పోటీ రావికంటి మధుబాబు లెంకల పల్లి శరత్ మధ్యలో ఉంటుందని ఆర్యవైశ్యులు చర్చించుకుంటున్నారు. వీరితోపాటు కోరపల్లి గ్రామానికి చెందిన రావి దామోదర్ సైతం చాప కింద నీరు లా తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

### గోదావరిని ఎడారిగా మార్చిన పాపం

# రేవంత్, దుద్దిళ్ళ శ్రీధర్ దే..!

### రైతుల కంటే ఇసుక తవ్వకాల పైనే ప్రభుత్వం ఎక్కువ దృష్టి

### రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని,జూన్ 26(సింగిడి న్యూస్):** గోదావరి నీ ఎడారిగా మార్చిన పాపం రేవంత్ రెడ్డి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ దే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని గోదావరి నీ సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ. కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను వెంటనే మూసివేసి గోదావరిలో నీటిని నిల్వ చేయాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. వాతావరణ శాఖ ముందుగానే ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేపట్టలేదని ఆరోపించారు. జూలై నెల ప్రారంభం కానున్నా గోదావరిలో నీటి





నిల్వలు లేక ఎడారిని తలపించే పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు గంగాస్నానం చేయడానికి కూడా చెలిమెలు తవ్వుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తే లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతుల కంటే ఇసుక తవ్వకాల పైనే ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారిస్తోందని కూడా విమర్శించారు. సన్న రకాల వరికి బోనస్‌ను ఏడు రకాలకే పరిమితం చేయడం వల్ల రైతులు నష్టపోతారని పేర్కొంటూ, నీటి కొరతతో ఈసారి వరి సాగు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. రైతుల ప్రయోజనాలను విస్మరించి ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలే తగిన సమయంలో సమాధానం చెబుతారని హెచ్చరించారు ,కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఓటు భద్రతే ప్రజాస్వామ్య బలం..

### డీసీసీ అధికార ప్రతినిధి, పెండ్యాల మహేష్



**గోదావరిఖని,జూన్26 (సింగిడి న్యూస్):** ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఓటు భద్రతే ప్రజాస్వామ్య బలమని డీసీసీ అధికార ప్రతినిధి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించారు. మహేష్ మాట్లాడుతూ.. బీఎల్ఓలు అందించే ఫారాలను సక్రమంగా నింపి, అవసరమైన పత్రాలతో నమోదు పూర్తి చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. ఏ సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అండగా ఉంటారని తెలిపారు. మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లకు నమోదు ప్రక్రియలో పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో అంతర్గాం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు కుమార్ గౌడ్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు పల్లె రవీందర్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఊరేటి మహేష్, కాంగ్రెస్ నాయకులు పుర్ర గట్టయ్య యాదవ్, బోయపోతు మల్లేష్, పైడిపల్లి ప్రసాద్ గౌడ్, రాములు, మెరుగు వెంకటేష్ గౌడ్, తమ్మనవేని మధు యాదవ్, వేల్పుల అశోక్ యాదవ్, పెండ్యాల వెంకటేష్, వార్డు సభ్యులు తమనని కోమల యాదవ్, ఆడెపు శేఖర్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శనీశ్వర పూజతో అంతా శుభమే


### శివ కేశవులకు ప్రీతి పాత్రం శని త్రయోదశి

"నీలాంజన సమాభాసం! రవిపుత్రం
యమాగ్రజం;
ఛాయా మార్తాండ సంభూతం! తం
నమామి శనైశ్చరమ్"!

భారతీయుల జ్యోతిషశాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు, కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్నగ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమి పై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝుడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు.

వారంలో ఏడవవారం శనివారం. శనివారానికి అధిపతి శనేశ్వరుడు. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనయే క్రమతి , అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృధ్రవాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి.
సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికర మయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూపబోతున్నాడో అని నిరూపించ డానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది.
దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్థాష్టమ శని, జన్మరాశి నుండి లగ్నశని, మూడు, ఏడు, పదవ స్థానాలపై శనిదేవుని ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు.
హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపుకుంటారు. వారంలో ఒకరోజు అంటే శనివారం నాడు శనీశ్వరుడు శని గ్రహాన్ని పాలిస్తుంటాడు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. అంతే కాకుండా ఈయన శని గ్రహానికి రాజు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు. కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి.

బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాలగణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసు కోలేక, పార్వతీ దేవి తనకుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని పురాణాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాస మాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టుకున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు.



చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు.
హనుమంతుడు శని దేవుడి లోని ఓంకారాన్ని నాశనం చేసినప్పుడు ఆయన శరీరంపై మచ్చలు గాయాలు అయినాయి. ఆ నొప్పి పోయి, సున్నితంగా తయారవ డానికి, హనుమంతుడు ఇచ్చిన నూనె సాయపడింది.

శని దశ దుష్ప్రభావాలతో బాధపడేవారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. నువ్వుల నూనెతో శనికి అభిషేకం చేయడం, శనిత్రయోదశి రోజున ఉపవాసం ఉండడం, రావిచెట్టుకి ప్రదక్షిణాలు చేసి ఆవనూనె తో దీపం పెట్టడం, నువ్వుల నూనెలో ముఖం చూసుకొని ఆ నూనెను దానం చేయడం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినపప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, నల్లని గొడుగు మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగి పోతాయి. తాంత్రిక విద్యల ప్రభావం నుంచి రక్షణ కోసం హోమం లేదా యజ్ఞాన్ని జరిపించాలి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు.

శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అలాగే శని నాలుగవ ఇంట, ఎనిమిదవ యింట సంచరిస్తున్నప్పుడు కూడా చెడు ఫలితాలు ఇస్తాడు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయకారిగా ఉంటుంది. ఉదాహరణకు ఏ పని లేకుండా, ఖాళీగా తిరుగుతున్న వ్యక్తికి, ఉద్యోగం వస్తే, అది బద్ధకస్తుడు అయిన వ్యక్తికి మొదట కష్టంగా తోచినా, అది మంచి భవిష్యత్తును ఇస్తుంది. కాబట్టి ఆ తర్వాత ఆ కష్టం యొక్క విలువ తెలుస్తుంది. మనం పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది.
మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

శనివారానికి స్థితి కారకుడైన శ్రీమన్నారాయణుడు అధిపతి , త్రయోదశికి అధిపతి కామదేవుడు. అంటే శివుడు. అలా శివకేశవుల క్రియలకు శని అధిపతి అయ్యాడు. అందుకే శనిత్రయోదశి శనికి ఇష్టమైన రోజు. త్రయోదశి తిథి శివుడికి ఎంతో ప్రీతికరమైనది. క్షీరసాగర మదనం జరిగి అమృతం ఉద్భవించిన తరువాత, హాలా హలాన్ని దిగమింగి తన కంఠంలో దాచుకొని లోకాలను కాపాడిన శివుడికి కృతజ్ఞతలు చెప్పడానికి దేవతలందరూ ఆయన వద్దకు వెళ్ళినది ఈ త్రయోదశి తిథి నాడే అని పురాణాల ద్వారా తెలుస్తుంది.

శని త్రయోదశి ప్రదోష సమయాన శివుడికి అభిషేకం చేయడం చాల విశేషంగా లభిస్తుంది. ఈ సమయంలో శివుడికి చేసే పూజలు అత్యంత ఫలితాలనిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

### మత్తు రహిత సమాజానికి

# ప్రతి పౌరుడి బాధ్యత



### పెద్దపల్లి డీసీపీ రామ్‌రెడ్డి

**గోదావరిఖని, జూన్ 26: (సింగిడి న్యూస్):** మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోదావరిఖని మున్సిపాలిటీ జంక్షన్‌లో పోలీసులు విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే డయల్-100 లేదా 1908కు తెలియజేయాలని సూచించారు. వ్యసనగ్రస్తులను నేరస్తులుగా కాకుండా బాధితులుగా గుర్తించి చికిత్స, కౌన్సెలింగ్, పునరావాసం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.
కార్యక్రమంలో ఏసీపీ రమేష్, వన్‌టౌన్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలొద్దీన్, ఎస్సైలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



## మగవారికి ఈ కూర బెస్ట్ మెడిసిన్..

కూరగాయలు, ఆకు కూరలు మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వేసవికాలంలో ఈ ఆకుకూరలను ఎంత ఎక్కువ తీసుకుంటే అంత మంచిది ఎందుకంటే.. ఈ టైం లో ఎండలకు అలసిపోతాము ఏ పనులు కూడా సరిగా చేయలేము. పాలకూరలో ఉండే ఐరన్ అధికంగా దొరుకుతుంది. ఇవి హిమోగ్లోబిన్ లెవెల్స్ ను ఫాస్ట్ గా పెంచగలవు. అంతే రక్తహీనత సమస్య ఉన్న వారికీ ఇది అమృతం అని చెప్పాలి. కాబట్టి, వారంలో ఒక్కసారైనా వీటిని తినాలి. కంటి చూపు: పాలకూరలో ఉండే లూటిన్ అనే సమ్మేళనాలు కళ్ళను కాపాడుతాయి. ఇంకా చెప్పాలంటే కంటి చూపును కూడా మెరుగుపరుస్తుంది.

ఇమ్యూనిటీ పవర్: పాలకూరలో ఉండే విటమిన్ సి, ఎ అధికంగా ఉంటాయి. నీరసం అలసట సమస్యలతో బాధ పడే వారు వీటిని తినడం చాలా మంచిది. ఇమ్యూనిటీ పవర్ ను పెంచి ఆరోగ్యంగా ఉంచుతుంది.

పాలకూరలో ఉండే విటమిన్-కె ఎముకలను బలపరుస్తుంది. వీటిని మగవారు వారంలో ఒకసారి తింటే శరీరంలో అనేక మార్పులు వస్తాయి

# వంటింట్లోని సంజీవని.. ఈ ఆకులు నమిలితే.!

**వైద్య నిపుణులు ఆయుర్వేద నివేదికల ప్రకారం.. తులసి ఆకులలో విటమిన్ సి, జింక్, ఐరన్ క్లోరోఫిల్ పుష్కలంగా ఉంటాయి. తులసి ఆకులలో ఉండే యాంటీ-బ్యాక్టీరియల్, యాంటీ-వైరల్ రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు మన శరీరానికి ఒక అద్భుతమైన రక్షణ కవచంలా పనిచేస్తాయి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా కొన్ని తులసి ఆకులను తీసుకోవడం వల్ల కలిగే ఆ 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.**





**1. రోగనిరోధక శక్తి పెరుగుదల**
తులసి ఆకులలో ఉండే అద్భుతమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని వేగంగా పెంచుతాయి. వాతావరణం మారినప్పుడు వచ్చే సీజనల్ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఇవి మనల్ని కాపాడతాయి. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతు నొప్పి మరియు శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు తులసి ఆకుల రసాన్ని లేదా తులసి టీ తాగడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

**2. ఒత్తిడి, ఆందోళనల నుండి విముక్తి**
ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో చాలా మంది మానసిక ఒత్తిడి, యాంగ్జైటీతో సతమతమవుతున్నారు. తులసి ఆకులలో 'అడాప్టోజెన్' అనే ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) స్థాయిలను అదుపులో ఉంచి, మెదడును ప్రశాంతపరుస్తాయి. రోజుకు 4-5 తులసి ఆకులను నమలడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది.

3. అద్భుతమైన జీర్ణక్రియ తులసి ఆకులు జీర్ణవ్యవస్థను చురుగ్గా ఉంచుతాయి. ఇవి కడుపులో గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. కాలేయంలోని వ్యర్థాలను బయటకు పంపి, శరీరాన్ని డిటాక్స్‌ఫై చేయడంలో తులసి అద్భుతంగా తోడ్పడుతుంది.

4. నోటి ఆరోగ్యం -- దుర్వాసన దూరం:
తులసిలో ఉండే యాంటీ-మైక్రోబియల్ గుణాలు నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దంతాల సమస్యలు, చిగుళ్ల వాపు మరియు నోటి దుర్వాసనతో బాధపడేవారు రోజూ కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇది ఒక సహజమైన మౌత్ ఫ్రెషనర్‌గా పనిచేస్తుంది.

5. గుండె ఆరోగ్యానికి రక్షణ:
రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో తులసి కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోకుండా అడ్డుకుంటాయి. తద్వారా గుండె పనితీరు మెరుగై, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది.

తులసి ఆకులను తీసుకునేటప్పుడు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్త:
తులసి ఆకులలో స్వల్ప మొత్తంలో 'పాదరసం' ఐరన్ ఉంటాయి. కాబట్టి, తులసి ఆకులను పళ్లతో విపరీతంగా నమలకూడదు. అలా నమలడం వల్ల దంతాల ఎనామిల్ దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే, తులసి ఆకులను నోట్లో వేసుకుని నేరుగా మింగేయడం లేదా వాటిని నీటిలో మరిగించి కషాయంలా తాగడం అత్యంత శ్రేయస్కరం.

# వేసవిలో ఈ పండు అమృతం!

## వడదెబ్బ, డీహైడ్రేషన్ నుండి రక్షణకు బెస్ట్ ఆప్షన్..

ఎండకాలం వచ్చిందంటే చాలు భానుడి భగభగలకు శరీరం త్వరగా అలసిపోతుంది. చెమట రూపంలో నీరు ఎక్కువగా బయటకు పోవడం వల్ల శరీరంలో ద్రవాల శాతం తగ్గి డీహైడ్రేషన్, వడదెబ్బ వంటి సమస్యలు తలెత్తుతాయి.ఈ కాలంలో మనల్ని మనం కాపాడుకోవడానికి కేవలం నీళ్లు తాగడమే కాకుండా, నీటిశాతం ఎక్కువగా ఉండే పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాంటి పండ్లలో అనాస పండు (పైనాపిల్) అత్యంత ఉత్తమమైనదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తీపి, వగరు కలగలిసిన అద్భుతమైన రుచితోపాటు ఇది వేసవి ఆరోగ్యానికి ఒక పెద్ద నిధి లాంటిది.



**ఎలా తీసుకోవాలి?..**
పైనాపిల్‌ను ముక్కలుగా కోసుకుని నేరుగా తినవచ్చు, లేదా సలాడ్లలో వాడుకోవచ్చు. ఇంకాస్త చల్లదనం కావాలనుకునే వారు ఎలాంటి కృత్రిమ చక్కెరలు కలపకుండా పైనాపిల్ జ్యూస్ రూపంలో కూడా దీన్ని సేవించవచ్చు. కాబట్టి ఈ వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే మీ డైలీ డైట్‌లో పైనాపిల్‌ను తప్పకుండా చేర్చుకోండి!

**డీహైడ్రేషన్, వడదెబ్బకు అడ్డుకట్ట:**

నిపుణుల సమాచారం ప్రకారం, పైనాపిల్‌లో దాదాపు 85 శాతం నీటి పరిమాణం ఉంటుంది. వేసవి ఎండల్లో దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి కొరత ఏర్పడకుండా ఉంటుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచి వడదెబ్బ తగలకుండా రక్షిస్తుంది. ఎండ తీవ్రతకు నీరసించిపోయిన వారికి పైనాపిల్‌లోని సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు తక్షణ శక్తిని అందిస్తాయి.

**జీర్ణక్రియకు మేలు, రోగనిరోధక శక్తికి బూస్ట్:**

ఎండకాలంలో చాలా మంది జీర్ణసంబంధిత సమస్యలతో బాధ పడుతుంటారు. పైనాపిల్‌లో బ్రోమె లైన్ అనే ప్రత్యేక ఎంజైమ్ ఉం టుంది. ఇది మనం తినే ఆహారంలోని ప్రొటీన్లను సులభంగా విచ్ఛిన్నం చేసి జీర్ణక్రి యను వేగవంతం చేస్తుంది. కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇందులో ఉండే విటమిన్-సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు వేసవిలో వచ్చే వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడి, రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి.



**చర్మ సౌందర్యానికి, బరువు తగ్గడానికి ఉపయోగకరం:**

ఎండల వల్ల చర్మం జీవం కోల్పోవడం, ట్యాన్ అవ్వడం సహజం. పైనాపిల్‌లోని విటమిన్-సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచుతుంది. అలాగే, ఇందులో క్యాలరీలు చాలా తక్కువగా ఉండి, ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువగా ఉంటుంది. ఇది తిన్న తర్వాత కడుపు నిండిన అనుభూతిని కలిగించి, అనవసరపు ఆకలిని తగ్గిస్తుంది, తద్వారా బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మంచి స్నాక్ ఆప్షన్.



# డంపు యార్డులో బయోమైనింగ్ పనులపై కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్ష

## వ్యర్థాల నిర్మూలన వేగవంతం చేయాలని ఆదేశాలు.. పొగ, మంటల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**కరీంనగర్,(సింగిడి) :** కరీంనగర్ నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నగరపాలక సంస్థ చేపడుతున్న వ్యర్థాల నిర్వహణ పనులను కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నగర బైపాస్ రోడ్డులో ఉన్న డంపు యార్డును ఇంజినీరింగ్, పారిశుధ్య శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. డంపు యార్డులో పేరుకుపోయిన పాత వ్యర్థాల తొలగింపునకు యంత్రాల సహాయంతో కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియ పురోగతిని స్వయంగా పరిశీలించిన కమిషనర్, ఇప్పటివరకు ఎంత మేర



వ్యర్థాలను నిర్మూలించారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ ప్రతినిధులకు సూచించారు. అనంతరం డంపు యార్డులో కొన్ని ప్రాంతాల్లో వ్యర్థాల నుంచి వెలువడుతున్న వాయువుల కారణంగా ఏర్పడిన మంటలు, పొగను పరిశీలించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే పొగను అదుపులోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే నిరంతర పర్యవేక్షణతో అగ్నిమాపక భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా నగరపాలక సంస్థ చర్యలు చేపడుతోందని తెలిపారు. బయోమైనింగ్ ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా డంపు యార్డు ప్రభావం నుంచి స్థానిక ప్రజలకు త్వరలోనే ఉపశమనం కల్పిస్తామని పేర్కొన్నారు.




# ఇండిగో నష్టం రూ.2,537 కోట్లు



దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, జనవరి - మార్చి త్రైమాసికానికి రూ. 2,537 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ క్షీణించడం, కార్మిక చట్టంలో మార్పులు, కార్యకలాపాల నిర్వహణలో సవాళ్లు ఇందుకు కారణమయ్యాయి. 2024-25 ఇదే కాలంలో సంస్థ రూ. 3,067.50 కోట్ల నికర లాభాన్ని ఆర్జించడం గమనార్హం. ఏడాది వ్యవధిలో మొత్తం ఆదాయం రూ. 23,097.50 కోట్ల నుంచి 3% పెరిగి రూ. 23,830.70 కోట్లకు చేరింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఇండిగో రూ. 2,393.60 కోట్ల నష్టాన్ని చవిచూసింది. 2024-25లో రూ. 7,502.50 కోట్ల నికర లాభాన్ని సంస్థ నమోదు చేసింది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 6.4% పెరిగి రూ. 89,513.40 కోట్లకు చేరింది.

**నష్టం ఎందుకంటే..:**

2025-26లో విదేశీ మారకపు ద్రవ్యం రూపంలో రూ. 8,100 కోట్ల నష్టం వచ్చిందని కంపెనీ తెలిపింది. 2025 డిసెంబరులో విమాన సర్వీసుల్లో ఏర్పడిన భారీ అంతరాయాల వల్ల, రూ. 580 కోట్ల ప్రతికూల ప్రభావం పడిందని వెల్లడించింది. కొత్త కార్మిక చట్టాల అమలుకు సంబంధిం చిన వ్యయాలు రూ. 1,200 కోట్లుగా నమోదయ్యాయి. '2025-26లో చాలా సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొన్నాం. ఈ పరిణామాలే లాభదాయకతపై ప్రభావం చూపాయి. అయితే మా సీట్ల సామర్థ్యం 9.5% పెరిగింద'ని ఇండిగో ఎండీ రాహుల్ భాటియా తెలిపారు.

# తాజ్ జీవీకే ఆదాయం రూ.161 కోట్లు

TAJGVK
TAJGVK Hotels & Resorts Limited


ఆతిథ్య రంగంలోని తాజ్ జీవీకే హోటల్స్ అండ్ రిసార్ట్స్, మార్చి త్రైమాసికంలో రూ. 161.30 కోట్ల ఆదాయం, రూ. 319. 75 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గ్రీన్‌వుడ్స్ ప్యాలెసెస్ అండ్ రిసార్ట్స్‌లో సంస్థ అదనంగా 2.01% వాటా కొనుగోలు చేసి, తన మొత్తం వాటాను 51 శాతానికి పెంచుకోవడంతో, సంస్థకు అనుబంధంగా మారింది. ఈ కొనుగోలు ద్వారా రూ. 282.64 కోట్ల అసాధారణ లాభం తాజ్ జీవీకే కు కలిసొచ్చింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఆదాయం రూ. 517.02 కోట్లు, నికర లాభం రూ. 410.27 కోట్లుగా ఉన్నాయి. హైదరాబాద్‌లోని తాజ్ దక్కన్, చెన్నైలోని తాజ్ క్లబ్ హౌస్, తాజ్ చండీగఢ్‌లలో రూ. 8.01 కోట్లతో పునరుద్ధరణ పనులు పూర్తి చేసినట్లు సంస్థ వెల్లడించింది.

# టెస్లా కార్లపై ఏకంగా రూ.9లక్షల తగ్గింపు.. ఎందుకో తెలుసా?

ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లో తన మోడల్ వై కారు ధరను ఏకంగా రూ. 9 లక్షల మేర భారీగా తగ్గించింది. దేశంలో ఆశించిన స్థాయిలో విక్రయాలు జరగకపోవడంతో కంపెనీ ఈ సంచలన నిర్ణయం తీసుకుంది.

భారత ఆటోమొబైల్ రంగంలో గట్టి పోటీని ఎదుర్కొనేందుకు సదరు సంస్థ తన వ్యూహాన్ని పూర్తిగా మార్చేసింది. మార్కెట్లో డిమాండ్ ఒక్కసారిగా పడిపోవడంతో ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదు. వినియోగదారులను ఆకర్షించేందుకు సరికొత్త ధరలతో మార్కెట్లోకి వస్తోంది. ఈ భారీ తగ్గింపుతో మోడల్ వై ప్రారంభ ధర ఇప్పుడు ప్రీమియం కొనుగోలుదారులకు మరింత అందుబాటులోకి వచ్చింది. ధరల తగ్గింపుతో పాటు భారతదేశంలో తన కార్ల శ్రేణిని కూడా టెస్లా పునర్వ్యవస్థీకరించింది. కొత్త వేరియంట్లను ప్రవేశపెడుతూ పాత వాటి స్థానంలో మార్పులు చేసింది. గత కొన్ని నెలలుగా దేశీయ మార్కెట్లో ఈ కార్ల అమ్మకాలు చాలా మందకొడిగా సాగుతున్నాయి. భారీ ధరల కారణంగా చాలా మంది వాహన ప్రియులు ఇతర కంపెనీల వైపు మొగ్గు చూపారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కంపెనీ యాజమాన్యం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

టెస్లా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దేశంలోని ఇతర లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల కంపెనీలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా టాటా, మహీంద్రా



వంటి స్థానిక సంస్థలతో పాటు జర్మన్ కార్ల తయారీ సంస్థలకు ఇది గట్టి పోటీని ఇస్తుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ధరల యుద్ధం ప్రారంభం కావడం వల్ల అంతిమంగా వినియోగదారులకే ఎక్కువ లాభం చేకూరనుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు క్రమంగా ఆదరణ పెరుగుతున్న తరుణంలో ఈ తగ్గింపు మార్కెట్ గమనాన్ని పూర్తిగా మార్చవచ్చు.

చౌక ధరలకే అత్యాధునిక సాంకేతికత కలిగిన కార్లను అందించడం ద్వారా మార్కెట్ వాటాను పెంచుకోవాలని టెస్లా యోచిస్తోంది. రానున్న రోజుల్లో షోరూమ్‌లలో బుకింగ్స్ భారీగా పెరిగే అవకాశం ఉందని డీలర్లు అంచనా వేస్తున్నారు. ఏదేమైనా అంతర్జాతీయ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న సంస్థ భారత్‌లో పట్టు సాధించేందుకు ఇంతలా తగ్గడం ఇదే మొదటిసారి. ఈ కొత్త ధరలు నేటి నుంచే అమలులోకి వస్తాయని సమాచారం. మరి ఈ భారీ ఆఫర్ తో టెస్లా అనుకున్న లక్ష్యాన్ని అందుకుంటుందో లేదో చూడాలి.

# స్లీపర్ టికెట్‌తో ఏసీ కోచ్‌లో ప్రయాణం..

## ఈ ప్రత్యేక రైల్వే సౌకర్యం గురించి మీకు తెలుసా?

**ఉష్ణోగ్రతలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైలులో ముఖ్యంగా స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించడం నిజంగా ఒక సవాలు. అయితే స్లీపర్ క్లాస్ టిక్కెట్‌తో ఏసీలో ప్రయాణించే అవకాశాన్ని రైల్వే మీకు అందిస్తోందని చెబితే మీరు నమ్మలేకపోవచ్చు. ఇది అక్షరాలా నిజం. మీరు కొన్ని అర్హతలను కలిగి ఉంటే ఈ రైల్వే సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ మండుటెండలో రైలు ప్రయాణికులకు ఈ సౌకర్యం ఒక పెద్ద ఊరట. ప్రస్తుతం వేసవి సెలవులు కూడా కొనసాగుతున్నాయి. దీంతో చాలా మంది ప్రయాణాలు ప్రారంభించడానికి ఇది సరైన సమయం.**

అయితే, ఏసీ క్లాస్ రైలు టిక్కెట్లు దొరకనప్పుడు సమస్య తలెత్తుతుంది. ముఖ్యంగా వేసవిలో ఏసీ క్లాస్ టిక్కెట్లు త్వరగా అమ్ముడైపోతాయి. అలాగే కుటుంబంతో స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించడం చాలా కష్టం. స్లీపర్ క్లాస్ టిక్కెట్లతో ఏసీ సీట్లు లభిస్తాయా లేదా అనేదే మనసులో మెదిలే ఏకైక ప్రశ్న. ఈ విషయానికి సంబంధించి రైల్వే అధికారులు కొన్ని అనుకూలమైన



నిబంధనలను పేర్కొన్నారు.

**షరతులకు లోబడి మీరు ఏసీలో ప్రయాణించవచ్చు:**

మీ వద్ద స్లీపర్ క్లాస్ టికెట్ ఉన్నప్పటికీ, మీరు ఏసీలో ప్రయాణించవచ్చని ఒక రైల్వే అధికారి వివరించారు. దీని కోసం మీరు టీటీఈతో మాట్లాడవచ్చు. కానీ ఖాళీ సీట్లు ఉంటేనే మీకు ఏసీ సీటు కేటాయిస్తారు. ఏసీ కోచ్‌లో ఖాళీ సీట్లు ఉంటే టీటీఈ మీ టికెట్‌ను అప్‌గ్రేడ్ చేయగలరు. అలాగే ఛార్జీలలోని వ్యత్యాసాన్ని చెల్లించిన తర్వాత మీరు స్లీపర్ క్లాస్ నుండి ఏసీకి ప్రయాణించడానికి అర్హత పొందవచ్చు. అయితే, ఏసీ కోచ్ అప్పటికే నిండిపోయి ఉంటే మీరు మీ టికెట్‌ను అప్‌గ్రేడ్ చేసుకోలేరు. ఉదాహరణకు స్లీపర్ క్లాస్ ఛార్జీ రూ. 400, ఏసీ ఛార్జీ రూ. 1,200 అయితే, మీ టికెట్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి మీరు వ్యత్యాసం అంటే రూ. 800 చెల్లించాల్సి ఉంటుంది.

**అడగకుండా ఎక్కితే ఏమవుతుంది?**

ఒక రైల్వే అధికారి వివరించిన దాని ప్రకారం, టీటీఈ మీ టిక్కెట్టును అప్‌గ్రేడ్ చేసి మిమ్మల్ని ఏసీ కోచ్ ఎక్కడానికి అనుమతించినప్పటికీ, మీరు టీటీఈని సంప్రదించకుండా ఏసీ కోచ్‌లో ప్రయాణించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవచ్చు. అటువంటి సందర్భంలో టీటీఈ ప్రయాణికుడి నుండి ఛార్జీల వ్యత్యాసాన్ని వసూలు చేయడమే కాకుండా, జరిమానా కూడా విధించవచ్చు. అయితే, ప్రయాణికుడు కోచ్ ఎక్కడానికి సరైన కారణం చూపిస్తే, జరిమానా విధించకుండా వారిని తర్వాతి స్టేషన్‌లో స్లీపర్ కోచ్‌కి వెనక్కి పంపవచ్చు.

**రైల్వే నియమం ఏమి చెబుతోంది?**

భారతీయ రైల్వే నియమాల ప్రకారం.. ప్రయాణికులు తమ టిక్కెట్ తరగతికి సంబంధించిన కోచ్‌లోనే ప్రయాణించాలి. టిటిఇ మీ టిక్కెట్‌ను అప్‌గ్రేడ్ చేసే వరకు మీరు మీ కోచ్‌లోనే ఉండాలి. టిటిఈ స్లీపర్, ఏసీ మధ్య ఉన్న ఛార్జీని వసూలు చేసి, మీ టిక్కెట్‌ను అప్‌గ్రేడ్ చేసిన తర్వాత మాత్రమే మీరు మీ కోచ్ నుండి ఏసీకి మారవచ్చు. రైల్వే నియమాల ప్రకారం.. టీటీఈ అనుమతి లేకుండా అలా చేస్తే, అదనపు ఛార్జీతో పాటు జరిమానా కూడా విధిస్తారు.

## దేశంలో నంబర్ వన్

# 'క్రిటికల్ కేర్ ఆస్పత్రి'గా

## రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్




ముంబయిలోని సర్ హెచ్ఎన్ రిలయన్స్ ఫౌండేషన్ ఆస్పత్రి అరుదైన ఘనతను సాధించింది. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' నిర్వహించిన ఆల్ ఇండియా క్రిటికల్ కేర్ హాస్పిటల్ ర్యాంకింగ్ సర్వే-2026లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఇది తమకు అత్యంత గర్వించదగిన క్షణమని పేర్కొంటూ రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్ ఇన్‌స్టాలో ఓ వీడియోని పోస్టు చేసింది. ఇది ప్రతి భారతీయుడికీ ప్రపంచ స్థాయి వైద్య సేవల్ని అందుబాటులో ఉంచాలనే తమ సంస్థ వ్యవస్థాపకురాలు నీతా అంబానీ గొప్ప సంకల్పం, నిబద్ధతకు దక్కిన గౌరవంగా పేర్కొంది. కేవలం క్రిటికల్ కేర్ మాత్రమే కాకుండా వైద్య రంగంలోని ప్రధాన స్పెషాలిటీల్లో కూడా తమ ఆసుపత్రి జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నట్లు తెలిపింది. కార్డియాక్ సైన్సెస్, గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ, అంకాలజీ, న్యూరో సైన్సెస్, ఎమర్జెన్సీ అండ్ట్రామా, అబ్‌స్టెట్రిక్ అండ్ గైనకాలజీ, నెఫ్రాలజీ, పీడియాట్రిక్స్, యూరాలజీ తదితర ప్రముఖ స్పెషాలటీల్లో సాధించిన అగ్రశ్రేణి ర్యాంకింగ్స్.. తమ ఆస్పత్రిలో వైద్య నిపుణత, అధునాతన సాంకేతికతకు నిదర్శనమని పేర్కొంది. ఈ అపూర్వ విజయానికి కారణమైన తమ ఆస్పత్రిలో పనిచేసే గొప్ప వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందితో పాటు తమపై విశ్వాసం ఉంచిన రోగులు, వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపింది. అందరం కలిసి దేశమంతా వైద్య ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్దామని పేర్కొంది.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 27-6-2026

## డైరెక్టర్‌లుగా ప్రమాణస్వీకారం చేసిన మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, భాస్కర్ రెడ్డి



**చేవెళ్ల (సింగిడి):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా శనివారం ఏఎంసీ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, ఎర్వగూడ గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి నూతన డైరెక్టర్లను ఘనంగా శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో వైస్ చైర్మన్ కాశెట్టి జై లవకుశ మోహన్, కౌన్సిలర్లు, డైరెక్టర్లు ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో సైన్స్ దినోత్సవం



**చింతపల్లి, (సింగిడి)** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత , నూతన ఆవిష్కరణలను కనుగొనే విధంగా అధ్యాపకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో అధ్యాపకుల బోధనల పట్ల శ్రద్ధ వహించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆమ్తుల్ జమాల్ అస్రా మాట్లాడుతూ దైనందిన జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేతా శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల వర్కింగ్ మోడల్స్, ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు ప్రసన్న, సుజాత , మండల కాంగ్రెస్ నాయకులు కాసారపు శ్రీనివాస్ , విద్యార్థుల తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే తలంబ్రాలు



**చింతపల్లి, (సింగిడి):** మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా శ్రీ భద్రాచల సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో వినియోగించిన పవిత్ర కోటి గోటి ముత్యాల కళ్యాణ తలంబ్రాలను భక్తులకు ఇంటి వద్దకే అందించేందుకు టీ జీ ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ ప్రత్యేక సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు దేవరకొండ డిపో మేనేజర్ విజయకుమారి,అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు , లాజిస్టిక్స్ ఎ టి ఎం. బద్రి నారాయణ లు తెలిపారు. ఈ మేరకు శనివారం వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. భక్తులకు సౌకర్యవంతంగా నమ్మకంగా సేవలు అందించడమే టీ జీ ఎస్ ఆర్ టి సి లక్ష్యమని తెలిపారు, భద్రాచలం వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, తలంబ్రాలు బుకింగ్ చేసుకోవాలనుకునే వారు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరిలాల్ (9154298694), కు సంప్రదించి ?151లు చెల్లించి బుకింగ్ రసీదు పొందాలని వారు కోరారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం ముగిసిన పిదప తలంబ్రాలు బకింగ్ చేసుకున్న భక్తుల ఇంటికి పంపడం జరుగుతుందని వారు తెలిపారు. చేవెళ్ల నూతన మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి 15 వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి లను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, నరేందర్ రెడ్డి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానంపై దృష్టి సాధించాలి.

**ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఏ మాలిక్.**

**ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం.**



**చేవెళ్ల (సింగిడి):** విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానంపై దృష్టి సాధించాలని ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఏ మాలిక్ సూచించారు.. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, శనివారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో విజ్ఞాన పరికరాల ప్రదర్శన కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం.ఏ. మాలిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైనందిన జీవితంలో సైన్స్ ఎంత ముఖ్యమో, విద్యార్థులు పరిశోధనా దృక్పథంతో విజ్ఞానాన్ని అభ్యసించాలని అన్నారు. అనంతరం సైన్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులు విద్యార్థులు కలిసి వివిధ శాస్త్రీయ పరికరాలను ప్రదర్శించారు.

**ఫిజిక్స్ విభాగం**

ఆప్టికల్ బెంచ్, విద్యుత్ వలయాలు, మల్టీమీటర్ వంటి పరికరాలను ప్రదర్శించి వాటి పని విధానాన్ని వివరించారు. కాంతి ప్రతిఫలనం, ప్రతిసరణ వంటి సూత్రాలను ప్రత్యక్షంగా చూపించారు.

**కెమిస్ట్రీ విభాగం**

ఆమ్ల–క్షార చర్యలు, టిట్రేషన్ పద్ధతులు, పిహెచ్ సూచికల రంగు మార్పులను చూపిస్తూ రసాయన శాస్త్రంలోని ప్రయోగాలను వివరించారు.

**బోటనీ విభాగం**

సూక్ష్మదర్శిని ద్వారా మొక్కల అంతర్గత నిర్మాణాన్ని చూపించారు. ఔషధ మొక్కల ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు.

**జూలజీ విభాగం**

జంతువుల అవయవ నిర్మాణ నమూనాలు, పరిణామ క్రమ చార్టులు, జీవుల అనుకూలతలపై వివరణాత్మక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ఎన్. తులసి గారు ,ఎల్. విష్ణుప్రియా డా. రఫియా సుల్తానా డా. రవిబాబు అధ్యాపకం బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన.

**చేవెళ్ల (సింగిడి):** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి పాఠశాలలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన పునరుత్పాదక శక్తి వనరులు, పర్యావరణ పరిరక్షణ, స్మార్ట్ సిటీ నమూనాలు, నీటి సంరక్షణ పద్ధతులు, సైన్స్ ఆధారిత ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ ప్రాజెక్టుల పని విధానం, ఉపయోగాలను వివరంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండి పరిశోధనా మనోభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విజ్ఞానం సమాజ అభివృద్ధికి కీలకమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని తెలిపారు.



# ఉపాధ్యాయ వేతనాలపై, విద్య కమిషన్ నివేదిక బాధాకరం

**-ఉపాధ్యాయుల మనోభావాలను ప్రతిష్టను దెబ్బతీసేలా, విద్యా కమిషన్ నివేదిక.**

**-టియుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, డేవిడ్, మునీర్.**





**చేవెళ్ల (సింగిడి):** ప్రభుత్వ ఉద్యోగుల ప్రతిష్టను మనోభావాలను దెబ్బతీసే, విధంగా విద్య కమిషన్ నివేదిక ఉందని టి యు టిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డేవిడ్, మునీర్, మండిపడ్డారు. శనివారం టి యు టి ఎఫ్, అధ్యక్ష కార్య దర్శులు డేవిడ్, మునీర్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెలం గాణ విద్యా రంగా పరిరక్షణ, నివేదిక ఉపాధ్యాయ గౌరవానికి భంగం కలిగించేలా ఉందని తెలిపారు.. విద్యా కమిషన్ చైర్మన్ సమర్పించిన నివేదికలో "టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయి" అనే అంశాన్ని పతాక శీర్షికగా ప్రచురించడం జరిగినదని, ఈ అంశం అత్యంత ఆక్షేపణీయమైనది, ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బతీసేదిగా భావిస్తున్నాము. ఇలాంటి ప్రకటనలు సమర్థనీయం కాదు. విద్యా కమిషన్ పరిధిలో లేని అంశాన్ని ఈ విధంగా ప్రస్తావించడం సముచితం కాదని, విద్యా కమిషన్ ప్రధాన ఉద్దేశ్యం తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై సమగ్రంగా అధ్యయనం చేసి, పాఠశాలల పరిస్థితులపై, విద్యార్థుల అభివృద్ధి మార్గాలపై, విద్యా ప్రమాణాల పెంపుపై, విద్యా రంగ పురోగతిపై సూచనలు, సిఫార్సులు ఇవ్వడం కావాలి, కానీ ఉపాధ్యాయుల జీతభత్యాల అంశాన్ని ప్రతికూలంగా ప్రమోషన్స్ గురించి, ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్నా తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు రవాణా తల్లి తండ్రులు భరించేలా ప్రతిపాదించడం ప్రైవేట్ ను ప్రోత్సహించినట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ చైర్మన్ ఇప్పటికి పెండింగ్లో ఉన్న డిఏలు, పిఆర్సి బకాయిలు సరెండర్ బిల్లులు రాక ఎంతో మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షన్ల డబ్బులు రాక సరైన చికిత్స పొందలేక చనిపోయారన్న విషయాన్ని విస్మరించారని. ఈ విషయాన్ని కూడా నివేదికలో పొందుపరిస్తే బాగుండేదని అన్నారు. వీటి గురించి ఏమి తెలియనట్టు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. తాను దేని కోసం నియమింపబడ్డారు, ఆ అంశం మీద నివేదిక ఇస్తే బాగుంటుందని అనవసర విషయాలలో తల దూరిస్తే ఆ పరిణామాలకు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కావున తక్షణమే నివేదికలో సమంజసం కానీ అంశాలను తొలగించి సవరించాలని అదేవిధంగా ఉపాధ్యాయులకు క్షమాపణ కోరాలని పేర్కొన్నారు..

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

**స్కూల్ భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి**

**మునుగోడు, (సింగిడి)** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ని దుబ్బకాలువ గ్రామానికి వెళ్లే రోడ్డులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి మునుగోడు శాసనసభ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు... భూమి పూజ అనంతరం సభ ఉంటుంది... ఈ కార్యక్రమానికి, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తున్నారు.. వేలాదిమంది ప్రజలు హాజరవుతున్న ఈ కార్యక్రమానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు..



. ఏర్పాట్లను మునుగోడు ఇంచార్జ్ తహసిల్దార్ నరేష్ తోపాటు స్థానిక నాయకులు పరిశీలించారు.

# ఒక్కో మున్సిపాలిటీలో నలుగురు కో-ఆప్షన్ సభ్యులు....

**ఆశావహుల్లో తీవ్ర పోటీ...**
**ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ చుట్టూ ప్రదక్షిణలు...**

**మెట్‌పల్లి (సింగిడి)** మున్సిపల్ పాలకవర్గాలు కొలువుదీరడంతో కో–ఆప్షన్ సభ్యుల పదవులపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో నలుగురు చొప్పున సభ్యుల నియామకానికి ప్రక్రియ ప్రారంభం కానుండటంతో ఆశావహులు తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు ఈ అవకాశాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు...పురపాలక శాఖ మార్గదర్శకాల ప్రకారం తొలి సమావేశం జరిగిన 60 రోజుల్లోపు కో–ఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి చేయాలి. ప్రజలు నేరుగా ఎన్నుకున్న కౌన్సిలర్లతో సమాన హోదా ఉండటం ఈ పదవికి ప్రత్యేక ప్రాధాన్యం



తెచ్చిపెట్టింది.

**హోదా సమానం... ఓటు హక్కు లేదు**

కో–ఆప్షన్ సభ్యులు కౌన్సిల్ సమావేశాలకు హాజరై చర్చల్లో పాల్గొనగలరు. గౌరవ వేతనం కూడా ఉంటుంది. అయితే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు, అభివృద్ధి పనుల తీర్మానాలపై ఓటు హక్కు ఉండదు. వరుసగా మూడు సమావేశాలకు గైర్హాజరైతే సభ్యత్వం రద్దయ్యే అవకాశం ఉంది.

**నలుగురిలో ఇద్దరు మైనార్టీ వర్గాలకు**

ప్రతి మున్సిపాలిటీలో నలుగురు కో–ఆప్షన్ సభ్యులను ఎన్నుకుంటారు. అందులో ఇద్దరు మైనార్టీ వర్గాలకు కేటాయింపు ఉండగా, ఒక పోస్టు మహిళకు రిజర్వు. మున్సిపల్ ఓటరు జాబితాలో పేరు ఉండటం, కనీసం 21 సంవత్సరాల వయస్సు, స్థానిక సంస్థల్లో ఐదేళ్ల అనుభవం తప్పనిసరి. మాజీ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, వార్డు సభ్యులు, గెజిటెడ్ హోదాలో పదవీ విరమణ చేసిన అధికారులు కూడా అర్హులు.

రాజకీయ హామీల ప్రభావం

కో–ఆప్షన్ పదవుల కోసం రాష్ట్ర మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుల చుట్టూ ఆశావహులు ప్రదక్షిణలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం... మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలవుతాయా అన్నదానిపై ఆసక్తి నెలకొంది. టికెట్లు త్యాగం చేసిన నాయకులు కో–ఆప్షన్ పదవులపైఆశలు పెట్టుకోవడంతో జిల్లా వ్యాప్తంగా ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

# అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి శాలువాతో ఘనంగా సన్మానం..!

**పాలేరు (సింగిడి)** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి నేలకొం డపల్లి ముజ్జుగూడెం రోడ్డులో గల బౌద్ధ స్తూపంలో బీహార్ రాష్ట్రం బుద్ధగయకు చెందిన బౌద్ధ బిక్షువు బుద్ధభూమి చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది. బుద్ధుడు యొక్క చరిత్ర, బౌద్ధ స్తూపం యొక్క చరిత్ర దివ్య మూర్తి అనర్గళంగా చెప్పడాన్ని చూసి ఈ సన్మానం చేస్తున్నట్లు బౌద్ధ భిక్షువు బుద్ధ భూమి తెలియజేశారు. దివ్య మూర్తి లాంటి వ్యక్తులు సమాజా నికి అవసరమని బౌద్ధ బిక్షువు తెలియజేశారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 121 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, రిహాబిలేషన్ ఆఫ్ బుద్ధ సొసైటీ వ్యవస్థాపకులు కట్టుకోల వెంకటేశ్వర్లు, వడ్లమూడి



శ్రీనివాసరావు, పగిడి కత్తుల శ్రీనివాసరావు, బద్రి, రాకేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో సైన్స్ దినోత్సవం.



**ధర్మారం (సింగిడి) :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు మండల కేంద్ర ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి షీలా ప్రారంభించారు. విద్యార్థులు సైన్స్ ఎక్స్ బిట్స్ ను ప్రదర్శించారు పాఠశాల సైన్స్ ప్రధాన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు ప్రదర్శనలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలి

**జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు.!**



**పాలేరు (సింగిడి) :** పారిశుద్ధ్యం పట్ల అధికారులు అప్రమ తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు సూచించారు. నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం లో శనివారం పంచాయతీ కార్యదర్శులతో జూమ్ మీటింగ్ ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులలో మాజీ సర్పంచ్లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను నిబంధనల మేరకు ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు ! వ్యక్తిగత. ఇతరత్రా) "కారణాలతో బిల్లులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ల శిక్షణ తరగతులలో వాటికి సంబంధించిన వివరాలను తెలియజేశామని అన్నారు.నిబంధనల మేరకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆయా ఎంపీడీవో లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. వీధి కుక్కల పట్ల కార్యదర్శులు అప్రమతంగా ఉండాలన్నారు. వారంలో జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కలను పట్టించి సూదూర ప్రాంతాల లో వదిలేయాలని సూచించారు. తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా యాక్షన్ ప్లాన్ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి, నేలకొండపల్లి ఎంపీడీఓ. యం.యర్రయ్య ఉన్నారు.

## నూతన సంవత్సర గోడ క్యాలెండర్‌ను ఆవిష్కరణ తహాశీల్దార్



**కల్వకుర్తి, (సింగిడి) :** టీఎస్ సీపీఎస్ ఏయు నూతన సంవత్సర గోడ క్యాలెండరు ను కల్వకుర్తి తాహాశీల్దార్ ఇబ్రహీం చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి నర్సింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా నూతన పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన సిపిఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే వైద్య సహాయాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే డి ఏ ను విడతల వారిగా కాకుండా ఒకేసారి చెల్లించాలన్నారు. రానున్న రెండు సంవత్సరాలలో సమస్యలను పరిష్కారం చేయకపోతే దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పిలుపు నిచ్చారు. మొదటగా టీఎస్ సీపీఎస్ ఈయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజేందర్ ప్రధాన కార్యదర్శి కలిమి చెర్ల రాఘవేందర్ డిటి అనిత, శంకర్,మహేష్ విజయ్, సందీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జెడ్పీ సీఈఓ



**భీమదేవరపల్లి, (సింగిడి)** హనుమకొండ జిల్లా పరిషత్ సీఈఓ శేషాద్రి శనివారం భీమదేవరపల్లి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
అనంతరం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులకు విధులు, బాధ్యతలు, గ్రామాభివృద్ధిలో వారి పాత్రపై పలు సూచనలు చేశారు. ప్రజల సమస్యలను సమర్థంగా పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సీఈఓ శేషాద్రి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. గ్రామస్థాయిలో పారదర్శక పాలనకు వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.

## అమరచింత మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేయండి



**అమరచింత, (సింగిడి) :** అమరచింత మునిసిపాలిటీ పూర్వ అభివృద్ధికై నూతన పాలకమండలి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ హైకోర్టు సీనియర్ న్యాయవాది దేశాయ్ ప్రకాశ్ రెడ్డి నూతన పాలక మండలి కోరారు. శనివారం అమరచింతలోని దేశాయి ప్రకాష్ రెడ్డి నివాసంలో మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్ వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ కలిసి పూల మొక్కను అందజేశారు ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి కోసం పనిచేయాలని దేశాయి ప్రకాష్ రెడ్డి సూచించారు. మున్సిపల్ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించాలని నూతనంగా ఎన్నుకోబడిన చైర్పర్సన్ జింక సువర్ణ రవి వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ కోరడంతో ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నాయకులు జింక రవి మహిపాల్, కారేడి లక్ష్మి కాంత్ రెడ్డి పోతు శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కల్వకుర్తి, (సింగిడి)** జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో శనివారం ఘనంగా జరిగాయి, పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచన ప్రతిభతో విజ్ఞాన పరమైన సైన్స్ గణిత ఆవిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. చిన్ననాటి నుంచే ఒక లక్ష్యం ఏర్పరచుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సందీప్, రాజు, అంజన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
27-6-2026

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**కమలాపూర్ (సింగిడి):** విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణిం చాలని కాజిపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన సి ఎం కప్‌మండల స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కబడ్డీ మర్రిపల్లి గూడెం మొదటి స్థానం, కానిపర్తి రెండవ స్థానం, ఖో ఖో మొదటి స్థానం కమలాపూర్, రెండవ స్థానంగూడూరు లు నిలిచాయి. ఈ సందర్భంగా ఏ సి పి మాట్లాడుతూ విద్యార్థులుఇంతటితోనే ఆగిపోకుండా జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో కూడా గెలుపొంది మండలానికి మంచి పేరుప్రతిష్టలు, వారి కుటుంబానికి కూడా మంచి పేరు తేవాలన్నారు. క్రీడలలో రాణించ డం వలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాలలో సైతం లబ్ధి పొందవచ్చని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, ప్రతిఒక్కరూ ఏదో ఒక క్రీడలో నిష్ణాతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న ప్రతిఒక్కరిని, దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి జి బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటమ్ ఝాన్సీరవీందర్, కమలాపూర్ గూడూరు సర్పంచ్‌లు పబ్బు సతీష్, బండివనజ కళాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎస్సై మధు, ఎం జె పి ప్రిన్సిపాల్ లురవిందర్, కవిత, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, చైతన్య, పి డికృష్ణమూర్తి, పి ఈ టి లు రాజు, కిరణ్, నాగరాజు, స్వప్న, సంగీత, విష్ణు ప్రియ, లక్ష్మి , పలు గ్రామాల క్రీడాకారులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన హర్షద్ గఫూర్



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):** వనపర్తి పట్టణంలోని 3వ వార్డుకుచెందిన మైనారిటీ నాయకుడు హర్షద్ అహ్మద్, 17వ వార్డుకు చెందిన గఫూర్‌లు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి నిరంజన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. ఈసందర్భంగా హర్షద్ అహ్మద్, గఫూర్ లు మాట్లాడుతూ సమాచార లోపంవల్ల గతంలోకాంగ్రెస్ పార్టీలో చేరామని, నేడు సొంత గూటికి చేరుకున్నందుకు సంతోషంగాఉందని చెప్పారు. నిరంజన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, గంధం బాలపీరు, జహంగీర్, గులాం ఖాదర్ ఖాన్, మక్బూల్, ఇమ్రాన్, నీలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కల్పించే గ్రామస్థాయి సమావేశం





**మధిర, (సింగిడి):** భారత వరి పరిశోధనా సంస్థ, హైదరాబాద్, ఎస్‌బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న నేరుగా విత్తిన వరి (డిఎస్ఆర్) ప్రాజెక్టు కింద, రైతులకు అవగాహన కల్పించే గ్రామస్థాయి సమావేశం ఖమ్మం జిల్లా, మధిర మండలం, మడుపల్లి, చిలుకూరు గ్రామంలో కెవికె వైరా సహకారంతో నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్‌బిఐ-డిఎస్ఆర్ ప్రాజెక్టుకు చెందిన రీసెర్చ్ అసోసియేట్ డా. ఎస్ కవి రాజు నేరుగా విత్తిన వరి సాగులో భూమి తయారీ, విత్తన మోతాదు, కలుపు నియంత్రణ, పోషకాల నిర్వహణ, నీటి యాజమాన్యం, యాంత్రికరణ ప్రాధాన్యత, ఖర్చు తగ్గించే శాస్త్రీయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. డిఎస్ఆర్ విధానంతో సాగు వ్యయాలు తగ్గి, నీటి వినియోగం తగ్గడంతో పాటు, దిగుబడులు నిలకడగా ఉండి రైతుల నికర ఆదాయం పెరుగుతుందని ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మడుపల్లి , చిలుకూరు గ్రామాలలో ఎక్కువగా వరిని ఎక్కువగా నాటు వేసే పద్ధతిలో సాగు చేస్తున్నారని, దానివల్ల కూలీ కొరత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, ఈ వెదజల్లే పద్ధతిలో వారిని సాగు చేసుకోవడం ద్వారా రైతులకు అధిక లాభాలు రావచ్చని చెప్పారు. సిద్ధార్థ (ప్రాజెక్టు వైపి) కూడా పాల్గొని, ప్రాజెక్టు అమలు విధానం, రైతులకు అందిస్తున్న క్షేత్రస్థాయి సాంకేతిక సహాయం పై వివరించారు. ఎస్బిఐ ఫౌండేషన్ సిఎస్ఆర్ ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న శిక్షణలు, ఇన్పుట్ మద్దతుతో వరి సాగు మరింత సుస్థిరంగా మారుతుందని నిర్వాహకులు తెలిపారు.

## మూగజీవుల పట్ల కరుణతో వ్యవహరించాలి
### వరంగల్ జెడీ డా. ఎం. బాలకృష్ణ



**నర్సంపేట (సింగిడి):** వీధుల్లో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు, గేదెలు, పక్షులు వంటి మూగ జీవుల పట్ల కరుణతో వ్యవహరించాలని వరంగల్ జెడీ డా. ఎం. బాలకృష్ణ అన్నారు. జంతు సంరక్షణ పక్షోత్సవాలలో బాగంగా జంతు హింస నివారణ సంఘం వరంగల్ జిల్లా తరుపున ఖానాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పశువుల హాస్పిటల్ వరకు విద్యార్థిని, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెట ర్నరీ ఆసుపత్రి వద్ద వెటర్నరీ వైద్యాధికారి డా. శ్రీలక్ష్మి కుక్కలకు ఉచితంగా రేబీస్ టీకాలు వేశారు. ముఖ్యఅతిధిగా హజరైన వరంగల్ జెడీ డా. ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ భూమిపై అవతరించిన జీవులు ఆహారం అన్వేషణలో వాటిని అనుసరించి నేర్చుకున్న మానవుడు కాలక్ర మేణ నాగరికత అలవర్చుకుని నగరీకరణవైపు అడుగులువేసాడు. ఈ క్రమంలో మానవుడు ప్రకృతి అందులో నివసించే జంతుజాలం క్రమేణా అంతరించడానికి కారణమవుతున్నాడన్నారు కొండలు, సరస్సులు, నదులు, సముద్రాలు, అడవులు చివరికి హిమఖండాలను కూడా నాశనం చేస్తూ ప్రకృతి వైపరీత్యాలకు కారణం అవుతున్నాడు. జీవించే ఆవాసాలు కోల్పోయి వేలసంఖ్యలో జీవజాలం కనుమరుగయ్యాయన్నారు. ప్రకృతిలో జీవిస్తూ ప్రకృతిని సంరక్షించే జీవజాలం అంతరించడంతో ప్రకృతి తన సమతుల్యత కోల్పోయి అనేక వైపరిత్యాలకు దారితీస్తున్నది. మానవ తప్పిదాలకు జంతుజాలం కూడ వేగంగా తమ ఉనికిని కోల్పోతున్నాయన్నారు. భూమిపై జీవించే జీవరాశులకు హాని తలపెట్టిన నేరమవుతుందన్నారు. ఖానాపురం గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ పక్షులు నివసించే ఆవాసాలైన వృక్షాలను నరకరాదని వాటికి అందుబాటులో నీటి తొట్టీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సంపేట ఏడీ డా. బీఎన్‌రెడ్డి, భాంజీపేట డా. ఎం. వింధ్య, మేడపల్లి డా. బి సురేష్, ఉప్పరపెల్లి డా. రాధిక, ఖానాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి కుమారస్వామి, ఖానాపురం పంచాయతీ కార్యదర్శి సుప్రజా , ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు, వెటర్నరీ స్టాఫ్ ఎండీ. ఇసాక్, సాయి విశ్వనాథ్ , మజీద్, అన్వేష్, మండల గోపాల మిత్రులు లక్ష్మీనారాయణ, నరసింహచారి, ఉపాధ్యాయులు, రైతులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలన్నింటిలో
# అత్యధిక స్థానాలు గెలుస్తాం
## రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకుపోతాం
### మధిర శాసనసభ్యుని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**మధిర, (సింగిడి):** రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ అన్నింటిలోనూ అత్యధిక స్థానాలు గెలుస్తామని, అభివృద్ధిని ముందుకు తీసుకుపోతామని, ఎమ్మెల్యేలు అందరూ మునిసిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని, నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశామని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, మా క్యాబినెట్ అంతా ఉమ్మడి కుటుంబం లాగా పనిచేస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు మా అందరి లక్ష్యం అని వివరించడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పడం జరిగింది. ప్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2017 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశాం అని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి దేశంలో లేరు కాబట్టి మున్సిపల్ ఎన్నికల నేప థ్యంలో నాకు కొన్ని సూచనలు చేశారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారు ఆ విషయాలను ముఖ్యమంత్రిని వివరిం చాను. ప్రజాభవన్‌లో మంత్రుల భేటీ పై కొందరు పిచ్చి భ్రమ్మలో ఉండి, పిచ్చి రాతలు రాస్తున్నారని, మంత్రులు డిప్యూటీ సీఎం కలవకపోతే రాసే వారితో ను, చూపించే వారితో కలుస్తారా అని ప్రశ్నించారు?

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇల్లందులపాడు సీనియర్ నేతలు



**మధిర, (సింగిడి):** బుధవారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఇల్లందులపాడు సీనియర్ నేతలు చావా సత్యం, వారి అల్లుడు సూర్యదేవర శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో చేరడమైనది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెరుకూరి నాగార్జున, సామినేని రామనాథం, మిరియాల రమణ, సూర్యదేవర కోటేశ్వరరావు, డేవిడ్, కర్లపూడి వాసు, కరివేద సుధాకర్, తన్నీరు రామకృష్ణ, బి వి ఆర్, తదితరులు పాల్గొన్నారు.

### మధిర మున్సిపాలిటీ పరిధిలో
## సీఎం కప్పు పోటీలు

**మధిర, (సింగిడి):** మధిర మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మధిర, మడుపల్లి, అంబారుపేట, ఇల్లందులపాడు గ్రామాలకు చెందిన క్రీడాకారులకు ఈనెల 29వ తారీఖున సీఎం కప్పు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఆధార్ కార్డు జిరాక్స్ రిజిస్ట్రేషన్ ఫామ్ తో ఉదయ9 గంటలకు టివిఎం స్కూల్లో హాజరుకావలెను మధిర మున్సిపాలిటీ పరిధిలో సీఎం కప్పు పోటీలు నిర్వహించి సెలెక్ట్ అయిన క్రీడాకారులను సీఎం కప్ మధుర నియోజకవర్గస్థాయికి సెలెక్ట్ చేయబడును. మధిర మండల క్లస్టర్ స్థాయి పోటీలు ఈనెల 31 వ తారీఖున మధిర ఇండోర్ స్టేడియం నందు నిర్వహించబడు నని మధిర మున్సిపల్ కమిషనర్ మరియు మధిరమండల విద్యాశాఖ అధికారి తెలియజేయడం జరిగింది.

### కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన
## మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు



**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందించారు. అనంతరం ఇరువురు సమావేశమై, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను చర్చించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, ఏసిపి





**ఆర్మూర్, (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారుల ఆదేశాలమేరకు ఆర్మూర్ డివిజన్‌పరిధిలో నేటినుండి ప్రారంభమైన మున్సి పల్ ఎన్నికల నామినేషన్లు జరుగుతున్న నేపథ్యం లో బుధవారం జిల్లాఅదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆర్మూర్ పట్టణ కేం ద్రంలో గల ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశా లలో ఏర్పాటుచేసిన మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను కేంద్రాలను, బాల్కొండ నియోజక వర్గంలోని భీంగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆయా మున్సి పాలిటీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. అధి కారులు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేం ద్రాలను, ఓటర్లు ఓటు వేసే కేంద్రాలను క్షుణంగా సందర్శించి పరిశీ లించారు. మున్సిపల్ ఎన్నిక లలో ఆర్ఓఆర్లను, ఎన్నికల అధికారులను నియ మించడం జరిగిందని, వారి పనితీరును సైతం పరిశీలించి, నామినేషన్ కేంద్రాల వద్ద, ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన వస తులను, అక్కడి వాతావరణం ను సైతం జిల్లా అదనపు కలెక్టర్, ఆర్మూర్ ఏసిపి, ఆర్మూర్ సీఐ సత్యనారాయణగౌడ్, భీంగల్ సీఐ. సత్యనారా యణలు సైతం సందర్శించి పరిశీలించారు. ఆర్మూర్ భీంగల్ మున్సిపల్‌లో నామినేషన్ దరఖా స్తుల స్వీకరణను సైతం పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. మొదటిరోజు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రారం భమైన నేపథ్యంలో బోధన్‌లో, ఆర్మూర్ పట్ట ణంలో, భీంగల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన కేంద్రాలను సందర్శించి పరి శీలించడం జరిగిందన్నారు. ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, 31న స్క్రూటీ నిర్వహించడం జరుగుతుందని, నామినే షన్లు వేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు ఎన్ని కల నిబంధనల మేరకు ముగ్గురు లేదా ఐదుగురి ని మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగు తుంద న్నారు. అంతేకాకుండా నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ కేంద్రాలకు 100మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయడం జరుగుతుంద న్నారు. పోలింగ్ కేంద్రాల, నామినేషన్ స్వీకరణల వద్ద, అన్ని వార్డుల వద్ద ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు ఉపయో గించుకునేలా, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా మున్సిపల్ ఎన్నికల కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బలగా లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా, స్క్రూటీల సందర్భంగా, ఓటింగ్‌రోజున, కౌంటింగ్ రోజున ప్రశాంతంగా ఓటింగ్ కౌంటింగ్ జరిగేలా ఆయా మున్సిపల్ పరిధిలోని ప్రజలు, నాయకులు అధికా రులకు సహకరించాలన్నారు. ఓటర్లకు ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద, కౌంటింగ్ వద్ద ఎలాంటి ఇబ్బందులు ఓటర్లకు, అధికారులకు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. వీరివెంట అధికారులు, పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య



**మిర్యాలగూడ (సింగిడి)::** అక్రమ సంబంధానికి అడ్డుగాఉన్నాడని భార్య ప్రియు డితో కలిసి భర్తను హతమార్చిన దారుణ సం ఘటన మిర్యాలగూడ డివిజన్ మాడ్గులపల్లి మండలం సీత్యతండ గ్రామంలో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన ప్రకారం సంఘ టన వివరాలు ఇలా ఉన్నాయి. సీత్యతండ గ్రామపంచాయతీకి చెందిన రమావత్ రవి(32) వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రవి భార్య రమావత్ లక్ష్మి వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో విషయం తెలిసిన భర్త రవి పలుమార్లు మందలించాడు. అయినప్పటికీ భార్య ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగు తుండేవి. ఈ క్రమంలోనే తల్లిదండ్రుల వద్ద ఉన్న తన భార్య దగ్గరకు వెళ్లగా మంగళ వారం భార్యభర్తల మధ్య గొడవ జరిగి రవి రాత్రి తిరిగి సీత్యతండకు రావడం జరిగింది. దీనిని మనసులో పెట్టుకున్న రవి భార్య లక్ష్మి తన అక్రమ సంబంధానికి ఎప్పుడు అడ్డుగానే ఉంటాడని భావనతో ప్రియుడుతో కలిసి అర్ధ రాత్రి సీత్యతండ గ్రామంలోని తన నివా సంలో నిద్రిస్తున్న భర్తను ప్రియుడితో కలిసి హతమార్చింది. అనంతరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ లో పోలీసుల ముందు లొంగిపోయింది. మృతుడి తండ్రి రమావత్ లక్ష్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శవ పంచనామా చేసి పోస్టు మార్టం నిమిత్తం శవాన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. మృతునికి రమావత్ ప్రేమ్ కుమార్, రమావత్ రాంబాబు ఇద్దరు కుమారులు న్నారు. అక్రమ సంబంధం పెట్టుకొని ప్రియు డితో కలిసి అభంశుభం తెలియని రమావత్ రవిని దారుణంగా హతమార్చిన నిందితు లను కఠినంగా శిక్షించాలని తండ వాసులు డిమాండ్ చేశారు. మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ రాయరపు ఉమాదేవి వెంకన్న, ఉప సర్పంచ్ సైదా నాయక్, మాజీ సర్పంచ్ రమావత్ సుధాకర్, వాంకుడోతు శ్రీనునా యక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సల్కునూరు, వేములపల్లి, మాజీ చైర్మన్లు గడ్డం స్పురధరెడ్డి, జేరిపోతుల రాములు గౌడ్, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, సహకార సంఘం సీఈఓ ఆకిటి నరేష్, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

# వన్యప్రాణులకు ఎలాంటి హాని చేయకూడదు
### జిల్లా కలెక్టర్ కె. హరిత




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి):** : జిల్లాలోని వన్యప్రాణులకు ఎలాంటి హాని చేయకూడదని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం జిల్లా కేం ద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్, పశుసంవర్ధక శాఖల అధికారులతో వన్యప్రాణి చట్టంపై నిర్వహిం చిన వర్క్ షాప్ కార్యక్రమానికి ఎస్పి నితికా పంత్, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డివి జన్ అటవీ అధికారి అప్పయ్య లతో కలిసి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్యప్రాణులకు ఎలాంటిహాని తలపెట్టకుం డా పటిష్టమైనచర్యలు తీసుకోవాలన్నారు. పశువులు, జంతువులు పశుగ్రాసం కొరకు అడవి మధ్యలోకి వెళ్లడంవలన వన్య ప్రాణుల దాడికి గురవుతున్నాయని, వాటి పశుగ్రాసం కొరకు అటవీశాఖ, గ్రామీణ అభివృద్ధి, పశుసంవర్ధకశాఖల ఆధ్వర్యంలో అటవీ భూమిలో పశుగ్రాసం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ కు విద్యుత్ తీగలను అమర్చడం ద్వారా అటవీ జంతు వులే కాకుండా రైతులు మృతి చెందిన సంద ర్భాలున్నాయని, ఈ ప్రమాదాలను నివారిం చాలన్నారు. జిల్లాలోని భూభాగంలో54 శాతం అడవి విస్తరించి ఉందని, ఈ ప్రాంతాన్ని రక్షించుకోవడం బాధ్యతగా తీసు కోవాలని తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ వైల్డ్ లైఫ్ టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తామని, వన్యప్రాణి వేట, స్మగ్లింగ్ జరగ కుండాఅటవీ శాఖ, పోలీస్‌శాఖల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా అటవీశాఖ అధికారి పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వన్యప్రాణి చట్టంపై వివరిం చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధి కారి వెంకటి, ఉద్యానవన అధికారి నదీమ్ అటవీ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

## జటావాత్ కమ్లి చిరస్మరణ్య



**మహేశ్వరం, (సింగిడి)::** తల్లితనానికి నిలువెత్తు ప్రతీకగా గిరిజన గడ్డపై చెరిగిపోని జ్ఞాపకంగిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మహత్తర మహిళ జటావాత్ కమ్లి అని మైసిగండి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ కొనియాడారు. బుధవారం కమ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రద్ధాంజలి సభలో వారు మాట్లాడుతూ... జటావాత్ కమ్లి జీవితం ఒక వ్యక్తిగత గాథ కాదు, గిరిజన సమాజానికి స్ఫూర్తినిచ్చే ఉద్యమ చరిత్ర అని పేర్కొన్నారు. తల్లితనం అంటే కేవలం కుటుంబ పరిమితుల్లో ముడిపడి ఉండేది కాదని, అది ఒక సంస్కృతి, ఒక త్యాగం, ఒక నిరంతర పోరాటమని తెలిపారు. అలాంటి తల్లితనానికి ప్రతిరూపంగా నిలిచిన మహిళే జటావాత్ కమ్లి అని స్పష్టం చేశారు. పల్లె గడ్డపై పుట్టి, అడవుల నడుమ పెరిగిన కమ్లి... కష్టాలను తన శక్తిగా మార్చుకుని జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కొందని గుర్తు చేశారు. ఆకలి, పేదరికం, అన్యాయం వంటి ఎన్నో సమస్యలు ఎదురైనా ఆమె ఎప్పుడూ వెనకడుగు వేయలేదని, అదే ఆమె వ్యక్తిత్వానికి అసలైన ఆభరణమని వక్తలు పేర్కొన్నారు. తన కుటుంబానికే కాదు, మొత్తం గిరిజన సమాజానికే తల్లిగా నిలిచి సేవ చేసిన అరుదైన మహిళ కమ్లి అని కొనియాడారు. పిల్లల చదువు, మహిళల గౌరవం, గిరిజనుల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిన సేవే ఆమెను ప్రత్యేకంగా నిలిపిందని తెలిపారు. ఎవరు సహాయం కోరినా "నాది కాదు... మనదే" అని స్పందించే విశాల హృదయం కమ్లి సొంతమని అన్నారు. జటావాత్ కమ్లి జీవితం ప్రతి ఒక్కరికీ ఒక పాఠమని, త్యాగం అంటే ఏమిటో, సేవ అంటే ఎలా ఉండాలో, తల్లితనం ఎంత గొప్పదో మౌనంగా బోధించిందని సభలో పాల్గొన్నవారు భావోద్వేగంగా చెప్పారు. కాలం ఎంత ముందుకు సాగినా, తరాలు మారినా జటావాత్ కమ్లి పేరు గిరిజన గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆమె చూపిన సేవా మార్గం నేటి యువతకు దిశానిర్దేశంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కమ్లి లేరు...కానీ ఆమె ఆలోచనలు, ఆశయాలు, సేవా స్ఫూర్తి మాత్రం ఎప్పటికీ మన మధ్యే ఉంటాయి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు, స్నేహితులు అభిమానులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబానగర్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం




**ఆర్మూర్, (సింగిడి)::** ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ శ్రీరామ్ సుమలత అరవింద్ అన్నారు. బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని బాబానగర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని కళాశాల కరస్పాండెంట్ వెంకట కిషన్, ప్రిన్సిపల్ సురేఖ, గ్రామ వీడిసి అధ్యక్షుడు రవీందర్, గ్రామ సర్పంచ్, ప్రోగ్రాం కోఆ-ర్డినేటర్‌లు కలిసి ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీరామ్ సుమలత అరవింద, వీడీసీ అధ్యక్షుడు రవీందర్, మాట్లాడుతూ, గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేయడం చాలా అభినంద నీయమని అన్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ, వీడీసీ తరఫున ముందుండి అన్ని విధాలుగా సహాయ సహకరిస్తామని ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంజీవ్ కుమార్, మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మొదటి రోజు కళాశాల వాలంటీర్‌లు యుపిఎస్ పాఠశాలలో పెరిగిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు.

# ఎడిటోరియల్

Editorial

## వెనిజువెలా విలయం!

పర్యావరణ విధ్వంసం కూడా భూకంపాలకు కారణమై ఉండొచ్చని నిపుణులు కొందరు అభిప్రాయ పడుతున్నారు. జాపన్ భూకంపాలకు నిలయం. అయితే ఇప్పుడు వెనిజువెలాలో జరిగిన భూకంప విలయం అంతా ఇంతా కాదు. ఏకకాలంలో పలు దేశాల్లో భూకంపాలు ఆందోళనకు గురిచేశాయి. ఇవి మానవులకు హెచ్చరిక కావాలి. వెనెజువెలాలో సంభవించిన రెండు భారీ భూకంపాలు అక్కడి ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఒక్క నిమిషం వ్యవధిలో రెండు తీవ్ర భూకంపాలు రావడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇకపోతే లాటిన్ అమెరికా దేశం వెనెజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విలయంలో మృతులు అంతకంత కూ పెరుగుతుండగా గల్లంతైన వారి సంఖ్య వేలల్లో ఉండటం విచారకరం. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4300 మంది గాయపడి నట్లు తెలిపింది. భవన శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నట్లు పేర్కొంది. ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది జాడ తెలియరాలేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెనెజువెలా రాజధాని కారకాస్ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయి. అయితే, అత్యంత తీవ్రంగా ప్రభావితమైన లా గువేరాలో మాత్రం పరిస్థితి దయనీయంగా ఉంది. భూకంపం ధాటికి ఈ తీర నగరం అతలాకుత లమైంది.ఇక్కడ 100కు పైగా భవనాలు నేలమట్టమైనట్లు సహాయక చర్యల్లో పాల్గొన్న ఐరాస ప్రతినిధులు వెల్లడించారు. వీటి కింద చిక్కుకున్నవారిని గుర్తించడం కూడా కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. శిథిలాలను తొలగించడానికి చాలా సమయం పడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా శిథిలాల దిబ్బగా మారినట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. భూకంపం నేపథ్యంలో సామాజిక మాధ్యమా లపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ఐరాస ప్రతినిధులు వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియాతో ప్రజలు కీలక సమాచారాన్ని వేగంగా తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం సానుకూ లంగా స్పందించడంతో వెనెజువెలా పౌరులకు 'ఎక్స్' అందుబాటులోకి వచ్చింది. 2024లో మదురో అధికారంలో ఉన్నప్పుడు ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌ను నిషేధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ క్లిష్ట సమయంలో వెనెజువెలాను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకు వస్తున్నాయి. 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని అందిస్తామని అమెరికా ప్రకటించింది. దీన్ని తరలించేందుకు ఇప్పటికే రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసింది. స్పెయిన్,జర్మనీ,ఫ్రాన్స్, స్విట్జర్లాండ్,నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు కూడా సహాయక సిబ్బంది, వైద్య సిబ్బంది, మానవతా సాయం అందించేందుకు సిద్ధమయ్యాయి. ఈ భూకంపాల ప్రభావం భారత్‌పై కూడా తీవ్రంగా పడనుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల వాణిజ్యపరంగా ఆదేశంతో పలు ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు దెబ్బతిన్న వెనిజువెలాతో మనకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో వెనెజువెలా నుంచి భారత్ చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో భారత చమురు శుద్ధి సంస్థలు ఇటీవల వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచాయి. ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ప్రధాన చమురు సరఫరాదారుల్లో ఒకటిగా వెనెజువెలా ఎదిగింది. ఈ పరిస్థితుల్లో భూకంపం వల్ల అక్కడి ఎగుమతి వ్యవస్థకు అంతరాయం కలిగితే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భూ÷ఔకంపం కారణంగా వెనెజువెలా నౌకాశ్రయాల కార్యకలాపాలు దెబ్బతినడం, విద్యుత్ అంతరాయాలు, రవాణా వ్యవస్థలో సమస్యలు, అత్యవసర ఆంక్షలు అమలులోకి రావడం వల్ల చమురు ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియంలు, నౌకల నిరీక్షణ వ్యయాలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్‌కు వెనెజువెలా చమురు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు ఉన్నాయి. భూకంప ప్రభావం ఎక్కువకాలం కొనసాగితే ఆ పెట్టుబడుల నిర్వహణ, ఉత్పత్తి కార్యకలా పాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే వెనిజువెలా కోలుకుంటేనే మళ్లీ వ్యాపార కార్యకలాపాలు ముమ్మరం కానున్నాయి. అందువల్ల అప్పటి వరకు భారత్ వ్యాపారాలకు దెబ్బగానే భావించాలి.

### చిన్నారుల చేతుల్లో మొబైల్...

## భవిష్యత్తుపై పెరుగుతున్న ముప్పు

ఒకప్పుడు చిన్నారులు ఆడుకోవడానికి బయటకు వెళ్లేవారు. మట్టిలో ఆడుతూ, స్నేహితులతో మాట్లాడుతూ, ప్రకృతిని గమనిస్తూ ఎదిగేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. చేతిలో మొబైల్ ఫోన్... కళ్ల ముందు రీల్స్... చెవుల్లో శబ్దాలు... ఇదే చాలామంది పిల్లల రోజువారీ ప్రపంచంగా మారుతోంది. మొబైల్ ఫోన్ ఒక అద్భుతమైన సాంకేతిక సాధనం. విద్య, సమాచారం, సృజనాత్మకతకు ఇది ఉపయోగపడుతుంది. కానీ చిన్న వయసులో నియంత్రణ లేకుండా వాడితే అదే పరికరం పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి పెద్ద సవాలుగా మారుతుంది.



**ఆరోగ్యంపై ప్రభావం**

- అధికంగా మొబైల్ చూడటం వల్ల పిల్లల్లో అనేక సమస్యలు కనిపిస్తున్నాయి.
- కళ్లపై ఒత్తిడి, చూపు సమస్యలు పెరగడం
- నిద్ర సమయం తగ్గడం, నిద్ర నాణ్యత పడిపోవడం
- శారీరక కదలికలు తగ్గి ఊబకాయం వచ్చే అవకాశం
- మెడ, వెన్నెముక సమస్యలు
- ఏకాగ్రత తగ్గడం, చదువుపై ఆసక్తి తగ్గడం
- ముఖ్యంగా రాత్రి వేళల్లో స్క్రీన్ చూడటం వల్లపిల్లల నిద్ర అలవాట్లు దెబ్బతింటాయి. నిద్రలో లోపం వారి ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది.

**మానసిక ప్రభావం మరింత ఆందోళనకరం**

రీల్స్, చిన్న వీడియోలు పిల్లల మెదడుకు వేగంగా మారే వినోదాన్ని అలవాటు చేస్తాయి. కొద్దిసేపు కూడా ఖాళీగా ఉండలేకపోవడం, ఓపిక తగ్గడం, కోపం పెరగడం వంటి మార్పులు కొందరిలో కనిపించవచ్చు. "మొబైల్ లేకపోతే భోజనం చేయను" అనే స్థితికి పిల్లలు చేరడం తల్లిదండ్రులకు ఒక హెచ్చరిక. భోజనం, ఆట, చదువు అన్నింటికీ మొబైల్ తప్పనిసరి అనే అలవాటు భవిష్యత్తులో ఆధారపడే స్వభావాన్ని పెంచుతుంది.

**ఇది సీరియస్ సమస్యా? లేక సాధారణమా?**

ఇది తేలికగా తీసుకునే విషయం కాదు. అదే సమయంలో మొబైల్ ఫోన్‌ను పూర్తిగా శత్రువుగా చూడాల్సిన అవసరం కూడా లేదు. సమస్య పరికరంలో కాదు... దాని వినియోగంలో ఉంది. మొబైల్‌ను జ్ఞానం కోసం ఉపయోగించే పిల్లవాడు ఎదుగుతాడు. మొబైల్‌లోనే ప్రపంచాన్ని వెతికే పిల్లవాడు అనేక అనుభవాలను కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

**ప్రభుత్వాలు ఏం చేయాలి?**

- ఈ సమస్యను కేవలం కుటుంబాల బాధ్యతగా వదిలేయకుండా ప్రభుత్వాలు కూడా చర్యలు తీసుకోవాలి.
- పాఠశాలల్లో డిజిటల్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- చిన్నారుల కోసం స్క్రీన్ టైమ్ మార్గదర్శకాలు రూపొందించాలి
- తల్లిదండ్రులకు డిజిటల్ పేరెంటింగ్‌పై శిక్షణ ఇవ్వాలి
- పిల్లలకు క్రీడలు, పుస్తక పఠనం, కళలు వంటి ప్రత్యామ్నాయ కార్యక్రమాలు పెంచాలి
- సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పిల్లల రక్షణకు కఠిన నిబంధనలు అమలు చేయాలి.

**తల్లిదండ్రుల పాత్ర కీలకం**


పిల్లలకు మొబైల్ ఇవ్వడం తప్పు కాదు. కానీ మొబైల్ ఇచ్చి బాధ్యత నుంచి తప్పుకోవడం సమస్య. పిల్లలతో మాట్లాడటం, కలిసి ఆడటం, కథలు చెప్పడం, వారి ఆసక్తులను ప్రోత్సహించడం చాలా అవసరం. భవిష్యత్తు తరాల ఆరోగ్యం కేవలం ఆసుపత్రుల్లో కాదు... ఈరోజు ఇంట్లో పిల్లల చేతుల్లో ఉన్న మొబైల్ వినియోగంతో కూడా నిర్ణయించబడుతుంది. సాంకేతికత మన సేవకుడిగా ఉండాలి... మన పిల్లల యజమానిగా మారకూడదు.



**ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9440287170.**

### సాహితీవేత్తలకు మార్గదర్శకుడు

## బంకించంద్రుడు



### నేడు బంకించంద్ర ఛటర్జీ జయంతి

బంకిం చంద్ర చటోపాధ్యాయ పేరు తెలియని భారతీయుడు ఉండడు అంటే అతిశయోక్తి కాదు. వందేమాతరం గీత రచయితగా ఆయన యావత్భారతానికి సుపరిచితులే. ఆయన రచయిత, కవి, పాత్రికేయుడు. ఆయన వందే మాతరం మొదట సంస్కృత స్తోత్రంలో భారత దేశాన్ని మాతృదేవతగా వ్యక్తీకరించారు. ఆ గీతం ద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో కార్యకర్తలను ప్రేరేపించారు.

బంగ్లా భాషలోని అగ్ర రచయితల్లో ఒకరుగా భావించే బంకిం చంద్ర చటోపాధ్యాయ తన రచనలతో కేవలం బంగాలీ సమాజాన్నే కాదు, మొత్తం దేశాన్నే ప్రభావితం చేశారు. ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర చటర్జీ అగ్రగణ్యులలో ఒకరు..ఒక్క బెంగాలీ సాహిత్యాన్నే కాక సమస్త భారతీయ సాహిత్యాలను ఆయన పంతొమిదో శతాబ్ది ఉత్తరార్ధంలో, ఇరవయ్యో పూర్వార్ధంలో అంటే సుమారు ఒక శతాబ్దం పాటు ప్రభావితం చేసారు. ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరాటాలలో, స్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక మహా కవి రచించిన దేశభక్తి గీతం తన జాతి జనులను ఉత్తేజపరిచి, ఉద్యమింప చేసిన సంఘటన, బంకించంద్రుడి విషయంలో లాగ మరొక దేశంలో, మరొక దేశ చరిత్రలో చోటు చేసు కోలేదనేది వాస్తవం. బంకిం చంద్ర చేత ప్రచురితమైన ఆయన తొలి రచన బంగ్లా కాదని, ఆంగ్లమని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. దాని పేరు రాజ్‌మోహన్స్ వైఫ్. ఆయన మొదటి బంగాలీ రచన దుర్గేష్ నందిని. ఆయన ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా భారత దేశంలో ప్రథమ స్వతంత్ర సంగ్రామం జరిగిన 1857లోనే బీఏ ఉత్తీర్ణులు అయ్యారు. బెంగాల్‌లో మొదటగా బి.ఏ డిగ్రీ పొందిన వ్యక్తి ఈయనే కావడం విశేషం. 1869లో ఆయన లా డిగ్రీ అందుకున్నారు. స్వస్థాన వేష భాషల పట్ల గౌరవాభిమానాలు కలవాడు. ఇరవై ఏళ్ళు నిండకముందే 'లలిత ఓ మానస్' అనే కవితా సంపుటి రచించాడు. దుర్గేశ్ నందిని, కపాల కుండల, మృణాళిని, దేవీ చౌధురాణి మున్నగు 15 నవలలు ఆయన రాశారు.

బంకించంద్ర ఛటర్జీ (27 జూన్, 1838 – 8 ఏప్రిల్, 1894) రచన వందేమాతరం గీతాన్ని ఆనంద్ మఠ్ అనే నవల నుండి సంగ్రహించారు. ఈ గీతం భారత స్వతంత్ర సంగ్రామంలో సమర శంఖంగా పనిచేసింది. దేశమంతటా ప్రతిధ్వనించిన నినాద మయింది.

దేశాన్ని మాతృమూర్తిగా సంబోధిస్తూ, దేశభక్తిని ప్రబోధిస్తూ, 'వందేమాతరం' గీత రచన చేసిన ర తర్వాత దానిని 'ఆనంద్‌మఠ్' నవలలో పొందు పరిచారు. ఈ నవల వివిధ భారతీయ భాషలలో నికి అనువదించ బడడం వలన వందేమాతరం గేయం దేశవ్యాప్తంగా ప్రచారాన్ని పొందింది. ఈ గేయాన్ని బహిరంగంగా గానం చేయటాన్ని నాటి ప్రభుత్వం నిషేధించింది. రవీంద్రుడు బాణీకట్టి నిషేధాజ్ఞలను ఉల్లంఘించి 1896 కాంగ్రెస్ సభలలో గానం చేశాడని చెపుతారు.

భారతదేశ స్వాతంత్ర్య ఆకాంక్ష ప్రజల్లో చైతన్య వంత మవుతున్నప్పుడు వందేమాతరం గీతం ఆ చైతన్యాన్ని వేగవంతం చేసింది. సమరోత్సాహాన్ని త్వరితం చేసింది. ఆయన సాహిత్య ప్రతిభ బహు ముఖమైనది. నవలలు, వ్యాసరచన, సాహిత్య విమర్శ, వ్యాఖ్యాన రచనలో బంకించంద్ర చటర్జీ వంగ సాహిత్యంలో కొత్త వరవడి సృష్టించారు. నవలా రచనలో తక్కిన ఆధునిక భారతీయ సాహిత్యాలకు కూడా ఆయనే దారి చూపారు. అంతరాంతరాలలో ఆయనకు పూర్వ భారతీయ సంస్కృతి పట్ల, హిందూ మతాచార విశ్వాసాల పట్ల అభిమానం ఉండేదని సాహిత్యవేత్తల అభిప్రాయం. మానవుడు చేరుకోగల ఉదాత్త శిఖరాలను బంకించంద్రుడి పాత్రలు అధిరోహిస్తాయి. అనూహ్యమైన, మానవాతీతమైన త్యాగాన్ని అయన పాత్రలు ప్రకటిస్తాయి. బంకించంద్రుడిలో మాతృ దేశాభిమానం, దేశ భక్తి అనంతం, అపూర్వం. ఆనంద మఠంలో ఆయన చిత్రించిన పాత్రలు ఎటువంటి త్యాగానికైన, సాహసానికైన ప్రతీకలుగా ఉన్నాయి. ఆయన చారిత్రిక పాత్రలను, పూర్వ చారిత్రిక వైభవ సన్నివేశాలను, సౌందర్య భావకతను, ఆలంబనం చేసుకొని రచనలు సాగించాడు అని కొందరు సాహితీవేత్తల భావన. ఆయన సృష్టించిన స్త్రీ పాత్రలు సాహసం, నిర్భీకత, ప్రణయోద్వేగం, మానవానుభూతుల మధ్య అవి జీవిస్తాయి. అటువంటి స్త్రీ పాత్రలు పురుషులకు ఏమాత్రం తీసిపోరు అని వంగ సాహిత్య విశ్లేషకులు, విమర్శకులు, బంకించంద్ర ఛటో పాధ్యాయను ప్రసంసించారు.

**– రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...**
**9440595494**

## మార్కెట్లోకి అద్దె ప్రేమికులు...

### నయా బిజినెస్!?



**ఒక క్లిక్‌తో ఖండాలు కలుస్తున్నాయి.. ఒక స్వైప్‌తో వేలాది పరిచయాలు ఏర్పడుతున్నాయి. ప్రపంచం ఇప్పుడు హైపర్–కనెక్టెడ్... కానీ మనిషి మనసు హైపర్–లోన్లీ. సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్ విప్లవం భౌగోళిక దూరాలను చెరిపేసినా, హృదయాల మధ్య పెరుగుతున్న అంతరం కొత్త సామాజిక సంక్షోభానికి నాంది పలుకుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క "సోషల్ కనెక్షన్ కమిషన్" అధికారిక నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురిలో ఒకరు ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారు. అంతేకాకుండా, ఒంటరితనం, సామాజిక వేరుపాటు కారణంగా ఏటా సుమారు 9 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది.**

డిజిటల్ ప్రపంచంలో వేలాది కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ, నిజమైన అనుబంధాలు క్రమంగా తగ్గిపోవడంతో 'లోన్‌లినెస్ ఎకానమీ' అనే కొత్త మార్కెట్ శరవేగంగా విస్తరిస్తోంది. ఒకప్పుడు హృదయాలకు సంబంధించిన స్నేహం, సహచర్యం, ఆప్యాయత వంటి విలువలు నేడు గంటల ప్రాతిపదికన ధర నిర్ణయించబడుతూ, గ్లోబల్ మార్కెట్లో వాణిజ్య సేవలుగా మారుతున్నాయి. ఒకప్పుడు దేవుడిచ్చిన బంధాలుగా భావించిన స్థానంలో గంటల లెక్కన డబ్బు చెల్లించి 'అద్దె ప్రేమికులను', 'తాత్కాలిక స్నేహితులను' బుక్ చేసుకునే డిజిటల్ సంస్కృతి అంతర్జాతీయంగా వేగంగా విస్తరిస్తోంది. అనుబంధాలను అనుభూతులుగా కాకుండా సేవలుగా విక్రయించే ధోరణి, ఆధునిక సమాజంలోని భావోద్వేగ సంక్షోభానికి ప్రతిబింబంగా మారుతోంది.

**ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న 'అద్దె బంధాల' పరిశ్రమ**

జపాన్‌లో ప్రసిద్ధి చెందిన 'ఫ్యామిలీ రొమాన్స్' వంటి సంస్థలు వివాహాలు, కుటుంబ వేడుకలు, సామాజిక కార్యక్రమాల కోసం తాత్కాలిక కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల పాత్రలను అందిస్తూ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాల్లో 'రెంట్ ఎ ఫ్రెండ్', 'కాంపానియన్ సర్వీసెస్', 'ఫ్రెండ్ ఫర్ హైర్' తరహా సేవలు వేగంగా విస్తరిస్తున్నాయి. బ్రిటన్‌లో ఒంటరితన సమస్య తీవ్రతను గుర్తించి ప్రత్యేకంగా 'మంత్రి ఫర్ లోన్‌లినెస్' బాధ్యతను ప్రవేశపెట్టడం, జపాన్‌లో ఒంటరితనం, సామాజిక వేరుపాటుపై ప్రత్యేక ప్రభుత్వ కార్యాచరణలు చేపట్టడం ఈ సమస్య ఎంత విస్తృతంగా మారిందో తెలియజేస్తున్నాయి. ఇంగ్లాండ్‌లో కమ్యూనిటీ లైఫ్ సర్వే ప్రకారం దాదాపు 7 శాతం మంది పెద్దలు తరచుగా ఒంటరితనాన్ని అనుభవిస్తున్నట్లు తెలిపారు. మానవ సంబంధాలను వాణిజ్య సేవలుగా మార్చే పరిశ్రమలు వేగంగా పెరుగుతున్నాయి. అయితే, ఇవి నిజమైన అనుబంధాలకు ప్రత్యామ్నాయమా? లేక కేవలం భావోద్వేగ ఖాళీని తాత్కాలికంగా నింపే వ్యాపార నమూనాలా? అనే ప్రశ్నలు మరింత బలంగా వినిపిస్తున్నాయి.

**భారతదేశంలో నిశ్శబ్ద మార్పులు**

సాంప్రదాయ కుటుంబ వ్యవస్థకు ప్రసిద్ధి చెందిన భారతదేశంలో కూడా పట్టణీకరణ, వలస జీవనం, ఐటీ రంగ విస్తరణ, వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతి కారణంగా ఒంటరితనం కొత్త సామాజిక సవాలుగా మారుతోంది. ముఖ్యంగా మెట్రో నగరాల్లో వృద్ధులకు సహచర్య సేవలు, ఆన్‌లైన్ సంభాషణ వేదికలు, మానసిక మద్దతు ప్లాట్‌ఫారమ్‌లు పెరుగుతున్నాయి. ఒకవైపు ఇవి ఒంటరిగా జీవించే వారికి తాత్కాలిక మానసిక ఊరటను అందిస్తున్నప్పటికీ, మరోవైపు డేటా ప్రైవసీ ఉల్లంఘనలు, భావోద్వేగ దోపిడీ, అధిక చందాల వసూళ్లు, సైబర్ మోసాలు వంటి ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ఒంటరితనం కేవలం వ్యక్తిగత సమస్య కాదు. అది ఆరోగ్యం, ఉత్పాదకత, విద్య, ఆర్థిక వ్యవస్థలపై కూడా ప్రభావం చూపే సామాజిక అంశం. అందువల్ల పారదర్శకత, వినియోగదారుల రక్షణ, మానసిక ఆరోగ్య ప్రమాణాలు, కఠిన నియంత్రణ వ్యవస్థలు అత్యవసరంగా మారుతున్నాయి. భావోద్వేగ బలహీనతలను వ్యాపార అవకాశాలుగా మార్చే ధోరణి నియంత్రణ లేకుండా పెరిగితే అది భవిష్యత్తులో మరింత తీవ్రమైన సామాజిక సమస్యగా మారే ప్రమాదం ఉంది.

**డబ్బుతో కొనలేని మానవీయ విలువలు**

కుటుంబ సభ్యులతో గడిపే సమయం, స్నేహితులతో పంచుకునే అనుభూతులు, స్థానిక సమాజంతో ఏర్పడే బంధాలే దీర్ఘకాలిక మానసిక ఆరోగ్యానికి నిజమైన పునాది. అద్దె బంధాలు కొంతకాలం ఒంటరితనాన్ని తగ్గించగలవేమో గానీ, జీవితానికి అర్థాన్ని ఇచ్చే ఆత్మీయతను అందించలేవు. మార్కెట్ శక్తులు ఒంటరితనాన్ని వ్యాపారంగా మార్చుకుంటున్న కాలంలో సమాజం మాత్రం మానవీయ సంబంధాల విలువను తిరిగి గుర్తించాల్సిన అవసరం ఉంది. నాగరికత విజయాన్ని నిర్ణయించేది కృత్రిమ మేధస్సు శక్తి కంటే, మనుషులు ఒకరితో ఒకరు నిర్మించుకునే నిజమైన సంబంధాల బలమే మిన్న. డిజిటల్ కనెక్షన్ల సంఖ్యను పక్కన పెడితే, హృదయాలను కలిపే మానవీయ అనుబంధాలే ఒక సమాజం ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయనే సత్యాన్ని 'లోన్‌లినెస్ ఎకానమీ' మనకు మరోసారి గుర్తు చేస్తోంది. రేపటి నాగరికత విజయాన్ని నిర్ణయించడంలో కృత్రిమ మేధస్సు సామర్థ్యం కన్నా, మనుషులు ఒకరితో ఒకరు నిర్మించుకునే నిజమైన సంబంధాల బలమే కీలక పాత్ర పోషిస్తుంది.



**–ఫిరోజ్ ఖాన్, సీనియర్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

## మృతుని కుటుంబానికి సాయం



**కల్వకుర్తి, (సింగిడి) :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన మునగచెట్టి బాలస్వామి సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్య పడొద్దు మీ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, మాజీ సర్పంచులు దేశం వెంకట్ రెడ్డి, వటేపు కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, ఎంపిటీసి మల్లేష్ యాదవ్, విజయ డైరీ చైర్మన్ శ్రీశైలం, వార్డు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ జితేష్ వి పాటిల్ సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే జారె

### నూతన కలెక్టర్ అంకిత్ ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**దమ్మపేట, (సింగిడి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించిన జితేస్ వి పాటిల్ సేవలు మరువలేనివని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ కొనియాడారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డారని తెలిపారు. ఆయన పదవీ కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక స్థానం సంపాదించారని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసి మంచి అధికారిగా ఆయన గుర్తింపు పొందారని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవుల్లో సేవలందించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్ జిల్లా ప్రజల తరపున స్వాగతం పలికారు. జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో ప్రజాప్రతినిధులు మరియు అధికారులు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది మృతి

### వారి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, (సింగిడి) : :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన బాలస్వామి గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామపంచాయతీ నుంచి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి మార్చాల గ్రామా నికి మృతుడు బాలస్వామి వాటర్ మెన్ గా సేవలందిచారని, మంచి వర్కర్ ని కోల్పోవడం బాధాకరమన్నారు. బాలస్వామి కుటుంబానికి అన్నివేళ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రమేష్, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

**భీమదేవరపల్లి, (సింగిడి) :** హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలంలోని ముల్కనూర్ ఆదర్శ (మోడల్) పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే తేదీని మార్చి 10 వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈవిద్యా సంవత్సరానికి 6తరగతిలో 100 సీట్లకు ప్రవేశాలు కల్పించనుండగా, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు మార్చి 10 లోపు ఆన్లైన్ మీసేవ కేంద్రాలు లేదా ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారు మోడల్ స్కూల్ వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలని తెలిపారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు వెల్లడించా రు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ముల్కనూర్ మోడల్‌స్కూల్‌ను ప్రత్యక్షంగా సంప్రదించాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ కు సన్మానం



**జమ్మికుంట, (సింగిడి) : :** ఎల్ఐసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బి. సమ్మయ్య మాట్లాడుతూ.. ప్రజాప్రతి నిధులు సమాజ సేవలో ముందుండడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం చైర్‌పర్సన్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఆఫీసర్ బి. హాలు, సెక్రటరీ ఆర్. కుమార్, అసోసియేషన్ సిబ్బంది మేకల ప్రేంకుమార్, ఎమ్. వివేక్, వి. కరుణాకర్ పాల్గొన్నారు. అలాగే ఎల్ఐసి ఏజెంట్లు ఎమ్. శ్రీనివాస్, భాస్కర్, ఏ. శ్రీనివాస్, స్వప్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజావాణి.. గ్రీవెన్స్ డే

-ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ
-సమస్యల పరిష్కారానికి ఎస్.హెచ్.ఓలకు ఫోన్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు..
జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి) :** ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా వినీ, సమస్యలకు సంబంధించిన అంశాలపై సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకుని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



# హోలీ సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి

## ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి) :** పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. పండుగ సందర్భంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనాలపై, ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. బైకులపై, కార్లలో గుంపులుగా తిరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. యువత వాహనాలు నడిపేటప్పుడు అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాలలో స్నానాలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను తరచూ గమనిస్తూ, సరైన మార్గనిర్దేశం చేయాలని, ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ తరఫున హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం.

### టియుఐహెచ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు ప్రవీణ్.



**జవహర్‌నగర్, (సింగిడి) :** మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను బడా కార్పొరేట్ సంస్థలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధారాదత్తం చేయడం దుర్మార్గమని 8 గంటల పని స్థానంలో 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను దోచుకోవడం కుట్రలో భాగమేనని ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు ప్రవీణ్ దుయ్యబట్టారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ ప్రగతి నగర్ లోని నీలం రామచంద్రయ్య భవన్లో జిహెచ్ఎంసి పిఓడబ్ల్యు అధ్యక్షురాలు లక్ష్మీబాయి ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని వి బిజి రాం జీ పథకంగా పేరు మార్చడం తగదని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీని 125 రోజులు పని కల్పిస్తామని చెప్పడంలో నిజం లేదని పథకాన్ని దుర్వినియోగం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కుట్ర దాగి ఉన్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద సిద్ధాంతం కోసం రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాల్లో యువతకు మహిళలకు ఉపాధి హామీ గ్యారెంటీ పథకాన్ని ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, ఉమా, కనుకమ్మ, అండాలు, రాజేశ్వరి, మనమ్మ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కట్టమైసమ్మ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్

## నూతన కార్యాలయం ప్రారంభం







**కుత్బుల్లాపూర్ (సింగిడి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజుల రామారం డివిజన్ కట్ట మైసమ్మ బస్తి వెల్ఫేర్ అసోసియే ఏషన్ నూతన కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా కాలనీ అభివృద్ధి, సంక్షేమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఈ సంక్షేమ సంఘ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుం దని, బస్తీ వాసులంతా ఐకమత్యంతో ఉన్నప్పుడే కాలనీ అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ పీట్ల మధు, గౌరవ అధ్యక్షులు అంబదాసు, ఉపాధ్యక్షులు కాజా, తిమ్మయ్య, ప్రధాన కార్యదర్శి డి. లక్ష్మి, సంయుక్త కార్యదర్శి ఎండి. కలాం, కోశాధికారి మల్లారెడ్డి కార్యదర్శి వి. శ్రీను, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, బోయిని మహేష్, తారా సింగ్, దూలప్ప, చెట్ల వెంకటేష్, నవీన్, ప్రసాద్, శివా నాయక్, శ్రావణ్, హుస్సేన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లమ్మగుంపు పాఠశాలను సందర్శించిన సర్పంచ్ లక్ష్మీదేవి







**దమ్మపేట, (సింగిడి) :** మండల పరిధిలోని తొట్టిపంపు పంచాయతీ మల్లమ్మగుంపు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ సోయం లక్ష్మీదేవి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల సమస్యలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధి హామీ నర్సరీ సందర్శించి నర్సరిలో మొక్కల పెరుగుదల నీటి సదుపాయం, మొక్కలు యొక్క వివరాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార గ్రుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా ప్రసాద్



**అమరచింత, (సింగిడి) : :** అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులుగా ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆ సంఘం జిల్లా రెండవ మహాసభలు ఆత్మకూరు పట్టణంలో గత రెండు రోజులుగా జరిగాయి. సోమవారం ముగింపు సమావేశంలో రాష్ట్ర నేతల సమక్షంలో ప్రసాదుని జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఆత్మకూరు పట్టణంలో జరిగిన అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభలలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు. శ్రీను, జిల్లా కార్యదర్శి చింతలన్న జిల్లా సహాయ కార్యదర్శి బాలస్వామి, జిల్లా కోశాధికారి, గోపాల్ కమిటీ సభ్యులు భగవంతు,గట్టు మహేష్ మహేష్ వెంకట్ రాములు,టి రవి ,లక్ష్మి పుల్లన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 86 మంది వార్డు సభ్యులకు శిక్షణ



**కోదాడ,(సింగిడి) :** అనంతగిరి మండలంలోని 10 గ్రామాలకు (అనంతగిరి, అమీనాబాద్, అజ్మీర తండా, బొజ్జగూడెం తండా, చనుపల్లి, పాత్ గోల్ తండా,కొత్త గోల్ తండా, గొండ్రాయాల, ఖానాపురం, కిష్టాపురం)చెందిన 86 మంది వార్డు సభ్యులకు ఈ నెల 4 నుంచి 8 వరకు శిక్షణ తరగతులు నిర్వహించను న్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో హరిసింగ్ నాయక్ సోమవారం తెలిపారు. గ్రామ అభివృద్ధి, విధులపై సభ్యులకు అవగాహన కల్పించనున్నారు. ఎంపిక చేసిన సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



**అమరచింత, (సింగిడి) : :** అమరచింత మునిసిపా లిటీ మాజీ కార్మికుడు జిలాని గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అమరచింత పట్టణానికి చెందిన జిలాని సుదీర్ఘకాలంగా గ్రామపంచాయతీ, మునిసి పాలిటీ విద్యుత్ కార్మికుడిగా సేవలందించారు. జిలాని పట్టణంలో ఎలాంటి సమస్య అయినా సునాయాసంగా పరిష్కరించి విద్యుత్ సరఫరా అయ్యేటట్లు చూశారని పట్టణ ప్రజలు అమితంగా అభిమానించేవారు. జిలాని మృతిని తెలుసుకున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్న వయసులో జిలాని మృతి చెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అన్నారు. కుటుంబానికి తమ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అధైర్య పడొద్దని కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి రాజేందర్ సింగ్, ఆత్మకూర్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మి, ఎస్పె రాజు, మాజీ ఎంపిటిసి తిరుమలేష్, రియాజ్, హర్ష వెంకటేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

**అమరచింత, (సింగిడి) : ):** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి పాఠశాల యాజమాన్యంతో కలిసి స్థానిక కాంగ్రెస్‌నాయకులు భూమి పూజ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి రాష్ట్ర పాడి పరిశ్రమల యువజన క్రీడ మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిడి శ్రీహరి రూ, 9,00,000 మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులసౌకర్యార్థం కోసం మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మండల కాంగ్రెస్‌అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్యామ్ కుమార్, నాయకులుజింక రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాశం, ముదిరాజ్ రమేష్ పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## డీసీఎం ఢీకొని ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**కల్వకుర్తి, (సింగిడి) : :** డీసిఎం ఢీకొట్టి ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన సోమవారం కల్వకుర్తి మండలం మార్చాల స్టేజి సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి మండలం మాచర్ల గ్రామానికి చెందిన చాంద్ పాషా (64), ఊరుకొండ మండలం గుండ్లగుంటపల్లి గ్రామానికి చెందిన రాములు ఇద్దరూ కల్వకుర్తి నుంచి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై గుండగుండ్లపల్లి వెళ్తున్నారు. మార్గ మధ్యలో మార్చాల స్టేజి వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న ఏపీ 29 యు 2507 నెంబర్ గల డీసీఎం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ లో క్షతగాత్రులను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చాంద్ పాషా (64) మృతి చెందారు. తీవ్ర గాయాలైన రాములను మెరుగైన వైద్యం కోసం ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు. దీంతో రెండు గ్రామాలలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కు సన్మానం



**మిర్యాలగూడ (సింగిడి) :** :మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ కు సోమవారం సాయంత్రం ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా, మిర్యాలగూడ కార్యవర్గం ఆధ్వర్యంలో బోకేలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శిరీష నవీన్ కుమార్ కు మిఠాయి తిని పించి, శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు తెడ్ల జవహర్ బాబు, రాష్ట్ర నాయకులు ముక్క రామ్మూర్తి, ఏచూరి శ్రీనివాసరావు, ఏచూరి లక్ష్మీనారాయణ, ఆలంపల్లి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, వెంపటి శ్రీను, జయిని అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు



**కోదాడ,(సింగిడి) :** కోదాడ నుంచి అనంతగిరి వెళ్తున్న మార్గంలో ఖానాపురం గ్రామశివారులో ఓ కారు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. సోమవారం ఉదయం 9గంటల సమయంలో జరిగిన ఈ ప్రమా దంలో కాలేజీకి వెళ్తున్న విద్యార్థులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కారు వేగంగా పొలాల్లోకి వెళ్లినప్ప టికీ, అదృష్టవశాత్తూ ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం.

### చిన్నారి మృతికి బాధ్యులైన

## వారిని శిక్షించాలి



**కోదాడ,(సింగిడి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనలో మృతి చెందిన చిన్నారి ఆత్మశాంతికి జిల్లా కేంద్రంలోని కోదాడ మండలం పాత గుడిబండ రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొ త్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఈ దాడి అత్యంత అమానుషమని, నేటి వరకు బాధ్యులైన వారిని శిక్షించకపోవడం బాధాకరమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రజక సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు

### కబడ్డీ పోటీలలో సత్తా చాటిన

## భీమదేవరపల్లి టీం



**భీమదేవరపల్లి, (సింగిడి) :** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పీఎం సంసద్ క్రీడా మహోత్సవంలో భాగంగా నిర్వహించిన యువజన క్రీడల్లో భీమదేవరపల్లి కబడ్డీ జట్టు సత్తా చాటి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన మొత్తం 15 జట్లు పాల్గొని ప్రతిభను కనబర్చాయి. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లలో భీమదేవరపల్లి జట్టు అద్భుత ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. కఠినమైన పోటీని ఎదుర్కొంటూ ఫైనల్ దశ వరకు చేరి రెండో స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లకు మార్చి 5 నుంచి 7 వరకు కరీంనగర్‌లో పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు ఎంపిక కావడం భీమదేవరపల్లి జట్టుకు గర్వకారణమని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి ద్వితీయ స్థానంలో నిలిచిన భీమదేవరపల్లి జట్టును గ్రామ సర్పంచ్, టోర్నమెంట్ నిర్వాహకులు మాచర్ల కుమారస్వామి అభినందించారు. యువత క్రీడల్లో రాణిస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## పార్టీ నిర్మాణమే లక్ష్యం..

### వికారాబాద్ శిక్షణలో వెడ్మ బొజ్జు పటేల్




**నిర్మల్ ప్రతినిధి (సింగిడి) :** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. వికారాబాద్‌లోని అనంతగిరి హిల్స్‌లో పది రోజుల పాటు జరిగిన 'సంఘటన్ సృజన్ అభియాన్' శిక్షణ తరగతులు సోమవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి హాజరైన రాహుల్ గాంధీ, రెండు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. సుమారు రెండు గంటల పాటు దేశ రాజకీయాలపై విశ్లేషణాత్మక ప్రసంగం చేసిన ఆయన, అనంతరం నేతల కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ శిక్షణలో పాల్గొన్న ఖానా పూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. జాతీయ నాయకుల సూచనలు, క్షేత్రస్థాయి పర్యటనలు తనకు గొప్ప అనుభూతినిచ్చాయని తెలిపారు. సామాజిక న్యాయం, భూమి హక్కులు, ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీని బొజ్జు పటేల్ కుటుంబ సభ్యులు కలిశారు. ఎమ్మెల్యేగా, డీసీసీ అధ్య క్షుడిగా పార్టీ కోసం శ్రమిస్తున్న బొజ్జు పటేల్‌ను రాహుల్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ఇతర కీలక నేతలు పాల్గొన్నారు.

## గుడుంబా తయారీపై
# కోటపల్లి పోలీసుల దాడి
### 35 లీటర్ల గుడుంబా స్వాధీనం--ముగ్గురిపై కేసులు నమోదు



**చెన్నూరు (సింగిడి):** ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీ విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు కోటపల్లి ఎస్ ఐ రాజశేఖర్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం అర్జునగుట్ట గ్రామంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారని తెలిపారు ఈ తనిఖీలలో మొత్తం 35 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అలాగే తయారీ సామగ్రిని కూడా సీజ్ చేశారని కోటపల్లి ఎస్ ఐ తెలిపారు అనంతరం నిందితుల వివరాలు వెల్లడించారు ఆకుదారి అనిల్ (20)10 లీటర్ల గుడుంబా స్వాధీనం; 300 లీటర్ల బెల్లపు పానకం ధ్వంసం అట్టేలా మల్లయ్య, (62) 15 లీటర్ల గుడుంబా స్వాధీనం ఆకుదారి సదువలి, (40)-10 లీటర్ల గుడుంబా స్వాధీ నం. పట్టుబడిన ముగ్గురు నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ తెలిపారు అనంతరంఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, గ్రామాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక, ఆరోగ్య పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్నారు ఈ ఆపరేషన్‌లో ఎస్ఐతో సహా హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబు, టీజీఎస్పీ కానిస్టేబుళ్లు మల్లేష్, సాయికృష్ణ మరియు నరేష్ పాల్గొన్నారు...

## దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు




**మల్హర్, (సింగిడి)::** మల్హర్ మండలం పెద్దతూండ్ల దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతిని పురస్కరించుకుని గాదం పల్లి ప్రాథమిక పాఠశాల యందు అడవిపల్లి, గాదం పల్లి అంగన్వాడి స్కూల్ పిల్లలకు క బుక్స్ మెటీరియల్ పేలట్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్‌రెడ్డి రావడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు సర్పంచులు యువజన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీలు మాజీ సింగిల్ విండో చైర్మన్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎస్టీసెల్ బీసీసెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది

## సంపత్‌రావుకు డాక్టరేట్ ప్రదానం



**మల్హర్, (సింగిడి):** సోషల్ సర్వీస్‌లో భాగంగా వీరమ నేని సంపత్ రావు సేవలను గుర్తించి ఆదివారం చెన్నైలోని తమిళ్ కల్చరర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఫార్మర్ సివిల్ జడ్జి వెంకటేషన్, సినీనటి నిరోష, అండర్ సెక్రెటరీటు గౌట్ లైసెన్ డాక్టర్ డి ఆనంద రాజ్, కౌన్సిలర్ కె నాగరాజు, వైస్ కౌన్సిలర్ జె మాణిక్ ఆనందరాజ గారి చేతుల మీదుగా ఆదివారం సంపత్ రావు డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన సేవలను గుర్తించి తనకు డాక్టరేట్ ప్రధానం చేసిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా అంచలం చలుగా తన ప్రస్థానాన్ని మొదలు పెట్టి ఉన్నతస్థాయి ఎదగ డానికి సహకరించిన తన తోటి సహచరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ డాక్టరేట్ పట్టా తనకు మరింత బాధ్యతను పెంచిం దని గుర్తు చేశారు. తనవంతుగాప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ బంటు శ్రీనివాస్‌కు సన్మానించిన మాజీ కౌన్సిలర్



**మిర్యాలగూడ (సింగిడి):** మిర్యాలగూడ పట్టణంలోని 46 వార్డు మాజీ కౌన్సిలర్ సలీం ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివా సంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్, 46వ వార్డు కౌన్సిలర్ బంటు శ్రీనివాస్ కు బొకేలను అందజేసి శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కౌన్సిలర్ కు సలీం సీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ లతీఫ్, సమీఖాద్రి, రియాజ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, రహీం, అలీ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వలిగొండ, (సింగిడి)::** నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం కోసం వలిగొండ మండలంలోని వేములకొండ 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని వేములకొండ, చిత్తాపురం , గోపరాజపల్లి, దుప్పెల్లి, వెంకటాపురం గ్రామాలలో వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 3 ఫేస్ సప్లై ను మంగళవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ శాఖ ఏఈ జోగుల నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.

# రాహుల్ గాంధీ రాకకోసం ప్రతిపక్షాల కమ్యూనిస్టుల ముందస్తు అరెస్ట్







**వికారాబాద్, (సింగిడి)::** వికారాబాద్ జిల్లా కేంద్రంగా గత కొన్ని రోజులుగా అనంతగిరి రిసార్టులో కొనసాగుతున్న ఉమ్మడి రాష్ట్ర డి సిసి ల శిక్షణ కార్యక్రమం సోమవారం ముగియడంతో ఈ కార్యక్రమానికి లోక్ సభ విపక్షనేత రాహుల్ గాంధీ హాజరై య్యారు. ఈ నేపథ్యంలో పలువురు నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు.

ఈ సందర్భంగా కొందరు తీవ్రంగా స్పందించారు. పి వో డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి వై గీత, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షుడు వై మహేందర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, ఏమ్మార్పీ ఎస్ జిల్లా యకురాలు వై పుష్ప రాణి, కె సునిత లను ఉదయం 6 గంటల నుండి అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరెస్టు అయిన నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి విధానాలతో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని, బహుళ భాషలు, సంస్కృతులు, మతాలు ఉన్న దేశంలో అందరి గొంతు వినిపించే అవకాశం కావాలని రాజ్యాంగాని రక్షించాలని దేశం లో ప్రజాస్వామ్య రక్షణ, రైతు,కార్మిక నల్ల చట్టాలు, కార్పొరేట్ వ్యవసాయం, ఉద్యోగ అవకాశాలు, డేటా భద్రత, అమెరికాతో ట్రేడ్ డీల్ విషయాలపై మాట్లాడుతున్నారు. అదే విషయాల మీద నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా అరెస్ట్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసం ప్రభుత్వం భూములను అడవులను అప్పజెప్తూ జరిపే బుల్డోజర్ పాలన పై రాహుల్ గాంధీ పోరాడతరు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏమి జరుగుతొందో తెలుసుకోరాని, తెలంగాణ ప్రజలు భయం తో బ్రతుకుతున్నారని ఏ రాత్రి వాళ్ళ నివాసాలు ఏ కూల్చి వేతలకు గురైతాయో ఏ క్షణంలో వాళ్ళ ఇండ్ల మీదికి బుల్డోజర్ లు వస్తాయో అనే దుస్థితి పై స్పందించరని అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా పేదల నివాసాలు కూల్చాడు, పచ్చని అడవులు నరకుడం, అభివృద్ధి పేరుతో పేదల భూములు, ప్రభుత్వం భూములను దోచుకోవడం జరుగుతుందన్నారు.

దళితుల మీద ఆదివాసీలు, మహిళల మీద దౌర్జన్యాలు ఎక్కువైనాయని రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అటవీ విధ్వంశాల పైన సమాధానం చెప్పాలని కోరారు. డెవలప్మెంట్ పేర్లతో పేదల ఇండ్లను మాత్రమే ఎందుకు కులుస్తున్నారని సమాధానం చెప్పాలని అన్నారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే 4 లేబర్ కోడ్ లు వ్యతిరేస్తు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎందుకు తీర్మానం చేయలేదు చెప్పాలన్నారు .

తెలంగాణ రాష్ట్రంలో దళితుల పైన జరుగుతున్న దాడులను ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొని బాధితులకు న్యాయం చేయడం లేదా చెప్పాలని వారు అన్నారు.

# సభాపతి పదవికి వన్నెతెచ్చిన శ్రీపాదరావు
### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ కలెక్టరేట్, (సింగిడి):** దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో సోమ వారం కలెక్టరేట్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, శాసన సభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ (ఇంఛార్జి) చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళలో రెండో విడత సీసీ కెమెరాల ప్రారంభం



**సిద్దిపేట,(సింగిడి):** హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో రెండో విడత సీసీ కెమెరాలు హుస్నాబాద్ ఏసిపి సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాలు రెండో విడత కూడా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉంది అని ఒక్క సీసీ కెమెరా 100 మంది మనుషులతో సమానమని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం పందిళ్ళ గ్రామపంచాయతీ పాలకవర్గం ఎంతో కృషి చేసింది అని అన్నారు ఈ సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల క్రైమ్ రేటును తగ్గించవచ్చని పందిళ్ళ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని మిగతా గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పందిళ్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్. హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మారెడ్డి విలేజ్ పోలీస్ ఆఫీసర్ నరేష్ గ్రామ పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి
### మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్లు





**చెన్నూర్,(సింగిడి)::** చెన్నూర్ మున్సిపాలిటీ కమిషనర్ మరియు చైర్మన్ లకు రంజాన్ సందర్భంగా లైలతుల్ ఖదర్,ఈద్ ఉల్ ఫితర్ కు అవసరమైన సౌకర్యాల కల్పనకు వినతి పత్రం అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్లు అనంతరం కౌన్సిలర్ నగ్మా అమీర్ మాట్లాడుతూ సోమవారం లైలతుల్ ఖదర్ (జాగారం) , ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా ఖబ్రస్తాన్లు , ఈద్ గాహ్ వద్ద లైటింగ్, శింద్రత, శానిటైజింగ్, త్రాగునీటి సౌకర్యాల పంపించాలని అలాగే పవిత్ర రంజాన్ మాసంలో భాగంగా తేది 16/03/2026, తేదీ సోమవారం లైలతుల్ ఖదర్ (జాగారం) నిర్వహించబడును ఆ సందర్భంగా చెన్నూర్ పట్టణ ప్రజలు రాత్రి సమయంలో ఖబ్రస్తాన్లకు వెళ్లి తమ కుటుంబ సభ్యులలో మరణించిన వారి ఆత్మశాంతి కోసం ప్రార్ధనలు చేయడం ఆనవాయితీగా ఉంది. కావున చెన్నూర్ పట్టణంలోని 1. పాత బస్టాండ్ సమీపంలోని ఖబ్రస్తాన్ , 2. జమా మస్జిద్ సమీపంలోని ఖబ్రస్తాన్ వద్ద తగిన లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కు కోరడం జరిగింది అలాగే, ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ నిర్వహించబడే ఈద్ గాహ్ వద్దా , ఈద్ గాహ్ పరిసరప్రాంతం లో పిచ్చి మొక్కలను తొలగించి, ప్రాంగణాన్ని శుభ్రపరచి, శానిటైజింగ్, సిల్లింగ్ , టెంట్ వేయించగలరు ఎందుకు అనగా ముందు రోజులు విపరీతమైన ఎండలు ఉండును కావున సిలింగ్ , టెంట్ వేయించగలరు అదేవిధంగా అవసరమైన త్రాగునీటి సౌకర్యం కల్పించవలసిందిగా కౌన్సిలర్లు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ కౌన్సిలర్లు నజ్మా అమీర్ అజీమ్ మాజీ కోఆప్షన్ ఖలీల్ కాంగ్రెస్ నాయకులు అతిఫ్ తదితరులు పాల్గొన్నారు...శాంతి కోసం ప్రార్ధనలు చేయడం ఆనవాయితీగా ఉంది. కావున చెన్నూర్ పట్టణంలోని 1. పాత బస్టాండ్ సమీపంలోని ఖబ్రస్తాన్ , 2. జమా మస్జిద్ సమీపంలోని ఖబ్రస్తాన్ వద్ద తగిన లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కు కోరడం జరిగింది అలాగే, ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ నిర్వహించబడే ఈద్ గాహ్ వద్దా , ఈద్ గాహ్ పరిసరప్రాంతం లో పిచ్చి మొక్క లను తొలగించి, ప్రాంగణాన్ని శుభ్రపరచి, శానిటైజింగ్, సిల్లింగ్ , టెంట్ వేయించగలరు ఎందుకు అనగా ముందు రోజులు విపరీతమైన ఎండలు ఉండును కావున సిలింగ్ , టెంట్ వేయించగలరు అదేవిధంగా అవసరమైన త్రాగునీటి సౌకర్యం కల్పించవలసిందిగా కౌన్సిలర్లు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ కౌన్సిలర్లు నజ్మా అమీర్ అజీమ్ మాజీ కోఆప్షన్ ఖలీల్ కాంగ్రెస్ నాయకులు అతిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## పులిరాజ్ గౌడ్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**చింతపల్లి, (సింగిడి):** మండలంలోని గోడుకొండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాదేపల్లి పులిరాజ్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని లైఫ్ స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం లైఫ్ స్టార్ ఆసుపత్రిలో పులిరాజ్ గౌడ్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

## హరిహర సుతుడు అయ్యప్ప సేవలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనీ లోని శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప దేవా లయం ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమా నికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ హరిహ రసతుడు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కె. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సలహాదారులు మల్లేష్ గౌడ్, శ్రీకాంత్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉమాపతి, నాయకులు కుంటా సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే గణేష్, బాల మల్లేష్, వేంకటేష్ నాయి, కేపీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలి
### రథయాత్రలో పాల్గొన్న బిజెపి నేత మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి







**కుత్బుల్లాపూర్, (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం అంబేద్కర్ భవన్ లో జై భీం మహసేన ఆధ్వర్యంలో పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగం చేర్చాలని రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, లక్ష్మణ్, ఎమ్ . ఎస్ వాసు, విజేందర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి పాల్గొని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అనుమానస్పద్ధస్థితిలో మహిళా మృతి

**వికారాబాద్, (సింగిడి):** అనుమానస్పస్థితిలో మహిళా మృతి చెందిన సంఘటన జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం మైతాబ్ ఖాన్‌గూడ సమీపంలో ని పులిగుట్ట వద్ద ప్రయివేట్ వెంచర్లో సోమవారంవెలుగు చూసింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం నవాబుపేట మండలం ఎత్రాజ్ పల్లికి చెందిన మీనపల్లి బాలమణి (45) గత కొన్ని సంవత్సరాలనుండి భర్తకు దూరంగా జీవనం కొనసాగిస్తుంది. ఆమె పుట్టిన గ్రామం లో ఇటీవల శివపార్వతుల బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఈ నేపథ్యంలో గ్రామానికి చేరుకున్న బాలమణి ఈ విధంగా అనుమానస్పదస్థితిలో మృతి చెందటం సోమవారం కళకలం రేపింది. విషయం తెలుసుకున్న ఎస్ ఐ పుండ్లిక్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. పరిస్థితులను సమీక్షించారు. మహిళా మృతి అనుమాస్పందంగా ఉండటంతో డాగ్ స్క్వాడ్ ను పిలిపించి పరీక్షించించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

### బస్తీ ప్రజల మధ్య సమన్వయం
### సమస్యల పరిష్కారానికి
# దోహదపడేది కమ్యూనిటీ భవనం
### మాజీ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ కట్ట మైసమ్మ పరిస్థితిలో నూతనంగా నిర్మించిన బస్తీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథిగా హాజరై కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ ప్రజల మత్య సమన్వయం, సమస్యల పరిష్కారానికి, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ఈ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కట్ట మైసమ్మ బస్తీలోని ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉంటూ బస్తీ అభివృద్ధికి దోహదపడాలని రావుల శేషగిరి సూచించారు. బస్తీ అభివృద్ధికి కమిటీ సభ్యులు అనునిత్యం ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పిట్ల మల్లేష్, పీట్ల మధు,అంబధాస్, నవీన్, భాస్కర్, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ ,హనుమంతు నాయక్, శ్రీకాంత్ నాయక్ ,కాజా, తిమ్మప్ప, లక్ష్మి, మల్లారెడ్డి, శ్రీను ,అబ్దుల్ ఖాన్, ఎండి అబ్దుల్ కలాం, రాజు, పులిగప్ప దినేష్ ,అంజిరెడ్డి, యాలప్ప, జయన్న ,తిమ్మన్న, పరుశురాం, ప్రసాద్, శివకుమార్, గోపాల్, సంగమేష్, ప్రశాంత్ బస్తీ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో
# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి, (సింగిడి):** మండలంలోని గొడుకొండ్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంకణాల రాజేశ్వర్ రెడ్డి, స్రవంతిల కుమార్తె ల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దంత చంద్రశేఖర్ రెడ్డి, గడ్డం శేఖర్ గౌడ్, సుధాకర్ చారి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం ఫలితాలతో జిల్లాకు పేరు తీసుకురావాలి





## కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల ప్రతినిధి, (సింగిడి)** పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి సమావేశమై మంచి ఫలితాలు సాధించడానికి వివిధ అంశా లను తెలియజేస్తూ ప్రేరణ కలిగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పలువురు విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యాసన స్థాయిని తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని, ఇందులో మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత చదువులకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేలా విద్యార్థులు ప్రణాళికతో చదవాలని సూచించారు. ప్రస్తుతం పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో ప్రతిరోజూ సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని చదువుపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. అన్ని సబ్జెక్టుల్లో మంచి ఫలితాలు సాధించాలంటే పాఠాలను అర్థం చేసుకుని చదవాలన్నారు. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాల పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పాత ప్రశ్నాపత్రాలను చదివి, వాటికి సమాధానాలను వ్రాయడం ద్వారా మంచి ప్రాక్టీస్ వస్తుందన్నారు. పరీక్షల్లో చేతివ్రాత స్పష్టంగా ఉండేలా సాధన చేయాలని సూచించారు. క్లిష్టంగా అనిపించే అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టి, పదే పదే చదవడం మరియు వ్రాయడం ద్వారా ఆయా సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చని సూచించారు. వేసవికాలం మొదలు కావడంతో విద్యార్థులు ఎక్కువగా నీళ్లు తాగుతూ, మంచి ఆహారం తీసుకోవాలని తెలిపారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి, ఆయా సబ్జెక్టుల ముఖ్యాంశాలను తెలియజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు వచ్చే మార్కులను ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ప్రణాళిక బద్ధంగా సాధన చేయించాలన్నారు. ఆరోగ్యసమస్యలు ఉన్నాపరీక్షలకు గైర్హాజరు కాకుండా ప్రతిపరీక్షకు హాజరు కావాలని విద్యార్థులకు తెలిపారు. ప్రతిపరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. తాను 10తరగతిలో ఎలా ప్రిపేర్ అయ్యారో, ప్రతిసబ్జెక్టును ఏవిధంగా చదివి మంచి ఫలితాలు సాధించారో ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో పంచుకున్నారు. పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ స్వయంగా రాసిన "విజయోస్తు" లేఖలను పలువురు విద్యార్థులకు అందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు రేణుక దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెవిలియన్ గ్రౌండ్లో రంగోత్సవ్







**ఖమ్మం, (సింగిడి):** ఖమ్మం నగరంలోని స్థానిక పేవిలియన్ గ్రౌండ్లో ఆర్తో ఆక్సిడెంట్ కేర్ మరియు పలు సంస్థల సౌజన్యంతో ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేలాది మంది యువతి యువ కులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలి చిన జబర్దస్త్ టీం తో ఉత్సవ సంబరాలను ఆట పాటలతో తీరొక్కరంగులతో రంగుల మయమై ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసు కుంటూ ఈకార్యక్రమాన్ని ఉద్రూతలూగించారు. ఈ రంగో త్సవ్ హోలీ మేళాలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు పాల్గొని కార్య క్రమాన్ని ప్రారంభించి వారు సైతం యువతకే రిం తల నడుమ తాను సైతం నృత్యాలు చేస్తూ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి రామారావు మాట్లాడుతూ హోలీ రంగులు, ప్రేమ మరియు ఆనందాల పండుగని. ఇది చెడు పై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందని ఈ పండుగలో ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు కుల మతాలకతీతంగా దాభిప్రాయా లను మరిచి స్నేహంతో సంబరాలు చేసుకుం టారని కొనియాడుతూ ఈ హోలీ పండగ మన జీవితాల్లో కూడా సంతోషాలను రంగులను నింపా లని ఆశిస్తూ! రసాయనాలు లేని ప్రకృతి సిద్ధమైన రంగులతో సురక్షితంగా ఆనందంగా హోలీ జరు పుకుందామని పిలుపునిచ్చి ఇంత మంచి ఈవెం ట్ మన ఖమ్మంలో నిర్వహించటం చాలా గొప్ప శుభ పరిణామం అని నిర్వాహకులకు ప్రత్యేక అభి నందనలు శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి హోలీ పండగ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ జబర్దస్త్ ఫేమ్ తమ దాన్సులతో పాటలతో అలరించారు. ఈ వీట్లో యు వతీ యువకులకు ఖమ్మం నగర ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు. కార్యక్ర మంలో డాక్టర్ తోట లక్ష్మణ్,తోట రమేష్, కోటయ్య, కిషన్ నాయక్, మహేష్ రవీందర్, వీరేందర్, మోటే కుమార్, ప్రతినిధులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

సీఎంఆర్ రైస్ డెలివరీపై అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (సింగిడి)** సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్, కలెక్టరే ట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవా రం సీఎంఆర్ రైస్ డెలివరీ పై గోడౌన్ మేనేజర్ లు, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ఎస్. డబ్ల్యూ.సి. లకు సరఫరా చేసే ఏసికే సకాలంలో దింపేందుకు అవసర మైన మేర హామాలీ లను ఏర్పాటు చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఆలస్యం కాకుండా రైస్ మిల్లర్లకు పూర్తిస్థా యిలో సహకరిం చాలని అన్నారు. గోడౌన్లకు వచ్చిన స్టాక్ ప్రకారం రైస్ మిల్లర్లకు సరిగ్గా రసీదులను పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమా వేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, గోడౌన్ మేనేజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబురాన్నింటిన హోలీ సంబురాలు



**పాలేరు,(సింగిడి)** నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పంచాయతీ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజస్థాన్ కు చెందిన యువత ఆటా, పాటలతో సందడి చేశారు. రంగులు చల్లుకుంటూ కేరిం తలో ఉత్సాహం నడుమ వేడుకలు నిర్వహించారు. మంగాపురం, పైనంపల్లి, ఆజయతండా, రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామా లలో యువత, మహిళలు, చిన్నారులు హోలీ వేడుకలు ఉత్సాభరితంగా నిర్వహించారు. యువత బైక్ విన్యాసాలు చేశారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు. బచ్చలకూరి నాగరాజు లు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

# గద్దర్ విగ్రహా ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి, (సింగిడి)** కల్వకుర్తి పట్టణంలో ఈనెల 8న ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్ బుధవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. మార్చి 8న జరిగే గద్దర్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవిష్కరణ కమిటీ చైర్మన్ శర్మ ,జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్, బొజ్జన్న,గోపాల్, సంజీవ, రజిత, నర్సింహాలు ,పడకంటి వెంకటేష్,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఆత్మహత్య ఘటనపై కలెక్టర్ సీరియస్

## ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సహా నలుగురిపై సస్పెన్షన్ వేటు

### మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** ఇందల్వాయి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో రామ్ చరణ్ (15) అనే తొమ్మిదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటనను కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై ప్రాథమిక విచారణ జరిపించారు. ప్రాంతీయ సమన్వయకర్త గంగారాం నాయక్ నేతృత్వంలో ఇతర జిల్లాల నుండి వచ్చిన ఏకలవ్య మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ స్వామి, డాక్టర్ సైదా జైనబ్, ఫణీ కుమార్, డాక్టర్ జ్యోతి ప్రాథమికంగా విచారణ జరిపి నివేదిక సమర్పించారు. వీరి నివేదిక ఆధారంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ ను, హౌజ్ మాస్టర్ కుల్దీప్ యాదవ్ ను, హాస్టల్ వార్డెన్ విశ్వంబర్, మెస్ ఇంచార్జి ఆకాష్ యాదవ్ లను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఇందల్వాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించారు. అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులతో భేటీ అయి, రామ్ చరణ్ ఆత్మహత్య సంఘ టనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామ్ చరణ్ బలవన్మరణానికి పాల్పడడం ఎంతో బాధ కలిగించిందని కలెక్టర్ ఆవేదన




వెలిబుచ్చారు. జీవితంలో అనేక సమస్యలు వస్తుంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఆత్మ హత్య ఆలోచనలు దరి చేరకుండా, ఏకాగ్రతతో చదువుపై దృష్టి కేంద్రీకరించాలని హితవు పలికారు. క్రమశిక్షణతో ముందుకెళ్తే మంచి భవిష్యత్తు సొంతం అవుతుందన్నారు. తప్పుడు నిర్ణయాలతో నిండు జీవితాన్ని బలవంతంగా అంతం చేసుకోవద్దని, తల్లిదండ్రు లకు కడుపు కోత మిగల్చవద్దని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్.సీ.ఓ గంగారాం నాయక్ తదితరులు ఉన్నారు.

## ఏకలవ్యలో విద్యార్థి సూసైడ్ కలకలం

**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి)** నిజామాబాద్ జిల్లా ఇంద ల్వాయి మండల కేంద్రంలోని గంగా రంతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో దుర్ఘటన చోటుచేసుకుంది. మంగళవారం సాయంత్రం పాఠశాలలో సెల్ ఫోన్ వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ విద్యార్థిరామ్‌చరన్ సెల్‌ఫోన్ తీసుకు వచ్చి ఉపయోగించినట్లు సమా చారం. దీనిపై ఉపాధ్యాయురాలు అతనిని మందలించి కొంతసేపు సస్పెండ్ చేసినట్లు తెలిసింది. అనంతరం పిలిచి తిరిగి తరగతి గదిలోకి అనుమతించినా, రెండోసారి కూడా రామ్ చరణ్ ఫోన్ వాడుతున్న సమయంలో అతను పట్టుబడి, ఉపాధ్యాయురాలు మందలించడంతో రామ్ చరణ్ భయానికి గురైనట్టు సహచర విద్యార్థులు చెబుతున్నారు. ఆ తర్వాత అతను బాత్రూంలోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకు న్నట్లుసమాచారం. ఈ ఘటన పాఠశాలలో కలకలం రేపింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరయ్యారు. తమ కుమారుడు ఉన్నత చదువులు చదువుతాడనుకుంటే ఇలాంటి సంఘటన జరగడం తమ కుటుంబానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమారుడి మరణానికి కారణం అయి నవారిని చట్టపరంగా శిక్షించాలన్నారు.



పాఠశాలలో జరిగిన సంఘ టనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయులు, విద్యా ర్థులను పోలీసులు విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియా ల్సి ఉంది. దీంతో విషయం తెలుసుకున్న పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్ ఏకలవ్య పాఠశాలకు చేరుకొని ఆందో ళన వ్యక్తం చేశారు. విద్యార్థి మరణానికి బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకొని మృతి చెందిన రామ్ చరణ్ కుటుం బానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న పీడీఎస్ యూ నాయకులను స్థానిక పోలీ సులు సిఐ వినోద్, ఇందల్వాయి ఎస్సై జి సందీప్, డిచ్పల్లి ఎస్సైఆరిఫ్‌లు కల్పించుకొని ఆందోళనకారులను సముదాయించారు.

# గ్రంథాలయానికి రూ.40 వేల విరాళం

"యువత చదువుతోనే గ్రామానికి గౌరవం...

గ్రంథాలయం వారి భవిష్యత్‌కు బలమైన వేదిక: బండి జగదీశ్



**ఖమ్మం, ప్రతినిధి,(సింగిడి):** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు గ్రామ నివాసులు ముందుకు వచ్చి రూ. 40,000 ఆర్థిక సహాయం అందించారు. మాజీ రూరల్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండి జగదీశ్,సర్పంచ్ బండి సతీష్,ఉపసర్పంచ్ దావుద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం నిర్వహించారు. గ్రామ నివాసులు మీసాల నాగేశ్వర్ రావు (రాష్ట్ర చిత్ర కారుల సంఘం గౌరవ అధ్యక్షుడు), మేడ సతీష్ (పోలీస్ డిపార్ట్మెంట్) చెరో రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 40,000 సర్పంచ్ బండి సతీష్, ఉప సర్పంచ్ షేక్ దావూద్‌లకు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా బండి జగదీశ్ మాట్లాడుతూ, గ్రామ యువత చెడు వ్యసనాలకు లోనుకా కుండా చదువు పై దృష్టి పెట్టి కాంపిటేటివ్ పరీక్షలు, మెయిన్స్, నీట్, గ్రూప్స్ వంటి పరీక్షల్లో మెరిట్ సాధించేం దుకు ఈ గ్రంథాలయం ఎంతో ఉప యోగపడుతుందని అన్నారు. పుట్టినఊరికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా గ్రంథాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. విద్యార్థులు ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామా నికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్, గ్రామ పెద్దలు పప్పుల రమణ, పెరుమాళ్లపల్లి రమేష్ బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ, నాగుల్ మీరా, సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్, శంకర్, ఫణి కుమార్, ముత్తయ్య, రవీందర్, ధర్మేంద్ర, కన్ని తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు పటిష్ఠ బందోబస్తును

# ఏర్పాటు చేయాలి

### కందకుర్తి వద్ద గల గోదావరి పుష్కరాల ఘాట్లను సందర్శించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి)** పుష్కరాలకు వచ్చే భక్తు లకు ఎటువంటి పార్కింగ్ సమస్యలు,ఇతర అవరోధాలు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కందకుర్తి పుష్కర ఘాట్లను బుధవారం ఆయన పర్యవేక్షించారు. ఇందులో భాగంగా 2027 సంవత్సరకాలంలో రాబోయే గోదావరి పుష్కరాలను ఉద్దేశించి పుష్కర ఘాట్ల ఏర్పాట్లు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, పుష్కర ఘాటుకు వచ్చే రోడ్డు, వెళ్లే దారుల్లో, పార్కింగ్ ప్రదేశాలలో ఎటువంటి సమస్యలు ఉండకూడదన్నారు. అలాగే ఎవరు కూడా నీళ్లలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్తులతో మాట్లాడి గతపుష్కరాల్లో ఏమేం లోటుపాట్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్, బోధన్ రూరల్ సర్కిల్ సిఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్.ఐ కే. చంద్రమోహన్, కందకుర్తి సర్పంచ్, ఉపసర్పంచ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# మీనవోలులో రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షల నిధులు

## ఏర్పాటు చేసిన మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి

**మధిర,(సింగిడి)** ఎరుపా లెం మండలం మీనవోలులో మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి నిధులతో మీనవోలులో గంగినేని శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కోట కన్నమ్మ, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవ్వాజి ఆనంద రావు రేణుక చౌదరి విడుదల చేసిన నిధులతో రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. జవ్వాజి ఆనంద రావు మాట్లాడుతూ గతం లో కూడా మీనవోలు అభివృద్ధికి రేణుక చౌదరి ఎంతోకృషిచేశారు.



అలాగే ప్రస్తుతం కూడా మీనవోలు అభివృద్ధికి ఎంతో సహాయపడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ గంగినేని సుబ్బారావు, మండల నాయకులు సామినేని చెన్న కేశవ రావు, ఆవుల గురుబ్రహ్మం, జిల్లేపల్లి ప్రసాద్, బాధ సత్యనారాయణ రెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కుడుముల శ్రీనివాస్‌రెడ్డి, మారి పోకు జమలయ్య, యడ్లపల్లి భరత్, షేక్ బాజీ, వార్డు మెం బర్స్, గ్రామపెద్దలు పాల్గొని మెంబర్ అఫ్ పార్లీ మెంట్ రేణుకచౌదరికి, నిధుల ఏర్పాటు కోసం కృషిచేసిన జవ్వాజి ఆనందరావుకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ కన్నమ్మ, స్థానిక పెద్దలు గంగినేని శ్యాంప్రసాద్, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ,



వీరం దరూ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆనందరావుతో చర్చించారు. సమస్యలను జవ్వాజి ఆనంద్‌రావు ఎంపీ దృష్టికి తీసుకు వెళతానని తద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నన్నారు.

# ఇందిరమ్మ వరద కాలువ గండి

## మరమ్మతుల పనులు ప్రారంభించిన ఎస్సారెస్పీ ఈ.ఈ

## మే చివరివారంలో పనులు పూర్తి చేస్తాం



**ఆర్మూర్, (సింగిడి)** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని గాండ్ల పెట్ - దొనకల్ గ్రామాల మధ్య గల పెద్దవాగుపై నిర్మించిన ఇందిరమ్మ వరద కాలువ (అక్విడెక్టు ) గండి మరమ్మత్తు పనులు ఎస్సారెస్పీ ఈ. ఈ. లాల్ సింగ్, డి.ఈ.ఈ. గణేష్, ఏ.ఈ.ఈ. రామారావు లు పసుపు,కుంకుమ చల్లి, అగర్బత్తీలు వెలిగించి, కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇందిరమ్మ వరద కాలువ గండి (పునరుద్ధరణ ) మరమ్మత్తు పనులను బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ ఈ. ఈ. లాల్ సింగ్ అధికారి మాట్లాడుతూ, ఇందిరమ్మ వరద కాలువ (అక్విడెక్టు) 16.3.4 కిలోమీటర్ వద్ద పడ్డ గండి మరమ్మత్తు పనులను ప్రారంభించి చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్వాలిటీ కంట్రోల్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో ఇట్టి గండి మరమ్మత్తు పనులను చేపట్టడం జరిగిందన్నారు. గత వర్షాకాలంలో సెప్టెంబర్, అక్టోబర్ లో కురిసిన భారీ వర్షాలకు మోర్తాడ్ మండలంలోని గాండ్లపేట పెద్ద వాగుపై నిర్మించిన ఇందిరమ్మ వరద కాలువ 16.3.4 వద్ద పడ్డ అకాల వర్షాలకు ఇందిరమ్మ వరద కాలువ కింది భాగంలో గండి పడింది. దీంతో రైతుల పంటల సాగుకు నీరు అందించేందుకు ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎనిమిది కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడంతో గండి (పునరుద్ధరణ ) పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఒక ఏజెన్సీ ద్వారా ఈ పనులను చేపట్టి మే నెల చివరి వారం వరకు పనులు పూర్తిస్థాయిలో నాణ్యతతో కూడిన పనులు పూర్తి చేయించి, తిరిగి రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందని ఎస్ఆర్ఎస్పి ఈ.ఈ.లాల్ సింగ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక గాండ్లపేట సర్పంచ్ సుభాష్, ఎస్సారెస్పీ లస్కర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# హోలీ పండుగ మన సంస్కృతి.. సంప్రదాయాలకు ప్రతీక

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి) :**హోలీ పండుగ మన భారతీ య సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ పండుగ ద్వేషాలను దూరం చేసి ప్రేమ, సఖ్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. బుధవారం నగరంలో హోలీ పండుగ సందర్భంగా నిర్వహించిన వివిధ సంబరాల్లో అర్బన్ ఎమ్మెల్యే పాల్గొని ప్రజలతో కలిసి ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాల యంలో జరిగిన హోలీ సంబరాల్లో పాలొ న్నారు. తదుపరి 34వ డివిజన్ లోని కుమార్ గల్లీలో మున్సిపల్ కార్మికులతో కలిసి సంబురాలు జరుపుకు న్నారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రంగుల్లా మన జీవితాలు కూడా ఆనందంతో, ఐక్యతతో నిండిపోవాలని అన్నారు. నగర పరిశుభ్రత కోసం కష్టపడుతున్న మున్సిపల్ కార్మికులు నిజమైన సేవాధారులని, వారి కృషి వల్లనే నగరం పరిశుభ్రంగా ఉంటుందని, వారి సంక్షే మం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. పండుగలు సమాజంలోని అన్ని వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పరస్పర బంధాలను బలపరుస్తా యని, సమాజ అభివృద్ధికి ప్రతి వర్గం సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్పొరే టర్లు, కార్యకర్తలు, సంఘ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.


# అక్రమ ఇసుక రవాణా చేస్తే వాహనాలను సీజ్

## యజమానులపై కేసులు నమోదు

## అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చేసిన తాసిల్దార్



**ఆర్మూర్, (సింగిడి)** గ్రామాలలోని శివారు ప్రాంతంలో పెద్ద వాగు నుండి, గోదావరి నది పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, భారీ జరిమానాలు విధిస్తామని, వాహన యజమానులపై, డ్రైవర్లపై సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఏర్గట్ల మం డల తాసిల్దార్ మల్లయ్య పేర్కొన్నారు. నిజామా బాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలంలోని తాడ్పాకల్ గ్రామ శివారులో గల గోదాంవద్ద అక్రమంగా ఇసుక నిలువలను గుర్తిం చి, అక్కడే ట్రాక్టర్లో ఇసుక నింపి సిద్ధంగా ఉన్న ట్రాక్టర్ సైతం గుర్తించి,అట్టిఅక్రమ ఇసుక నిల్వ లను సీజ్ చేశామని, అక్రమ ఇసుక ను నింపు కొని సిద్ధంగా ఉన్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని ఏరుగట్ల మండల తాసిల్దార్ మల్లయ్య అధికారి బుధవారం విలేకరుల సమా వేశంలో తెలిపారు. ఏర్గట్ల మండలంలో బుధ వారం నది పరివాహక ప్రాంతాలలో, పెద్ద వాగు తీర ప్రాంతాల గ్రామాలలో ఇసుక నియంత్రణకై పర్యటిస్తున్న నేపథ్యంలో తడపాకల్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల వెనుక గల గోదాము ముందు అక్రమ ఇసుక నిల్వలను గుర్తించడం జరిగిందన్నారు. అదే ప్రాంతంలో ఇసుక అక్రమం గా నింపి ఉన్న ట్రాక్టర్ వాహనాన్ని సైతం సీజ్ చేశామని తెలిపారు. గ్రామాలలో ప్రైవేటు ఇళ్ళకు గాని, ఇందిరమ్మ ఇళ్లకు గాని, ప్రభుత్వ పనులకు గాని ఇసుక అవసరం ఉన్నవారు ఆన్లైన్లో మన ఇసుక మన వాహనంలో దరఖాస్తు చేసుకుంటే అనుమతి పొంది ఇసుక రవాణా చేసుకోవాలని సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా కొన సాగిస్తే కఠినచర్యలు చేపడతామని ఏరుగట్ల మం డల తాసిల్దార్ మల్లయ్య అధికారి హెచ్చరించారు. సీజ్ చేసిన ఇసుక 16 ట్రిప్పులు ఉందని, సీజ్ చేసిన ఇసుకను ఇందిరమ్మ లబ్ధిదారులకు అంది స్తామని తాసిల్దార్ మల్లయ్య తెలిపారు.



# 100శాతం ఆస్తిపన్ను వసూళ్లు పూర్తిచేయాలి

## 15లోగా రూ.30కోట్ల లక్ష్యం సాధించాలని అధికారులకు మేయర్ శ్రీనివాస్ ఆదేశం



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ నగరపాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవ త్సరం మార్చి 31తో ముగియనున్న నేపథ్యంలో ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. కార్యాలయ ఆవరణలోని కళాభారతి సభాగృహంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధ్య క్షతన జరిగిన ఈ సమావే శంలో మేయర్ కొల గాని శ్రీనివాస్ రెవెన్యూ, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారు లకు స్పష్టమైన ఆదే శాలు జారీ చేశారు. నగరపాలక సంస్థ నిర్దేశించిన లక్ష్యం మేరకు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లు సాధించాలని మేయర్ సూచించారు. గడువు కేవలం 26రోజులు మాత్రమే మిగిలి ఉండ టంతో విభాగాలసమన్వయంతో డివిజన్ల వారీగా ప్రత్యే క బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు ప్రతిరోజూ ఉదయం నుంచే ప్రాంగణ స్థాయిలో ప్రజలను కలుసుకుని పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. పన్ను వసూళ్ల సమ యంలో అధికారులు మర్యాదగా వ్యవహరిస్తూ నగరా భివృద్ధికి ఆస్తిపన్ను అవసరాన్ని ప్రజలకు వివరిం చాలని సూచించారు. గౌరవ కార్పొరేటర్లు కూడా వసూళ్లలో సహకరించాలని పిలుపునిచ్చారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోజువారీ లక్ష్యాల ప్రకారం వసూళ్లు నిర్వహించి మొత్తం రూ. 30 కోట్ల డిమాండ్‌ను మార్చి 15లోగా పూర్తి చేయా లని ఆదేశించారు. బకాయి చెల్లించని వారిపై మున్సిపల్ చట్టాలప్రకారం చర్యలు తీసు కోవాలని, ప్రభుత్వ కార్యాలయ భవనాలకు సంబం ధించిన పన్నుల డిమాండ్ నోటీసులు జారీచేసి జిల్లా కలె క్టర్‌దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. వాణిజ్య పన్ను బకాయి దారులకు నోటీసులు జారీచేసి అవస రమైతే దుకాణాలను సీజ్‌చేయాలని సూచించారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, టాప్ 100మొండిబకాయి దారులకు ఎర్ర నోటీ సులు జారీచేసి చట్టపరమైన చర్యలు తీసుకో వాలని తెలిపారు. పన్నులు చెల్లించని వారి నీటి, విద్యుత్ కనెక్షన్లు నిలిపివేయడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి మళ్లీ తనిఖీ చేసి అంచనా ప్రకారం పన్నులు వసూలు చేయాలని సూచించారు. ఒకసారి చెల్లింపు పద్ధతి లేదా వడ్డీ మాఫీ వంటి పథకాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేవని, గడువులోగా పన్నులు చెల్లించాలని ప్రజలను కోరారు. విలీన గ్రామాల డివిజన్ల ప్రజలు కూడా తమ పన్నులు తప్పని సరిగా చెల్లించాలని తెలిపారు. మూలధన విలువ ఆధారంగా పన్నులు నవీకరించ బడి నందున మార్పులు ఉండవని స్పష్టం చేశారు. ఈ సమావే శంలో ఉప కమిషనర్లు వేణు మాధవ్, ఖాదర్ మొహియుద్దీన్, ఎస్సీ రాజ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మజ్జిగ ఏర్పాటుకు రూ.4 వేలు అందజేత



**మధిర, (సింగిడి):** మధిర మండలంలోని మాటూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు వేసవి కాలమును దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్న భోజనం సందర్భంగా బట్టర్ మిల్క్ ను అందించడానికి మాటూరు గ్రామస్తులు పుట్టా వెంకయ్య, కోలా కృష్ణారావు, ఎక్కిటీల శ్రీను, పుట్టా పుల్లారావు లు 4000 రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరికి బుధవారం అందించగా వారికి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.

# మంత్రి వివేక్ వెంకటస్వామిను కలిసిన కౌన్సిలర్ బత్తుల నరేష్

## వార్డు అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుందని హామీ

**మెట్‌పల్లి, (సింగిడి):** మెట్‌పల్లి మున్సిపా లిటీ మూడవ వార్డు కౌన్సిలర్‌గా ఇటీవల ఎన్నికైన బత్తుల నరేష్ బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అంద జేసి అభినందనలు తెలియజే శారు. వార్డు పరిధిలో తాగునీరు, రహదారులు, కాలువల నిర్మాణం, విద్యుత్ సదుపాయాలు వంటి అంశాలపై మంత్రితో చర్చించి



నట్లు తెలిసింది. ప్రజల విశ్వా సాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనుల్లో చురుకుగా వ్యవహరిం చాలని మంత్రి సూచించారు. మెట్‌పల్లి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సానుకూల స్పందనపై కౌన్సిలర్ నరేష్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజ్యాంగ రక్షక దళ్ అధ్యక్షులు రెంజర్ల రాజేష్, ఎన్నం రమేశ్, తరాళ్ల కార్తీక్, బిట్లుగు కార్తీక్, దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు ఎంపికైన కోరపల్లి పాఠశాల

**జమ్మికుంట, (సింగిడి):** జడ్పీహెచ్ఎస్ కోరపల్లి పాఠశాల కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి రొంటాల సాయి రిత్విక్ జంతువుల బారి నుండి పంటల రక్షణ కొరకై తయారుచేసిన స్మార్ట్ క్రాప్ ప్రొటెక్షన్ ఫ్రమ్ అనిమల్స్ రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డ్ కు 2025- 26 ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇట్టి ఇన్నోవేషన్‌కి గైడ్ టీచర్లుగా వ్యవహరించిన పెండెం శ్రీనివాస్ రవికాంత్‌రాజులను ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినం దించారు. వారు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఉంటుందని అన్ని రంగాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పోటీలో ఉంటూ రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తున్న అధ్యాపక బృందాన్ని వారు అభినందించారు.



# టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఉత్సాహంగా హోలీ వేడుకలు

## పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, (సింగిడి)::** కరీంనగర్ జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఉత్సాహ భరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా అధ్య క్షుడు, ఉద్యోగుల సంయుక్త చర్యా సమితి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి



నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ఉద్యోగుల్లో ఆనందో త్సాహాలను నింపింది. రాష్ట్ర సంయుక్త చర్యా సమితి చైర్మన్ మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగులతో కలిసి రంగులు చల్లుకుంటూ, నృత్యాలతో పాల్గొన్నారు. హోలీ పండుగ సమరస్యానికి, స్నేహానికి ప్రతీక అని పేర్కొంటూ అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా పలువురు జిల్లా నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నివాసానికి వెళ్లి రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ కూడా ఉద్యోగులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భాన్ని గుర్తు చేస్తూ, వసంత ఋతువును స్వాగతం పలికే పండుగగా హోలీని భావిస్తున్నామని నాయ కులు పేర్కొన్నారు. డప్పు చప్పుళ్ల మధ్య నిర్వహించిన ఈ వేడుకలు ఉద్యోగుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేశాయి. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షుడు ఒంటెల రవీందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, పట్టణ కార్యదర్శి వేలిచాల సుమంతరావు, గ్రామీణ అధ్యక్షుడు కోదూరి వాసవిక్ గౌడ్, గ్రామీణ కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షుడు పోలు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం క్యాంప్ కార్యాలయంలో

# హోలీ వేడుకలు

**కరీంనగర్, (సింగిడి):** నగరంలోని పొన్నం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవా ణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం వద్ద హోలీ పర్వ దినాన్ని పురస్కరించుకుని కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, పర్వతాల మల్లేశం, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్ తదితర నాయకులు హాజరయ్యారు. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన సభ్యుల సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల జీవితం హోలీ రంగుల్లా ఆనందమయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం





**కరీంనగర్, (సింగిడి):** స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక చింతన గణిత ఒలింపియాడ్ జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు గణిత శాస్త్రంలో పట్టు సాధించి సమాజంలో అగ్రగాములుగా నిలవాలంటే నిరంతర సాధనతో పాటు పోటీ పరీక్షల్లో పాల్గొనడం అవసరమని ఆయన తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి సంస్థలో వివిధ స్థాయిల్లో ఒలింపియాడ్‌లు నిర్వహిస్తూ, మెరుగైన ప్రదర్శన కనబ రిచిన వారికి ఉన్నత స్థాయి పోటీల్లో అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో 7వ తరగతి విద్యార్థి డి. సాత్విక్ ప్రథమ ర్యాంకు సాధించాడు. రాష్ట్ర స్థాయిలో 6వ తరగతి విద్యార్థిని ఏ. రీతిక, జి. సహాంస్ ప్రథమ ర్యాంకులు అందుకున్నారు. జిల్లా స్థాయిలో 4వ తరగతి కే. అతిథి కిషన్, 5వ తరగతి ఏ. సాయి చందన, 9వ తరగతి ఎం. శ్రేయాన్ కార్తీక్ ప్రథమస్థానాలు సాధించారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి భవిష్యత్తులో మరిన్నివిజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# స్వచ్ఛమైన భోజనానికి కేరాఫ్ "కాకతీయ" మెస్

రుచికరమైన భోజనం అందించడమే మా లక్ష్యం
కాకతీయ మెస్ యజమాని మహమ్మద్ రఫీ..

**జమ్మికుంట, (సింగిడి):** జమ్మి కుంట పట్టణ మండల ప్రజల తోపాటు చుట్టు పక్క ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛమైన రుచికరమైన ఆంధ్ర భోజనాన్ని అందించడమే లక్ష్యంగా కాకతీయ మెస్ ను ప్రారంభించినట్లు కాకతీయ మెస్ యజమాని మహమ్మద్ రఫీ తెలిపారు. జమ్మికుంట పట్టణంలో ఫెర్టిలైజర్స్ షాప్ షాప్ గల్లీలో పూర్తి వెజిటేరియన్ మెస్ ను ప్రారంభించడం జరిగిందని 20 రకాల వంటలతో స్వచ్ఛమైన ఆంధ్ర భోజనాన్ని అం దించడమే లక్ష్యంగా ఈ హోటల్ ను ప్రారం భించడం జరిగిందని తెలిపారు. మా హోటల్లో శుచి శుభ్రత తో పాటు అతి తక్కువ ధరతో తిన్నంత భోజనాన్ని అందించడమే మా ప్రత్యే కత అని వారు తెలిపారు. ఎవరికి కావాల్సి నంత వారే స్వయంగా వడ్డించుకుని కడుపు



నిండా తినే అంత భోజనాన్ని అందిస్తున్నామని రఫీ పేర్కొన్నారు. ఆంధ్రా నుంచి వచ్చిన మాస్టర్ అంజి ఆధ్వర్యంలో రకరకాల కూరగా యలను రుచికరంగా తయారు చేస్తూ పట్టణ ప్రజలకు అందించడం జరుగుతుందని తెలి పారు. ఒకసారి తింటే మళ్లీ తినాలని అని పించే విధంగా కాకతీయ మెస్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని



జమ్మికుంట పట్టణ మండల ప్రజలతోపాటు రైతులు వ్యాపారస్తులు కార్మికులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కేవలం 119 రూపాయలకు తిన్నంత భోజనాన్ని అం దించడమే మా ప్రత్యేకత అని వారు పేర్కొ న్నారు. ఎవరికైనా అవసరం ఉంటే ఆర్డర్ పై క్యాటరింగ్ చేస్తామని నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు.

# రివ్యూ మీటింగ్‌కు హాజరైన అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్







**బుగ్గారం, (సింగిడి):** బుగ్గారం మండల కేంద్రం ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో అడిషనల్ కలెక్టర్ బి రాజా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి రోజుల్లో ప్రజలకు మంచినీటి సరఫరా గ్రామంలోతడి,పొడి చెత్త తో పాటు పారిశుద్ధ్యం పై శ్రద్ధ వహించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఇంటి పన్నులు 100% పూర్తి చేయాలని 90 రోజుల

**అధికారులకు పలు సూచనలు సలహాలు**

యాక్షన్ ప్లాన్ గురించి వివరంగా తెలియజే శారు. ఇందిరమ్మ ఇల్లులబ్ధిదారులు తొందరగా నిర్మిం చుకునేటట్లు ఆదేశించాలిఅని అధికారులకు సూచించారు. తదనంతరం మిడ్ డే మీల్ అంగన్వాడి కేంద్రాల్లో తనిఖీ నిర్వహించి పిల్లలకు అందిస్తున్న మెనుపై పలు సూచనలు జారీ చేశారు. ఆ తర్వాత జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల పరీక్షల కోసం శ్రద్ధతో చదువుకోవాలని భయం వీడి పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌తో పాటు ఎంపీడీవో, ఎంపీఓ, ఎంఈఓ, పంచాయతీ కార్యదర్శి, బుగ్గారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వివిధ హోదాల అధికారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో రంగుల జాతర

## హోలీ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ సందడి

**మెట్‌పల్లి, (సింగిడి):** రంగుల హోలీ పండుగ సందర్భంగా, బుధవారం మెట్‌పల్లి పట్టణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. పలు కాలనీలు, వీధుల్లో యువత, చిన్నారులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. మహిళలు సాంప్ర దాయ వేషధారణలో పాల్గొని పండుగకు ప్రత్యేక శోభను చేకూర్చారు. వేడుకల్లో మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ పాల్గొని యువతతో కలిసి రంగులు చల్లుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ ప్రజలకు హోలీ శుభా కాంక్షలు తెలియజేస్తూ, పండుగలు ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సోదరభావంతో, సామరస్య వాతా వరణంలో వేడుకలు నిర్వహించడం ఆనందదాయకమని నేతలు పేర్కొన్నారు.



పచ్చని చెట్లే ప్రాణకోటికి

# జీవనాధారం..

చెట్లను నాటండి పర్యావరణాన్ని రక్షించండి.
మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, (సింగిడి):** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రాణకోటికి జీవనాధారం చెట్లు అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. బుధవారం మున్సి పల్ కార్యాలయం ఆవరణంలో గల పార్కులో చైర్మన్ ప్రశాంత్ మొక్కలను నాటారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తర్వాత మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ యొక్క గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గర్రెపల్లి సతీష్ అధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ కార్యాలయ సమీప పార్క్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ నేను గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని అనేక మొక్కలు నాటడం జరిగిందని ప్రస్తుత కాలుష్య ప్రపంచంలో ఈ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం మన బాధ్యత అని అన్నారు. రానున్న ఈ 5 సంవత్సరాల కాలంలో విడతల వారిగా మొక్కలునాటి ఈకార్యక్రమం మరింత విజయ వంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెప్యాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి కృషి.

వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్.



**చేవెళ్ల, (సింగిడి):** మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా , వార్డులలో సమస్యలను పరిష్కరిస్తామని మునిసిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 13 వార్డులో(కేసారం)లో వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్ వార్డు అఫిసర్ తో కలసి బుధవారం పర్యటించారు. వార్డులో వీధి దీపాలు, పాత బోరులను గుర్తించారు. వాడుకలో లేని పాత బోరుకు ఫ్లెషింగ్ చేయిస్తానని తెలిపారు. స్మశాన వాటికలో వాటర్ ట్యాంకర్, నల్లాలు, బండలు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఆయన వెంట వార్డు ప్రజలు ఉన్నారు.

## గట్టు మల్లన్నస్వామి జాతర

# విజయవంతం చేయండి

**15 నుండి జాతర ప్రారంభం**
**మల్లికార్జున స్వామి గంగ స్నానం ఖర్చులు నేనే భరిస్తా: సర్పంచ్ శ్రీనివాస్**



**జమ్మికుంట, (సింగిడి):** ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి - మల్లన్నపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ గట్టు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉత్సవ విగ్రహాలకు జరిపే గంగ స్నానం గంగపట్నం కార్యక్రమాలకు సంబంధించిన వచ్చే ఐదు సం.ల వరకు అయ్యే ఖర్చులన్నీ భరిస్తానని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ తెలియజేశారు. శ్రీ గట్టు మల్లన్న స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల భాగంలో జరిపే గంగ స్నానం మహోత్సవం ఎంతో విశిష్టమైనదని, ఈ పవిత్ర స్నానానికి స్వామివారి ఉత్సవ విగ్రహాలను తీసుకుని భక్తులు పవిత్ర క్షేత్రమైన కాళేశ్వరంనకు బయలుదేరడం అనాదిగా కొనసాగుతున్న ఆనవాయితీ అని, గంగ స్నానం ద్వారా గ్రామానికి శాంతి, సౌభాగ్యం, సస్యశ్యామలం కలుగుతాయని భక్తుల విశ్వాసం అని అన్నారు. ఈ పుణ్యయాత్రలో పాల్గొనే భక్తుల రవాణా భోజన ఖర్చులను మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ దాతృత్వంతో భరించడం అభినందనీయమని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్సుల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, అన్నదానం, విశ్రాంతి ఏర్పాట్లు వంటి అన్ని విధాలా సదుపాయాలు కల్పించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి అన్నివేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాచపల్లి - మల్లన్న పల్లి గ్రామంలోని భక్తులు తమకు తోచిన విధంగా తమ వంతు సహాయాన్ని స్వామివారికి అందిస్తూ మార్చి 15న జరిగే జాతరలో తాము భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

పారిశ్రామిక కేంద్రాలను సందర్శించిన

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**జమ్మికుంట, (సింగిడి):** పారిశ్రామిక సంస్థల సందర్శనలో భాగంగా బుధవారం పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లందకుంట విద్యార్థిని విద్యార్థులు జమ్మికుంట లోని కాటన్ జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం, అగ్నిమాపక కేంద్రం సందర్శించారు. అకాడ మిక్ క్యాలెండర్ లో భాగంగా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు నేడు విద్యార్థులు కాటన్ మిల్లుల్లో జరిగేటువంటి కార్యక్రమా లను వీక్షించారు. పలు విషయా లను, వారి సందేహాలను ఆయా పరిశ్రమలలోని నిపుణులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా కృషి విజ్ఞాన కేంద్రంలోని సేంద్రి య ఎరువుల తయారీ విధానం వాటి యొక్క ఉపయోగాలు, వ్యవ సాయ వైవిధ్యానికి సంబంధించి



నటువంటి పంటల తీరును శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకు న్నారు. జమ్మికుంట అగ్నిమాపక కేంద్రంలో ముఖ్యంగా వేసవికా లంలో మరియు ఇతర కాలాలలో రాబోయే అగ్ని సంబం ధిత విపత్తులను, గృహ ఉపయోగ గ్యాస్ సిలిండర్ ప్రమాదాలను ఎదుర్కోవ డంలోని మెలకువలను తెలుసుకు న్నారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు తస్లీన్ నజ్మీన్, ఉపాధ్యా యులు చిటికెన వేణు,కే. శంకర్, కొండ సత్యం, జి. అన్నపూర్ణ, ఏం. ఐలయ్య, జి. లావణ్య, రామకృష్ణ, పరమేశ్వర్, దేవేందర్, కాటన్ మిల్లు యాజ మాన్యం ఆకుల రాజయ్య, ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శరణు ఘోషతో మారుమోగిన జమ్మికుంట

## కనుల పండుగగా అయ్యప్పస్వామి వార్షికోత్సవం
## భారీగా తరలివచ్చిన భక్తులు

**జమ్మికుంట, (సింగిడి)::** అపర శబరిమలగా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట శ్రీ అయ్యప్పస్వామి 27వవార్షిక మహోత్సవం వైభ వంగా నిర్వాహకులు నిర్వహించారు. 27 వసం తాలను పూర్తిచేసుకొని జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన వార్షికోత్స వంలో భాగంగా ఆలయ పూజారులు వేదమం త్రోచరణల మధ్య అంగరంగ వైభవంగా సుప్ర భాతం,గణపతి హోమం, పుణ్యాహ వచనం, సర్వ తో మంటపారాధన, అష్టోత్తరకలశపూజ, గణపతి హోమం, నవగ్రహ రుద్రహోమం, జయాది హోమం, బలివర్ణం, మహా పూర్ణాహుతి అయ్య ప్పస్వామివారికి అష్టోత్తర కలశ కటాభిషేకం విశేషమైన ద్రవ్యముల చేత అష్టాభిషేకాన్ని నిర్వ హించారు. లక్షపుష్పార్చనతో స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆల యంలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కాల్వ





శ్రీరాంపురం మార్కెట్ చైర్మన్ శ్రీరాముడి తిరు పతిరెడ్డి ఇటీవల కాలంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు సిరి మల్లె జయేందర్ గురుస్వామిని శాల్వా పూల మాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రసాద్ జగదీశ్వర్, మనోహర్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి,బచ్చు వీరలింగం, దామోదర్, ముక్క నారాయణ దామోదర్, భాస్కర్ వీర్రాజు శ్రీనివాస్ రమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కౌన్సిలర్‌లను సన్మానించిన పార్టీ శ్రేణులు

**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మున్సిపాలిటీలోనూతనంగా ఎన్నికైన బిజెపి కౌన్సి లర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన -శంకర్, గుర్రం కావ్య-పరశురామ్ లను మంగళ వారం పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్ర బెల్లి సంపత్ రావు మాట్లాడుతూ మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అనేక రకాల ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో గెలవ డానికి ప్రయత్నించారని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రలను చేదించి జమ్మికుంట మున్సి పాలిలో నలుగురు బీజేపీ కౌన్సిలర్ గెలుపొందారని, అనేకమంది కొద్దిఓట్లతో ఓడిపోయారని సంపత్ రావు తెలిపారు. గెలిచిన



బిజెపి కౌన్సిలర్లు జమ్మి కుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. మున్సి పాలిటీల అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభు త్వం ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపానా పోలేదని ఘాటుగా ఆరోపించారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జమ్మికుంటను అన్నిరంగాల్లో అభివృద్ధి పరుసా మని సంపత్ రావు పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఇల్లందకుంట మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరు పతిరెడ్డి, పల్లపురవి, మోతే స్వామి, ఇటికాల సరూప్, కొమ్ము అశోక్, బచ్చు శివకుమార్, కొండ్లె నాగేష్, లోకిని రాజేష్, నీలం కుమార్, కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, యాంసాన్ని సమ్మయ్య, కన్నబోయిన బద్రి, దేవులపల్లి నవీన్, కుంభాల వెంకటరాజ్యం తదితరులు పాల్గొన్నారు

## మరో 3 నెలల్లో
# వారణాసి పూర్తి

### ముఖ్యమైన షూటింగ్ పూర్తి చేశామన్న జక్కన్న

మహేశ్ బాబు, ఎస్. ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ 'వారణాసి' సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సినీ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. ఈ చిత్ర షూటింగ్ మరో నాలుగు నెలల్లో, అంటే ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారానికల్లా పూర్తిగా ముగియనుందని దర్శకుడు రాజమౌళి స్వయంగా వెల్లడించారు.



ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన 'అన్సీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫెస్టివల్'లో పాల్గొన్న ఆయన ఒక అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోయే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణతో పాటు వారణాసిలోని ముఖ్యమైన భాగాల షూటింగ్ కూడా ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం కేవలం కథను అనుసంధానం చేసే చిన్న చిన్న సన్నివేశాలను మాత్రమే తెరకెక్కిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇక ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఐమాక్స్ ఫార్మాట్‌లో రూపొందించడంపై రాజమౌళి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కథ ఐమాక్స్ స్క్రీన్‌పై చూస్తేనే అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని తాము ముందుగానే భావించామని, అయితే ఈ ఫార్మాట్ కోసం కథలో ఎలాంటి ప్రధాన మార్పులు చేయలేదని కేవలం సాంకేతిక పరమైన సర్దుబాట్లు మాత్రమే చేశామని తెలిపారు. సాధారణంగా మన కళ్లు సినిమా స్కోప్ ఫార్మాట్‌కు అలవాటు పడ్డాయని, అందువల్ల అటు ఐమాక్స్, ఇటు సినిమా స్కోప్ రెండింటికీ సరిపోయేలా 'అనోమార్ఫిక్ ఫ్రేమింగ్' పద్ధతిని ఉపయోగించి దృశ్యాలను చిత్రీకరించినట్లు వివరించారు. దీనికోసం ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ఆ తర్వాత పని చాలా సులభంగా సాగిపోయిందని జక్కన్న చెప్పుకొచ్చారు. ఇక గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది.





## దీవానా సినిమా
# సూపర్బ్ అన్న శ్రీవిష్ణు

### నేడు ఒకటి కొంటే రెండు టిక్కెట్ల ఆఫర్



టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఇటీవల విడుదలైన చిన్న చిత్రం 'దీవాన' పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సినిమా సక్సెస్ సాధించిన నేపథ్యంలో చిత్రబృందం తాజాగా 'థ్యాంక్యూ మీట్' నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు ప్రేక్షకులకు ఒక బంపర్ ఆఫర్ ప్రకటించి సర్‌ప్రైజ్ చేశారు. 'దీవాన' సినిమా తనకు విపరీతంగా నచ్చేసిందని పేర్కొన్న శ్రీవిష్ణు.. ఈ చిత్రాన్ని మరింత మంది ప్రేక్షకులకు చేరువ చేసేందుకు ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. శనివారం ఈ సినిమా ప్రదర్శితమవుతున్న ప్రతి థియేటర్‌లోనూ, మొదటి 25 టికెట్లకు గానూ ఒకటి కొంటే మరొకటి ఉచితం ఆఫర్‌ను వర్తింపజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ వినూత్న ఆఫర్ వల్ల సినిమాకు మౌత్ పబ్లిసిటీ మరింత పెరిగి, థియేటర్లలో లాంగ్ రన్ లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీవిష్ణు సినిమాపై తనకున్న ఫీలింగ్స్‌ను పంచుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నాతో 'సింగిల్' చిత్రాన్ని నిర్మించిన లేడీ ప్రొడ్యూసర్ విద్య కొప్పినీడి కోరడంతో నిన్న ఈ సినిమా ఫస్ట్ హాఫ్ చూశాను. అయితే ఇంటర్వెల్‌లో వచ్చిన ట్విస్ట్‌కి నాకు ఒక్కసారిగా చిప్ ఎగిరిపోయింది. దాంతో మిగతా పనులన్నీ పక్కన పెట్టేసి మరీ సెకండ్ హాఫ్ కూడా పూర్తిగా చూశాను' అని శ్రీవిష్ణు నవ్వుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడి ప్రతిభను, నటీనటుల నటనను శ్రీవిష్ణు మనస్ఫూర్తిగా అభినందించారు. దర్శకుడికి ఎంత టాలెంట్ ఉందో, దానికి తగ్గట్టుగానే అద్భుతమైన టెక్నీషియన్స్, ఆర్టిస్టులు దొరకడం వల్లే సినిమా ఇంత బాగా వచ్చిందని కొనియాడారు.

## మా ఇంటి బంగారం కోసం
# సమంతను ఒప్పించా



**టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. విడుదలైన తొలి వారం రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విజయాన్ని సెలబ్రేట్ చేసేందుకు హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నిర్మాత, దర్శకుడు రాజ్ నిడిమోరు చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.**

సమంత వ్యక్తిగత జీవితం, కెరీర్, ఈ సినిమా ప్రయాణం గురించి ఆయన పంచుకున్న విషయాలు అందరినీ భావోద్వేగానికి గురిచేశాయి. మేము ఎన్నో హిందీ ప్రాజెక్టులు చేశాం. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'స్త్రీ' వంటి ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. కానీ 'మా ఇంటి బంగారం' ఇచ్చిన తృప్తి మాత్రం పూర్తిగా భిన్నం. ఈ సినిమా నాకు గుండెకు చాలా దగ్గరైంది. తెలుగు ప్రేక్షకులు చూపించిన ప్రేమ, ఆదరణ నాకు జీవితాంతం గుర్తుండిపోతుంది' అని రాజ్ చెప్పారు. సినిమా నిర్మాణ సమయంలో ఎదురైన సవాళ్లను గుర్తు చేసుకున్న రాజ్, ఒక ఆసక్తికర విషయాన్ని కూడా వెల్లడించారు. ఈ సినిమా ప్రారంభమైన సమయంలో సమంత వ్యక్తిగత జీవితం, ఆరోగ్యంపై బయట ఎన్నో రకాల ప్రచారాలు జరిగాయి. ఆ సమయంలో ఆమె సినిమాలకు దూరంగా ఉండాలనే ఆలోచనలో ఉండేది. నిజానికి ఇక సినిమాలు చేయకూడదని కూడా అనుకుంది. అయితే కనీసం ఈ ఒక్క సినిమా అయినా చేయాలని నేనే బలవంతం చేసి ఒప్పించాను అని రాజ్ వెల్లడించారు.

## మర్డర్ మిస్టరీలో
# తత్వం మూవీ

మర్డర్ మిస్టరీ జానర్‌లో.. ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ ఇచ్చేందుకు సిద్ధమవుతోన్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరోహీరోయిన్లుగా నటిస్తోన్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె. ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటూ.. సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. సైతాన్ సంతానమే గ్రహణం రోజు పుట్టి సైకోలుగా ప్రవర్తిస్తుంటారనే పాయింట్‌ని బేస్ చేసుకుని, ఈ సినిమా రూపుదిద్దు కున్నట్లుగా ట్రైలర్‌లో చూపించారు. అలాంటి టైమ్‌లో పుట్టిన ఓ వ్యక్తి చేసే హత్యల చుట్టూ కథని నడిపిస్తూ.. నిజంగా ఆ హత్యలను ఆ వ్యక్తే చేస్తున్నాడా? లేదంటే వేరే ఎవరైనా చేయిస్తున్నారా? అనే క్యూరియాసిటీని పెంచేలా ఈ ట్రైలర్‌ని కట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది.



# రణబాలి షూటింగ్‌లో విజయ్ గొంతెమ్మ కోర్కెలు

### సోషల్ మీడియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టిన నిర్మాత

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆయన నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇటీవల ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్‌గా మారాయి. 'రణబాలి' చిత్రీకరణ సమయంలో విజయ్ దేవరకొండ ఐదు కారవాన్లు ఏర్పాటు చేయాలని కోరారని, తన వెంట పెద్ద సంఖ్యలో అసిస్టెంట్లు ఉండాలని డిమాండ్ చేశారనే ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ వార్తలు అభిమానుల్లో చర్చకు దారితీశాయి. ఈ ప్రచారంపై ఇప్పటికే విజయ్ దేవరకొండ బృందం స్పందించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. హీరోపై కావాలనే తప్పుడు ప్రచారం జరుగుతోందని పేర్కొంది. అసత్య కథనాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని విజయ్ టీమ్ హెచ్చరించింది. తాజాగా ఈవివాదంపై చిత్ర నిర్మాత రవి కూడా స్పందించారు. షూటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, విజయ్ దేవరకొండ నుంచి అసాధారణమైన డిమాండ్లు ఏవీ రాలేదని ఆయన స్పష్టం చేశారు. విజయ్ ఎప్పుడూ పనిపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తారని, సమయపాలనకు ప్రాధాన్యం ఇస్తారని నిర్మాత తెలిపారు. ఆయనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. ఇక 'రణబాలి' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్నారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'రణబాలి' చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తయింది. మిగిలిన భాగాన్ని వేగంగా పూర్తి చేసి సినిమాను సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# రణబాలి

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737